అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :257 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 26 - మార్చి - 2026

## ఇరాన్‌పై 15,000 బాంబులు వేశాం... 3 వేల లక్ష్యాలపై దాడులు: ఇజ్రాయెల్



యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి తమ సైన్యం 15 వేల బాంబులను ఇరాన్‌పై ప్రయోగించిందని కాట్జ్ వెల్లడించారు.

ఇరాన్‌పై దాడిని ఐదు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు రోజుల క్రితం సంచలన ప్రకటన చేశారు.

ఢిల్లీ : యుద్ధం ప్రారంభమైన పిబ్రవరి 28వ తేదీ నుంచి ఇరాన్‌పై 15,000 బాంబులు వేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ మేరకు మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ మాట్లాడుతూ, గత ఏడాది జూన్ నెలతో పోలిస్తే నాలుగు రెట్లు ఎక్కువ బాంబులు వేశామని తెలిపారు. ఫిబ్రవరి 28వ తేదీన ఇరాన్‌పై అమెరికాతో కలిసి ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిన విషయం తెలిసిందే. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి తమ సైన్యం 15 వేల బాంబులను ఇరాన్‌పై ప్రయోగించిందని కాట్జ్ వెల్లడించారు. మిగతా..2లో

## ఏప్రిల్ 1 నుంచి చికెన్ షాపుల బంద్



తెలంగాణలో చికెన్ వ్యాపారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.

పౌల్ట్రీ కంపెనీల విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులను బంద్ చేస్తున్నట్లు చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ప్రకటించింది.

హైదరాబాద్: పౌల్ట్రీ కంపెనీల విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణలో చికెన్ వ్యాపారులు ఆందోళనకు దిగుతున్నారు. తక్కువ మార్జిన్ కారణంగా నష్టాలు ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ, ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులను బంద్ చేయాలని నిర్ణయించారు. పౌల్ట్రీ కంపెనీలు ఇచ్చే మార్జిన్ సరిపోవడం లేదని వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగతా..2లో

## ఆ పేరుతో ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారు




- ప్రాంతీయ అసమానతల పేరుతో దేశాన్ని విభజించాలని చూస్తున్నారా అని మండిపడ్డారు.
- రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి మహిళలంటే ద్వేషమని బండి సంజయ్ ఆరోపించారు.

హైదరాబాద్: ప్రాంతీయ అసమానతల పేరుతో ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## క్యాన్లు, డబ్బాల్లో ఇంధనం నింపుకుంటే

# చర్యలు తీసుకుంటాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- తెలంగాణలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేదన్న మంత్రి ఉత్తమ్
- వచ్చే 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం
- ప్రజలు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ కొరత ఏర్పడుతోందనే ఆందోళనలపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌కు కొరత లేదని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. మిగతా..2లో

## రేవంత్ రెడ్డికి దమ్ముంటే

# నాపై పోటీకి రావాలి

### హరీశ్ రావు సవాల్

- రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని పగటి కలలు కంటున్నారని,
- రేవంత్ రెడ్డికి దమ్ముంటే వేరే వాళ్లను పంపడం కాకుండా, నేరుగా సిద్దిపేటలో తనపై పోటీకి రావాలని బహిరంగ సవాల్ విసిరారు.
- పునర్విభజన వల్ల భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకే రాజకీయంగా మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శల వర్షం కురిపించారు. రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని పగటి కలలు కంటున్నారని, ఆయన తల్లకిందులుగా తపస్సు చేసినా అది అసాధ్యమని ఎద్దేవా చేశారు. తమ పార్టీకి ఎప్పుడు, ఎలా గోల్ కొట్టాలో బాగా తెలుసని, సమయం వచ్చినప్పుడు బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే వేరే వాళ్లను పంపడం కాకుండా, నేరుగా సిద్దిపేటలో మిగతా..2లో

## ఒకే దేశం, ఒకే చట్టం: గుజరాత్ లో యూనిఫాం సివిల్ కోడ్ !




- గుజరాత్ లో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) బిల్లు ప్రవేశపెట్టిన సీఎం భూపేంద్ర పటేల్
- "ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు జరిగాయి.

ఢిల్లీ : ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేసేందుకు గుజరాత్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. అందులో భాగంగా యూనిఫాం సివిల్ కోడ్ బిల్లు-2026ను గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీ యూసీసీ అమలుపై తుది నివేదికను సమర్పించిన వారం రోజుల తర్వాత ఈ బిల్లును అసెంబ్లీ ముందుకు తీసుకురావడం గమనార్హం.

## ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపుపై

# మమత ఫైర్

### ఎన్నికల పారదర్శకతపై ప్రశ్నలు!

- బీజేపీ, ఈసీ కుమ్మక్కు అయ్యాయి
- ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించడంపై మమతా బెనర్జీ ఫైర్



ఢిల్లీ : భారత ఎన్నికల సంఘం(ఈసీ), బీజేపీపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు. ఓటర్ల జాబితా నుంచి నిజమైన ఓటర్ల పేర్లను తొలగించడంపై మమతా బెనర్జీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఎన్నికల నిష్పాక్షికత, పారదర్శకతపై అనుమానాలు కలిగిస్తోందని అన్నారు. 'నిజమైన ఓటర్ల పేర్లు ఎన్నికల జాబితా నుంచి తొలగించారనే తీవ్ర సందేహాలు ఉన్నాయి. ఇది ఎన్నికల ప్రక్రియ నిష్పాక్షిత, పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అదే సమయంలో గుర్తింపు, మిగతా..2లో

## వందేమాతరం' గీతానికి వ్యతిరేకంగా

# దాఖలైన పిటిషన్ ను కొట్టేసిన సుప్రీంకోర్టు

- వందేమాతరం' పై హోం మంత్రిత్వ శాఖ జారీ సర్క్యులర్ కు వ్యతిరేకంగా పిటిషన్
- దాన్ని కొట్టేసిన సర్వోన్నత న్యాయస్థానం



ఢిల్లీ : దేశంలో నిర్వహించే అన్ని అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపించాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ జారీ చేసిన సర్క్యులర్ కు వ్యతిరేకంగా దాఖలైన పటిషన్ ను విచారణ చేయడానికి సుప్రీంకోర్టు బుధవారం నిరాకరించింది. అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం పాడడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేయలేదని పేర్కొంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ , న్యాయమూర్తులు జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పాంచోలీల త్రిసభ్య ధర్మాసనం ఈ పటిషన్ ను పరిశీలించింది. మహమ్మద్ సయీద్ నూరి దాఖలు చేసిన పిటిషన్ ప్రీమెచ్యూర్ గా, వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుందనే అనవసర ఆందోళన ఆధారంగా వేసినట్లు అభిప్రాయపడింది. పిటిషనర్ నూరి తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే, తాము దేశంలోని మిగతా..2లో

## చంద్రబాబుకు భయపడొద్దు.. ఆ రోజులు పోయాయి: జగన్




- పాలనలో అంతా తనదే అన్నట్టుగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, ప్రతి చిన్న విషయంలో 'క్రెడిట్ చోరీ' చేస్తున్నారని మండిపడ్డారు.
- గూగుల్ విషయంలోనూ ఇదే జరిగిందని, మాటలు కోటలు దాటుతున్నా చేతల్లో ఏమీ లేదని విమర్శించారు.
- రాబోయే రోజుల్లో పార్టీని సరికొత్తగా తీర్చిదిద్దుతామని,

## అమ్రాబాద్ గిరిజనుల పునరావాసం..

# ప్రభుత్వం కీలక నిర్ణయం

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని గిరిజనుల పునరావాసానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

మొదటి దశలో నాలుగు గ్రామాలకు చెందిన వందలాది కుటుంబాలకు పరిహారం అందిస్తూ పునరావాస ప్రక్రియను ప్రారంభించింది.



హైదరాబాద్: అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో నివసిస్తున్న గిరిజనుల పునరావాసానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల అభీష్టం మేరకే పునరావాసం చేపడుతున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదటి దశలో నాలుగు గ్రామాలకు చెందిన 417 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా అసెంబ్లీ కౌన్సిల్ హాల్‌లో 14 గిరిజన కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నారు. ఈ పథకంలో భాగంగా 160 కుటుంబాలకు నగదు పరిహారం ఇవ్వగా, 257 కుటుంబాలకు ఇల్లు, 5 ఎకరాల భూమిని కేటాయిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బచారం వద్ద ఆధునిక సదుపాయాలతో పునరావాస కాలనీని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం మొత్తం రూ.62.55 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. మిగతా..2లో

## రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు

# వదంతులు నమ్మొద్దు

### మంత్రి నాదెండ్ల మనోహర్

- 2.4 లక్షల గ్యాస్ బుకింగ్స్‌కు 5 లక్షల బుకింగ్స్
- సోషల్ మీడియాలో వదంతులు నమ్మొద్దని ప్రజలను కోరిన నాదెండ్ల
- పట్టణాల్లో పైప్డ్ గ్యాస్ సరఫరా పెంపుపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం




ఢిల్లీ : పట్టణాల్లో ఎల్పీజీ సిలిండర్ల నుంచి పైప్డ్ నేచురల్ గ్యాస్ సిలిండర్ల వైపు వినియోగదారులను మళ్లించేలా కొత్త పాలసీని తీసుకొస్తున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ విషయమై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. వన్ టైమ్ పాస్‌వర్డ్ ద్వారానే గ్యాస్ సరఫరా జరగాలని, సిలిండర్లు బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రజలు వదంతులు నమ్మి ముందుజాగ్రత్తగా గ్యాస్ బుక్ చేస్తున్నారని తెలిపారు. 2.4 లక్షల గ్యాస్ బుకింగ్స్‌కు

## మొదటి పేజి తరువాయి

### అమ్రాబాద్ గిరిజనుల పునరావాసం.. ప్రభుత్వం కీలక నిర్ణయం

పునరావాసం తర్వాత గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్లు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. గిరిజన పిల్లలకు ఆధునిక పాఠశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు కూడా కల్పించనున్నారు. దేశంలోనే అత్యధిక పరిహారాల్లో ఒకటిగా భావిస్తున్న రూ.15 లక్షల ప్యాకేజ్ ద్వారా గిరిజనులకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా, ఈ పునరావాసం ద్వారా సుమారు 1501 హెక్టార్ల అటవీ భూమి పునరుద్ధరణకు అవకాశం లభించనుంది. పులులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణకు ఇది కీలకంగా మారనుంది. బచారం పునరావాస కాలనీని మోడల్ గ్రామంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### 2029 నాటికి 50 వేల హోటల్ గదులు
### పర్యాటక శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు

తెలిపారు. ఈ 2 పథకాల కింద మరో రూ. 663 కోట్లకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటకశాఖ అధికారులు వివరించారు. గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరఘాట్‌తో పాటు హావ్ లాక్ బ్రిడ్జిపై పర్యాటకులను అనుమతించే పనులు ఈ ఏడాది డిసెంబరు నాటికల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. మంత్రి కందుల దుర్గేష్, టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఆ శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

### చంద్రబాబుకు భయపడొద్దు..
### ఆ రోజులు పోయాయి: జగన్

అమరావతి: వైసీపీ అధినేత జగన్ ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గ పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా సీఎం చంద్రబాబుపై ఆయన నిప్పులు చెరిగారు. పాలనలో అంతా తనదే అన్నట్టుగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, ప్రతి చిన్న విషయంలో 'క్రెడిట్ చోరీ' చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ మన హయాంలోనే రాష్ట్రానికి వచ్చిందని, కానీ ఇప్పుడు తన వల్లే వచ్చినట్టుగా చంద్రబాబు 'బిల్డప్' ఇస్తున్నారని జగన్ ఎద్దేవా చేశారు. గూగుల్ విషయంలోనూ ఇదే జరిగిందని, మాటలు కోటలు దాటుతున్నా చేతల్లో ఏమీ లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో పార్టీని సరికొత్తగా తీర్చిదిద్దుతామని, 'జగన్ 2.0'లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. నేతలెవరూ చంద్రబాబును చూసి భయపడాల్సిన అవసరం లేదని, ఆ రోజులు పోయాయని ధైర్యం చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజన జరగబోతుండటం పార్టీకి మంచి పరిణామమని జగన్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని, గతంలో తాము పదవులు, కాంట్రాక్టుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పుడు చట్టసభల్లో కూడా మన మహిళలకు మరిన్ని అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు.

### ఏప్రిల్ 1 నుంచి చికెన్ షాపుల బంద్

దీంతో వ్యాపారం నష్టాల్లోకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. చికెన్ ధరలు పెరిగినా, మధ్యవర్తుల విధానాల వల్ల తాము లాభపడడం లేదని వ్యాపారులు అంటున్నారు. తమ సమస్యలను పౌల్ట్రీ కంపెనీలకు పలుమార్లు తెలియజేసినా, సరైన స్పందన రాలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తమ డిమాండ్లు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా చికెన్ షాపులను మూసివేస్తామని హెచ్చరించారు. ఏప్రిల్ 1 నుంచి బంద్ ప్రారంభమవుతుందని ప్రకటించారు. చికెన్ షాపుల బంద్ వల్ల వినియోగదారులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రభుత్వం మధ్యవర్తిత్వం వహించి సమస్యను పరిష్కరించాలని వ్యాపారులు కోరుతున్నారు.

### ఇరాన్‌పై 15,000 బాంబులు వేశాం...
### 3 వేల లక్ష్యాలపై దాడులు: ఇజ్రాయెల్

గత ఏడాది జూన్‌లో 12 రోజుల పాటు జరిగిన సంఘర్షణ సమయంలో కంటే నాలుగురెట్లు బాంబులు ఉపయోగించినట్లు తెలిపారు. ఇరాన్‌లోని 3,000 లక్ష్యాలపై దాడులు చేసినట్లు తెలిపారు. అయితే ఇరాన్‌పై దాడిని ఐదు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు రోజుల క్రితం సంచలన ప్రకటన చేశారు. ఈ ప్రకటనతో తమకు సంబంధం లేదని ఇజ్రాయెల్ చెబుతోంది.

### రేవంత్ రెడ్డికి దమ్ముంటే నాపై పోటీకి రావాలి

తనపై పోటీకి రావాలని బహిరంగ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు రైతులను కూడా దారుణంగా మోసం చేసిందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన రేవంత్ సర్కారుపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని ఆయన విశ్లేషించారు. ఇదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అంశాలపై స్పందిస్తూ, తాము ఈ మార్పులను స్వాగతిస్తున్నామని తెలిపారు. పునర్విభజన వల్ల భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకే రాజకీయంగా మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, కుటుంబ నియంత్రణను పక్కాగా పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల కేటాయింపులో, నిధుల్లో అన్యాయం జరగడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి వస్తారనే ప్రచారంపై హరీశ్ రావు ఆసక్తికరంగా స్పందించారు. ఆయన వస్తారా లేదా అనేది ఇప్పుడే చెప్పడం కంటే, వేచి చూస్తేనే బాగుంటుందని వ్యాఖ్యానించారు.

### ఆ పేరుతో ఇంకెన్నాళ్లు
### రాజకీయం చేస్తారు: బండి సంజయ్

ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రాంతీయ అసమానతల పేరుతో దేశాన్ని విభజించాలని చూస్తున్నారా అని మండిపడ్డారు. దేశభక్తి, జాతీయవాదం మీలో మచ్చుకైనా కనిపిస్తోందా అని ప్రశ్నించారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటమి ఓడిపోతుందనే ఆందోళన వారిలో మొదలైనట్లుగా ఉందని అన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా పారడం లేదని ఎద్దేవా చేశారు. అందుకే దక్షిణాదికి అన్యాయం అంటూ కాంగ్రెస్ వారు కొత్త డ్రామా ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి మహిళలంటే ద్వేషమని బండి సంజయ్ ఆరోపించారు. అందుకే దేశాన్ని సుదీర్ఘంగా పాలించిన కాంగ్రెస్ మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా మహిళలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని అన్నారు. మహిళలకు 33 శాతం సీట్లు ఇస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వచ్చిన నష్టమేమిటని ప్రశ్నించారు.

### రెండు చోట్లా పుతిన్‌కే లాభం

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం అయిదో సంవత్సరంలోకి అడుగు పెట్టింది. మరోవైపు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో మొదలైన గల్ఫ్ యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా గుబులు రేపుతోంది. ఈ రెండు యుద్ధాల్లో గెలుపోటముల పరిస్థితి ఎలా ఉన్నా, లాభం మాత్రం రష్యా అధ్యక్షుడు పుతిన్ పొందుతున్నారు. స్వదేశంలో ప్రజల మద్దతు పెరిగి మరింత బలమైన నేతగా ఆయన అవతరిస్తున్నారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్య చేపట్టినప్పటి నుంచి ఇంతవరకూ రష్యా తన వైమానిక సేనను, ఇతరత్రా అత్యాధునిక ఆయుధాలను పూర్తిస్థాయిలో ప్రయోగించలేదు. అయినా దీన్ని 'పూర్తిస్థాయి యుద్ధం'గా పాశ్చాత్య మీడియా ప్రచారం చేస్తోంది. దానికి ఇతర దేశాలూ వంతపాడుతున్నాయి. ఉక్రెయిన్‌పై యుద్ధం ద్వారా ఐరోపాలో సగభాగాన్ని తన అధీనంలోకి తెచ్చుకోవడమే రష్యా లక్ష్యమనేది పాశ్చాత్య మీడియా ప్రచారం. కానీ, తన సరిహద్దులదాకా విస్తరించకుండా నాటోను అడ్డుకోవడానికే రష్యా పరిమితమైందని గుర్తించాలి. ఉక్రెయిన్‌ను తమలో చేర్చుకోవడం ద్వారా రష్యా సరిహద్దుల వరకు చొచ్చుకురావాలనీ, మాస్కోను ఏకాకిని చేసి చక్రబంధంలో ఇరికించాలని అమెరికా-నాటో కూటమి పన్నాగం పన్నిందని గమనించిన పుతిన్, దాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సాగనివ్వరాదని భీష్మించారు. అందుకే రష్యా ప్రజలు కూడా ఉక్రెయిన్‌తో పోరు వాస్తవానికి నాటోతో పరోక్ష యుద్ధమని గ్రహించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్య విషయంలో పుతిన్ ఎలాంటి తప్పూ చేయలేదని రష్యా ప్రజలు బలంగా నమ్ముతున్నారు. ఈ యుద్ధం తమకు అనుకూలంగా త్వరలోనే ముగుస్తుందనే విశ్వాసంతో వారున్నారు. యుద్ధానికి ముందు రష్యాలో పాశ్చాత్య దేశాల పట్ల మెతక వైఖరి అవలంబించే ఉదారవాద వర్గం ఒకటి ఉండేది. ఉక్రెయిన్‌కు అమెరికా, ఐరోపా దేశాలు ఆయుధ, ఆర్థిక సాయం అందించడంతో రష్యాలోని ఉదారవాదులకు మద్దతు పోయింది. పుతిన్ అనుచరగణాల్లో నాటో పట్ల దుందుడుకు వైఖరి అవలంబించాలని వాదించే వర్గం ఇప్పుడు బలపడింది. మరోవైపు, పాశ్చాత్య దేశాల్లోని యుద్ధ అనుకూల వర్గాలైన సైన్యం, ఆయుధ పరిశ్రమల లాబీకి ఈ పోరు డబ్బును, ప్రాబల్యాన్నీ తెచ్చిపెడుతోంది.

మారిన రష్యా వ్యూహం

నిజానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మొదట్లో రష్యాతో సయోధ్య కుదుర్చుకోవాలని అనుకున్నారు. కానీ, దీన్ని ఆ దేశంలోని అతివాద వర్గం వ్యతిరేకించింది. 2020లో అజర్ బైజాన్ తమ అండతో ఆర్మీనియాను ఓడించినట్లే, ఉక్రెయిన్ కూడా రష్యాను ఓడించగలదనీ, అందుకు తమ అండదండలు పూర్తిగా ఉంటాయని అమెరికా, నాటోలు నచ్చజెప్పాయి. దాంతో 2021 జనవరిలో జెలెన్‌స్కీ తన రష్యా విధానాన్ని మార్చుకుని, నాటో సభ్యత్వం కోసం పట్టుబట్టడం ప్రారంభించారు. ఫలితంగా పుతిన్ 2021 మార్చిలో ఉక్రెయిన్ సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరించారు. జార్జియా యుద్ధం తరహాలోనే ఉక్రెయిన్‌ను కూడా బలప్రదర్శనతో లొంగదీసుకోవచ్చని పుతిన్ తొలుత భావించారు. కానీ, ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాల భారీ సైనిక సాయం వల్ల యుద్ధం సుదీర్ఘంగా సాగింది. యుద్ధం ముగింపునకు 2022లో ఇస్తాంబుల్‌లో జరిగిన చర్చలు విఫలమయ్యాయి. బ్రిటన్, అమెరికాల కుతంత్రమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. దీంతో రష్యన్లు చర్చలకు స్వస్తిచెప్పి వ్యూహాన్ని మార్చుకున్నారు.

## రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు - వదంతులు నమ్మొద్దు:
# మంత్రి నాదెండ్ల మనోహర్

మొదటి పేజి తరువాయి

5 లక్షల బుకింగ్స్ అవుతున్నాయని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. పైప్డ్ గ్యాస్ కనెక్టివిటీ: వాణిజ్య అవసరాలకు ఇచ్చే గ్యాస్ సరఫరాను కేంద్రం 10 నుంచి 20 శాతం పెంచిందని మంత్రి వెల్లడించారు. వాణిజ్య సిలిండర్లు వాడేవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రెస్టారెంట్లు, విద్యాసంస్థలకు సరఫరా పెంచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణాల్లోని ప్రజలు పైప్డ్ గ్యాస్ కోసం నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 2.34 లక్షల మంది పైప్డ్ గ్యాస్ వినియోగించుకుంటున్నారన్న మంత్రి, పట్టణ ప్రాంతాలకు దీని కనెక్టివిటీ అందుబాటులో ఉందని పునరుద్ఘాటించారు. పట్టణాల్లో పైప్డ్ గ్యాస్ ఇంటింటికీ తరలింపునకు మరిన్ని పైపులు వేయాల్సి ఉందన్నారు. సోలార్, ఇండక్షన్ కుకింగ్ స్టౌవ్‌లను వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో



ఎక్కడా పెట్రోల్ , డీజిల్ కొరత లేదని మంత్రి స్పష్టం చేశారు 'సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ నివారణకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఇప్పటికే సిలిండర్ల అక్రమాలపై 800 కేసులు నమోదయ్యాయి. 3,540 సిలిండర్లు సీజ్ చేశాం. అధిక ధరలకు విక్రయం, బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు. కచ్చితంగా వన్‌టైమ్ పాస్‌వర్డ్ ద్వారానే గ్యాస్ సరఫరా జరపాలి. ఎవరైనా అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిస్తే రాష్ట్ర స్థాయి టోల్‌ఫ్రీ నెం.1967 లేదా జిల్లా స్థాయిలో ఫిర్యాదు చేయవచ్చు.' -నాదెండ్ల మనోహర్, మంత్రి డీలిమిటేషన్ పై సమగ్ర అధ్యయనం: జనాభా ప్రాతిపదికనే డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతుందన్న మంత్రి దీనిపై త్వరలో పార్టీలో సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కమిటీ ముందు ఉంచాల్సిన అంశాలను తమ పార్టీ తరపున చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. నష్టం ఉందా లేదా అనే అంశంపై అధ్యయనం చేశాకే అభిప్రాయాలు తెలుపుతామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. ప్రజలకు ఎక్కువ సేవ చేయాలంటే నియోజకవర్గాల పునర్విభజన అవసరమని మంత్రి నాదెండ్ల అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపుపై మమత ఫైర్

మొదటి పేజి తరువాయి

పౌరసత్వంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఎవరు భారతీయ ఓటరుగా గుర్తింపు పొందుతున్నారు? వారిని ఏ ప్రమాణాల ఆధారంగా గుర్తిస్తున్నారు? ఈ అంశంపై బీజేపీ స్పందించాల్సిన అవసరం ఉంది. అలాగే కేంద్ర ప్రభుత్వం డిటెన్షన్ క్యాంపులు ఏర్పాటు చేయాలని చూస్తోంది. నేను ఎప్పటికీ దాన్ని అనుమతించను. నా తర్వాత వచ్చే వారు కూడా అనుమతించరు' అని మమతా బెనర్జీ పేర్కొన్నారు.

అనుబంధ ఓటర్ల జాబితాలపై సందేహాలు

అంతకుముందు కూడా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐఆర్ ) ప్రక్రియపై కూడా మమతా బెనర్జీ విమర్శలు చేశారు. ఈసీ, బీజేపీలు కలిసి ప్రజల ఓటు హక్కులను తొలగించే ప్రయత్నం చేస్తున్నాయని ఆమె ఆరోపించారు. ఈసీ అధికారిక పత్రంపై బీజేపీ గుర్తు కనిపిస్తోందని అన్నారు. ఇది కేవలం కేరళకే కాకుండా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీనిని మానవతప్పిదం అని చెప్పి తప్పించుకోలేరని అన్నారు. అదనంగా, అనుబంధ ఓటర్ల జాబితాలు బ్లాక్, జిల్లా స్థాయిలో అందుబాటులో లేవని మమతా బెనర్జీ ఆరోపించారు. ఎస్ ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన మరణాల సంఖ్య 200 దాటిందని పేర్కొన్నారు. ఇప్పుడు నిజం బయటపడిందని, జాబితాలు రాత్రివేళ ప్రచురించడం ఎందుకు? అని ప్రశ్నించారు. ఇంకా బ్లాక్, జిల్లా స్థాయిలో జాబితాలు ఉంచలేదని తెలిపారు. ప్రజలకు తమ ఓటు స్థితి తెలియడం లేదని అన్నారు. తాజాగా ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు.

సుప్రీంకోర్టు జోక్యంతో జాబితాలో పేర్లు- కానీ పారదర్శకత లోపం

సుప్రీంకోర్టు జోక్యం తర్వాత కొంతమంది పేర్లు ఓటర్ల జాబితాలో చేర్చినప్పటికీ, మొత్తం ప్రక్రియ పారదర్శకంగా లేదని మమతా బెనర్జీ విమర్శించారు. తాము సుప్రీం కోర్టులో వేసిన కేసు వల్లే కొన్ని పేర్లు జాబితాలో చేర్చినట్లు చెప్పారు. అయితే పూర్తి జాబితాను స్పష్టంగా ప్రకటించడంపై ఈసీ ఎందుకు వెనకడుగు వేస్తోందని అని ప్రశ్నించారు. జాబితాను ప్రచురించడానికి ఈసీకి 6-7 రోజులు ఎందుకు పట్టింది? ఆ సమయంలో ఒక ప్రత్యేక పార్టీకి చెందిన ఓటర్లను చేర్చారా? పూర్తి జాబితా వెలువడితేనే నిజాలు బయటపడతాయని అన్నారు.ఎన్నికల ముందు ఐక్యతకు పిలుపు

త్వరలో బంగాల్ అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో, ఒక పార్టీ (బీజేపీ) ఆధిపత్యంకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా నిలవాలని మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. కేంద్ర సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపిస్తూ, ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, న్యాయంగా కొనసాగేందుకు ఈ ఐక్యత అవసరమని ఆమె స్పష్టం చేశారు. బంగాల్ అసెంబ్లీలో 294 స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఇక ఇటీవల ఎస్ ఐఆర్ ప్రక్రియ తర్వాత బంగాల్ లో తొలి సప్లిమెంటరీ

## క్యాన్లు, డబ్బాల్లో ఇంధనం నింపుకుంటే చర్యలు తీసుకుంటాం

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ లో మంగళవారం కొన్ని బంకులు పెట్రోల్ లేక మూసివేయడంతో జనం ఆందోళనకు గురయ్యారు. దీంతో సాయంత్రం నుంచి బంకుల ముందు క్యూ కట్టారు. ఉదయం నుంచి ఇదే పరిస్థితి కనిపించడం, దీనికి తోడు పలు బంకులు మూతపడటంతో ఉత్తమ్ స్పందించారు. 60 రోజులకు సరిపడా పెట్రోలు నిల్వలు ఉన్నాయి : తెలంగాణలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో వచ్చే 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈరోజు డిమాండ్ 17,246 కిలోలీటర్లు కాగా, 17,898 కిలోలీటర్లు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం కారణంగా డిమాండ్ 25 శాతం పెరిగినప్పటికీ, సరఫరా సగటుకు మించి 22 శాతం అధికంగా కొనసాగుతోందని, అదనంగా 16,000 కిలోలీటర్ల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని, 1,200 అదనపు ట్యాంకర్లను రంగంలోకి దించామని పేర్కొన్నారు. ఏ బంకునూ మూసివేయడానికి అనుమతించం : కొన్ని



పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు కనిపించడం ట్యాంకర్లు ఇంకా చేరుకోనందువల్లేనని, నిజమైన కొరత కారణంగా కాదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. చాలాచోట్ల ప్రజలు భయంతో ముందు జాగ్రత్త కోసమని క్యాన్లు, కంటెయినర్లలో పెట్రోల్, డీజిల్ తీసుకెళ్లడంపై మంత్రి స్పందించారు. ఇలా క్యాన్లలో తీసుకెళ్లడం చట్టవిరుద్ధమని, అలా చేసినవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ పరిధిలో 596 పెట్రోల్ బంకులు పూర్తిగా నిర్వహిస్తున్నాయని, ఏ బంకునూ మూసివేయడానికి అనుమతించమని ఆయన స్పష్టం చేశారు. వదంతులు పూర్తిగా అవాస్తవం : డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్లు కూడా పుష్కలంగా ఉన్నాయని, కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కేంద్రంతో మాట్లాడుతున్నామని ఉత్తమ్ తెలిపారు. చట్టవిరుద్ధంగా నింపిన 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారని గుర్తు చేశారు. స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వులు 60 నుండి 65 రోజులకు సరిపడా ఉన్నాయని, ఓఎన్జీసీ అంతరాయం లేకుండా సరఫరా కొనసాగేలా చూస్తోందని తెలిపారు. కొరత గురించి వస్తున్న అన్ని వదంతులు పూర్తిగా అవాస్తవం అని, అలాంటి ప్రచారాలు విని ప్రజలు ఆందోళన చెందవద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పుకార్లు సృష్టించే ఊరుకోం : మరోవైపు హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే పుకార్లు నమ్మొద్దని సీపీ సజ్జనార్ కోరారు. పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 60 రోజులకు సరిపడా పెట్రోలు నిల్వలు రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. ఎవరు కూడా అపోహలు నమ్మవద్దని, సోషల్ మీడియా వార్తలపై నిఘా పెట్టామని తెలిపారు.

## రాజకీయాలను పక్కనపెట్టి.. భట్టి విక్రమార్కతో కేటీఆర్ భేటీ

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను పట్టిపీడిస్తున్న సంక్షోభం నుంచి నేతన్నలను గట్టెక్కించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవ తీసుకున్నారు. ఈరోజు సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన ఆయన, సిరిసిల్ల నియోజకవర్గంలోని పవర్ లూమ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరించారు. రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ భేటీ అందరినీ ఆకట్టుకుంటోంది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న సుమారు రూ. 38 కోట్ల విద్యుత్ బకాయిలు, పేరుకుపోయిన బ్యాక్ బిల్లింగ్, సర్‌ఛార్జ్‌లను తక్షణమే మాఫీ చేయాలని కేటీఆర్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంను కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న విధంగానే పరిశ్రమకు నిరంతర విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడాలని, పాత బకాయిలతో సంబంధం లేకుండా నేతన్నలకు వెసులుబాటు కల్పించాలని విన్నవించారు. పరిశ్రమ సంక్షోభంలో ఉండటంతో నేతన్నలు మళ్ళీ ఆత్మహత్యల బాట పట్టే ప్రమాదం ఉందని, వారికి తక్షణమే భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ వివరించిన సమస్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. నేతన్నల సంక్షేమం



ప్రభుత్వ ప్రాధాన్యత అని, విద్యుత్ బకాయిల అంశాన్ని లోతుగా పరిశీలించి కార్మికులకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంక్షోభ నివారణకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

## వందేమాతరం' గీతానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ ను కొట్టేసిన సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి

అన్ని మతాలను గౌరవిస్తామని అన్నారు. కానీ మతం, విశ్వాసంతో సంబంధం లేకుండా ప్రజలందరూ జాతీయ గేయం పాడాలని బలవంతం చేయకూడదని పేర్కొన్నారు. ఒక వేళ అలా బలవంతం చేస్తే అది దేశంపై విశ్వాసం చూపించాలని బలవంతం చేసినట్లు అవుతుందని అన్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ బాగ్చీ, జాతీయ గేయం పాడనందుకు ఎవరికైనా శిక్ష పడిందా? లేదా వందేమాతరం పాడనందుకు ఎవరినైనా అధికారిక సభల నుంచి బయటకు పంపేశారా? కేంద్ర హోంమంత్రిత్వ శాఖ జారీ చేసిన సర్క్యులర్ లో అలాంటి అంశాలు ఏమైనా ఉన్నాయా? అని పిటిషనర్ ను ప్రశ్నించారు.దీనికి 'వందేమాతరం గేయం పాడినప్పుడు అంతరాయం కలిగిస్తే జరిమానా ఉంటుంది' అని హెగ్డే పేర్కొన్నారు. నిజానికి పాడనివారిపై లీగల్ గా ఎలాంటి చర్యలు తీసుకోనప్పటికీ, జరిమానాలు వేయడం వల్ల, పాడడానికి, లేదా నిలబడడానికి నిరాకరించే వారిపై ఎప్పుడూ ఆర్థిక భారం పడే అవకాశం ఉంటుందని అన్నారు. ఇలా ప్రజలను జాతీయ గేయం పాడమని బలవంతం చేయవచ్చా? అని ఆయన తిరిగి ప్రశ్నించారు.దీనితో హెగ్డేను ఉద్దేశించి,' జాతీయ గేయం పాడమని బలవంతం చేస్తూ పిటిషనర్ కు ఎవరైనా నోటీసు పంపారా?' అని సీజేఐ సూర్యకాంత్ ప్రశ్నించారు. "కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశంలోని 5వ నిబంధన 'మే' (ఖుఎ) అని చెబుతోంది. అంటే జాతీయ గేయమైన వందేమాతరాన్ని పాడడం లేదా పాడకపోవడం అనే విషయంలో అందరికీ స్వేచ్ఛ ఉంది. కనుక ఇది చట్టపరమైన హక్కులకు విరుద్ధం కాదు" అని జస్టిస్ బాగ్చీ అన్నారు. అయితే పిటిషనర్ కు ఏదైనా నోటీసు లేదా శిక్ష పడే పరిస్థితి ఎదురైనప్పుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని ధర్మాసనం పేర్కొంది.



ప్రస్తుతానికి పిటిషనర్ మహమ్మద్ సయీద్ నూరి వివక్షకు గురవుతామనే అనవసరపు ఆందోళనతో వేసిన పిటిషన్ తప్ప మరేమీ కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

### వందేమాతరం ఆలపించాకే జనగణమన

జాతీయ గేయం వందేమాతరం ఆలాపనపై కేంద్ర హోంశాఖ జనవరి 28న కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. జాతీయ గేయం వందేమాతరం, జాతీయ గీతం జనగణమన రెండింటినీ ఆలపించే చోట తొలుత వందేమాతరం 6 చరణాలను ఆలపించాలని హోంశాఖ నిర్దేశించింది. అధికారిక కార్యక్రమాలు, వేడుకల్లో తొలుత 3 నిమిషాల 10 సెకన్ల పాటు వందేమాతర గేయంలోని 6 చరణాలను ఆలపించాలని సూచించింది. రాష్ట్రపతి కార్యక్రమం, జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమాలు, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లోనూ ఈ ప్రొటొకాల్‌ను పాటించాలని కేంద్ర హోంశాఖ తెలిపింది. జాతీయ గేయం వందేమాతరం ఆలాపన జరిగే చోట తప్పకుండా అందరూ నిలబడాలని నిర్దేశించింది. న్యూస్ రీల్, డాక్యుమెంటరీ, సినిమాలలో వందేమాతరం ఆలాపన జరిగినప్పుడు ప్రేక్షకులు నిలబడడంపై మినహాయింపు ఇచ్చింది. ఇక స్కూళ్ల కార్యకలాపాలు తప్పకుండా వందేమాతరం ఆలాపనతోనే మొదలుకావాలని తెలిపింది. అయితే దేశ గౌరవానికి చిహ్నాలైన జాతీయ గీతం, గేయం ఆలాపన జరుగుతున్నప్పుడు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అంతరాయం కలిగించినా లేదా అగౌరవపరిచినా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేసింది. అంతేకాదు అలాంటి వారికి గరిష్ఠంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని పేర్కొంది.

## సీసీఐ ద్వారా శనగల కొనుగోలు ప్రారంభం





**విజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల మార్కెట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నాఫెడ్ మరియు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రం ద్వారా రోజువారిగా టోకెన్ లు జారీచేసి బుధవారం నుండి శనగలను కొనుగోలు చేశారు. ఈ సీసీఐ కేంద్రానికి మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి విచ్చేసి కొనుగోలు ప్రక్రియను పరిశీలించి సిబ్బందికి,హమాలీ లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తాము పండించిన శనగలను సీసీఐ కొనుగోలు కేంద్రం ద్వారా అమ్ముకుంటే ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని సుధాకర్ రెడ్డి రైతులకు సూచించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వైద్య ఖర్చుల నిమిత్తం (సీఎం రిలీఫ్ ఫండ్) కోసం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులు లబ్ధిదారులు పోల్కంపల్లి గ్రామానికి చెందిన పంది అందాలుకి 50,500/-, ఎల్లమ్మ తాండ గ్రామానికి చెందిన సపావట్ కవితకి 60,000/-, నల్లవెల్లి గ్రామానికి చెందిన దేరంగుల స్వప్నకి 60,000/-, యాచారం గ్రామానికి చెందిన ఆనంద్ రెడ్డికి 60,000/-, తమ్మలోని గూడెం గ్రామానికి చెందిన దేంది సూర్య కళకి 50,000/-, అబ్దుల్లాపూర్మెట్ గ్రామానికి చెందిన వెంకటరెడ్డికి 60000/- రూపాయల చెక్కులను లబ్ధిదారులకు మర్రి నిరంజన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఇనకొండ చంద్రారెడ్డి

### నిత్య అన్నదాన కార్యక్రమానికి లక్ష రూపాయల విరాళం అందజేత



**విజేత గజ్వేల్:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సేవా కార్యక్రమాల్లో ఇనకొండ చంద్రారెడ్డి ముందు వరుసలో ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని అక్కడ నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో తమవంతుగా ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు మాట్లాడుతూ చంద్రారెడ్డి నిత్యాన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేయడం అభినందనీయమని వారికి వారి కుటుంబానికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కరుణా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రణతి రెడ్డి, భవిక్ రెడ్డి, అక్షిత్ రెడ్డి, హర్షవర్ధన్ రావు దంపతులు, కొండ నవీన్ దంపతులు బిఆర్ఎస్ పార్టీ మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఎన్జిసి కార్యక్రమాలు..




**విజేత:మొగుళ్ళపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజుల నుండి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భాగ్యశ్రీ ఆధ్వర్యంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ (చీ+జ) కార్యక్రమం లో భాగంగా "మిల్లెట్స్ ఒ సలాడ్స్ వర్క్‌షాప్ మరియు సీడ్ బాల్ తయారీ కార్యక్రమం"ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల( చీ+జ) కోఆర్డినేటర్ ఎం రాజు విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత, ముఖ్యంగా మిల్లెట్స్ (సిరిధాన్యాలు) వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వివిధ రకాల సలాడ్స్ తయారీ నేర్చుకుని, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను పెంపొందించుకోవాలన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం మరియు వాటి ఆవశ్యకత తెలియజేస్తూ సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, విత్తనాలను మట్టితో కలిపి సీడ్ బాల్స్ తయారు చేశారు. ఈ సీడ్ బాల్స్‌ను ఖాళీ ప్రదేశాల్లో నాటి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న,సురేందర్, కళ్యాణి, అనిల్ కుమార్ కుమారస్వామి, ప్రవీణ్, లలిత,పద్మ, విజయభాస్కర్, ఎన్సిసి అధికారి రాజయ్య, శ్రీ కల ,మజార్, ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గురుకుల ప్రవేశ పరీక్షా ఫలితాలలో సాయి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**విజేత మామడ:** మండలంలోని పొన్కల్ గ్రామ సాయి అప్పర్ ప్రైమర్ స్కూల్ విద్యార్థులు గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో తమ ప్రతిభను కనబర్చారు. ఇరవైఐదు మంది విద్యార్థులు పరీక్ష రాయగా పదిహేను మంది వివిధ గురుకుల విద్యాలయాల్లో సీట్లు సాధించారు. ఇందులో బాలికలు ఏడుగురు బాలికలు, ఎనిమిది మంది బాలురు సీట్లు పొందారు. అలాగే నలుగురు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు కూడా సీట్లు పొందారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు అభినందించారు.

# మొగుళ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ ఎన్నిక..





### ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ చాట్ల రవీందర్ విజయ- రవీందర్..

**విజేత :మొగుళ్ళపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి గ్రామంలోని ఆరేపల్లి , మొగుళ్లపల్లి 4వ ఒ 5 వ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ , ఉప సర్పంచ్ హిమబిందు కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆరోగ్యలక్ష్మి కమిటీ మెంబర్స్ ని ఎన్నుకొని మీటింగు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య లక్ష్మి మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము, అంగన్వాడీ కేంద్రంలో జరిగే సేవలు గూర్చి మరియు ఆహార పదార్థాల పంపిణీ, అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, ఆరోగ్య సేవలు మరియు గర్భిణీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు కిశోర బాలికలకు చిక్కి ప్యాకెట్స్ , ఇమినైజేషన్ ,పూర్వ ప్రాథమిక విద్య విషయాల గూర్చి, స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయలు పండ్లతో పాటు చిరుధాన్యాలు ఆహారంలో భాగంగా చేర్చుకోవాలని వివరించారు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత మాట్లాడుతూ గర్భిణీ ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సమయానికి మెడిసిన్స్ వేసుకుంటూ పోషకాహారం తీసుకోవాలని, చిన్నపిల్లలకి మొబైల్ ఫోన్స్ అసలు ఇవ్వకూడదని, జంక్ ఫుడ్స్ ఫాస్ట్ ఫుడ్ పిల్లలకు అలవాటు చేయొద్దని వివరించారు. ఆ తర్వాత ముగ్గురు 6 నెలల అబ్బాయిలకి అన్నప్రాసన కార్యక్రమం, నలుగురు పిల్లలకి అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత , ఎం ఎల్ ఎచ్ పి డాక్టర్ సంధ్య, ఏపీఎం రమాదేవి , స్కూల్ టీచర్ లావణ్య , ఏఎన్ఎం శ్రీలత , వివో స్వాతి , గర్భిణీలు బాలింతలు, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులు, మూడు నుండి ఆరు సంవత్సరముల పిల్లల తల్లులు, కిశోరబాలికలు, అంగన్వాడి టీచర్స్ స్వప్న, రజిత, వెన్నెల ఆశా వర్కర్స్ సుమలత, స్వరూప ఆయాలు అరుణ కుమారి, దమయంతి, కవిత మరియు తల్లులు పాల్గొన్నారు

# దొంగతనం కేసులో నిందితుడికి 7 నెలల జైలు శిక్ష

### రూ.100 జరిమానా



**విజేత:మొగుళ్ళపల్లి:** దొంగతనం కేసులో నిందితుడికి 7 నెలల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ..100 జరిమానా విధించినట్లు మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 137/2025, సి. సి. నెం. 1613/2025, సెక్షన్ 303(2) బిఎన్ఎస్ కేసుకు సంబంధించిన విషయాలను ఎస్ఐ ముప్పు సురేష్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో జులై 6, 2025 మధ్య రాత్రి సమయంలో రాయిశెట్టి లింగయ్యకు సంబంధించిన మోటార్ సైకిల్ నెం. ఇూ36 4322 పై రోజు మాదిరిగానే తన దినసరి కూలి పనికి వెళ్లి రాత్రి సుమారు 08:30 గంటలకు ఇంటికి వచ్చిన తర్వాత తన ఇంటి ముందు మోటార్ సైకిల్ ను పార్క్ చేశాడు. మరిసటి రోజు ఉదయం లేవగానే తన మోటార్ సైకిల్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు గమనించాడు. దొంగతనం జరిగిన మోటార్ సైకిల్ విలువ సుమారు రూ. 20,000 వేలు ఉంటుంది. దీంతో బాధితుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు. నిందితుడు కంది నాగరాజు దోషిగా తేలడంతో న్యాయస్థానం తీర్పు వెలువరించి, అతనికి 7 నెలల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.100 జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కేసులో చార్జ్ షీట్ ను ఎస్ఐ బోరగాల అశోక్ దాఖలు చేయగా, పి విజయ్ కుమార్ (గ్రజ-4341), సీడీవో సుమలత (భ్రూజ-1710)లు సహకరించారని ప్రస్తుతం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ముప్పు సురేష్ తెలిపారు. ఈ కేసును చేదించిన ఎస్ఐ బోరగాల అశోక్, మరియు ఎస్ఐ సురేష్, కోర్టు సీడీవో సుమలత, విజయ్ కుమార్ లను చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ యాదవ్ అభినందించారు.

# జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత

### పని భారంతో మనోవేదనకు గురి అవుతున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది

### సిద్దిపేట జిల్లా అధ్యక్షులు. కాల్వ చక్రధర్



విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ ఆవరణలో పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 ఐ ఎన్ టి యు సి సిద్దిపేట జిల్లా 2వ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు కాల్వ చక్రధర్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాల్వ చక్రధర్,జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది నిత్యం గ్రామాలలో తిరుగుతూ ప్రజాసేవ అందిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది రాత్రి పగలు విధులకు అతుక్కుపోయి ఆన్లైన్ ఆఫ్ లైన్ అంటూ వారి రోజులో బాగంగా 6శీ శాంతం విధులకు అంకితం అవుతున్నారు. జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత ఎక్కువగా ఉండటం వల్ల పనిభారం ఎక్కువై అధికారుల వత్తిడి వల్ల నిరంతరం శారీరకంగా మానసికంగా కృంగిపోతున్నారు. ఆశా కార్యకర్తలు సమ్మెలో ఉండటం వల్ల కుష్టు వ్యాధి గుర్తింపులో బాగంగా ఇంటింటికి వెళ్ళి సర్వే చేయమండం అసమంజసం అని ఆక్రోశం వ్యక్తం చేశారు.కుకునూరు పల్లి దౌల్తాబాద్ అక్కన్నపేట్ కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఇచ్చిన సమస్యలపై రాష్ట్ర సంఘ బాధ్యులను సంప్రదించి త్వరలో జిల్లా వైద్యాధికారి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. సిబ్బందిని త్వరలో రిక్రూట్మెంట్ చేయాలని జిల్లాలో ఉన్నటువంటి సిబ్బందిని రేషనలైజేషన్ చేయాలని పని భారం తగ్గించాలని ఉద్యోగులకు రావలసిన పిఆర్ సి వెంటనే ప్రకటించాలని డి ఏ బకాయిలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని వారికి రావలసిన 10నెలల జీతభత్యాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వం నుండి రావాల్సిన మెడికల్ బిల్లులు రిటైర్మెంట్ వారికి రావాల్సిన ఆర్థిక లావాదేవీలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. ccc-ఁ జిల్లాలో కొంతమంది అధికారులు అత్యుత్సాహంతో సిబ్బందినీ టార్గెట్స్ రూపంలో 36 రకాల ఆన్లైన్ యాప్స్ 36 రకాల బుక్స్ రాయాలని ప్రతిరోజు 36 రకాల అధికార అనధికారుల వేధింపులతో మనోవేదన గురి చేస్తున్నారు.వెంటనే వారి ప్రవర్తన మార్చుకోవాలని లేదంటే ఏప్రిల్ లో ధర్నా నిర్వహిస్తామని అయినా పరిష్కారం కాకపోతే సమ్మె నోటీసు ఇచ్చి నిరవధిక వైద్య ఆరోగ్య శాఖ సేవలను నిలిపివేస్తామనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాండవుల కుమారస్వామి, కాసుల రవీందర్ రెడ్డి బి. శ్రీనివాస్. రాష్ట్ర అసోసియేట్ కార్యదర్శి భూంపల్లి రాజు,గౌరవాధ్యక్షులు చెరుకు భాస్కర్, ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి. జిల్లా మహిళా అధ్యక్షురాలు కాలువ శోభ , గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు ఆదిమూలం నారాయణ ,ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, గజ్వేల్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు జీ. మంగ. జిల్లా నాయకులు సిద్దులు, పి వేణు, రవీందర్, తిరుపతి రెడ్డి, గొల్ల సుధీర్. నూతి రమేష్ పారామెడికల్ సిబ్బంది సుజాత, అనిత సుందరి ప్రభావతి, రమాదేవి సునీత మీనాక్షి, కనకలక్ష్మి ,శైలజ శివలక్ష్మి ,స్వప్న శ్యామల జ్యోతి మీనా రుక్మిణి, పద్మ, స్వరూపరాణి, రాజ్యలక్ష్మి ,శ్యామల, పద్మ, నాగలక్ష్మి, మంజుల, భూలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ జి. శ్రీనివాస్ దుర్గ ప్రసాద్ నరేష్,రాము మరియు వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ వందన సమర్పణతో నేటి కార్యక్రమం ముగిసింది.

## గణపురం మండల ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఓరుగంటి కృష్ణ గౌడ్ ఎన్నిక





**విజేత, గణపురం:** గణపురం మండలం కేంద్రంలో మండలంలోని ఉప సర్పంచుల సమావేశంలో ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాములు నాయక్,ఉపాధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి అధ్యక్షులు గట్టు ప్రదీప్ గౌడ్ ,ఉపాధ్యక్షులు మొగిలి శంకర్ ఆధ్వర్యంలో గణపురం మండల ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షునిగాఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈఎన్నికలో గణపురం మండల ఉపసర్పంచ్ లఫోరం అధ్యక్షునిగా ఓరుగంటి కృష్ణ గౌడ్ గణపురం ఉపసర్పంచ్,గౌరవ అధ్యక్షులుగాపోనగంటి మాలహల్ రావు ఉప సర్పంచ్,ఉపాధ్యక్షులుగాగుర్రం లావణ్య మల్లయ్య మైలారం ఉప సర్పంచ్,వర్కింగ్ ప్రెసిడెంట్ కనిపర్తి వినయ్ అప్పయ్య పల్లె ఉప సర్పంచ్,ప్రధాన కార్యదర్శి, మారవేణి ఐలయ్య బుద్ధారం ఉపసర్పంచ్, కోశాధికారి చౌదరి స్వప్న-రాజయ్య బసవరాజు పల్లి ఉప సర్పంచ్,ప్రచార కార్యదర్శిగాదంసాని శ్రీకాంత్ నగరం పల్లె ఉప సర్పంచ్, సహాయ కార్యదర్శిగా తూర్పునూరి రమేష్ గౌడ్ కర్కపల్లి ఉప సర్పంచ్,అధికార ప్రతినిధిగా తరిగొప్పుల రాజు కొండాపూర్ ఉప సర్పంచ్,కమిటీ మెంబర్లుగా ఇనుముల మమత -అనిల్ సీతారాంపూర్ ఉప సర్పంచ్, భోగం రమా- సాయిలు బురకాయల గూడెం ఉప సర్పంచ్, బరిగల శోభ-బిక్షపతి గాంధీనగర్ ఉప సర్పంచులు ఎన్నికయ్యారు అని తెలిపారు.

## క్రమశిక్షణకు నిలయాలు శ్రీ సరస్వతి శిశు మందిరాలు

### విభాగ్ షైక్షనిక్ ప్రముఖ వెంకట్రామిరెడ్డి







**విజేత: పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ క్రమశిక్షణ దేశభక్తి సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన విద్యను శ్రీ సరస్వతి శిశు మందిరాలు అందిస్తున్నాయని సరస్వతి విద్యాపీఠం విభాగ్ షై క్షనిక్ ప్రముఖ వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్లో నిర్వహించిన 45వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల్లో సంస్కారంతోపాటు జాతీయ వాద విద్యను అందించడం జరుగుతుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు పంచ పరివర్తన కార్యక్రమంలో భాగంగా కుటుంబం పర్యావరణం స్వదేశీ పౌర విధులు సామాజిక సమరసత అంశాలను పాటించాలన్నారు. అనంతరం పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ శిశు మందిరాలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని అన్నారు. అనంతరం పలు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ గారిని సభ్యులు జంగం రాఘవులు క్రాంతి కుమార్ పున్నయ్య బుగుడాల సాయిలు గాండ్ల సర్వేశ్వర్ ప్రకాశం ప్రధాన ఆచార్యులు లక్ష్మీనారాయణ జైహింద్ రెడ్డి శ్రీనివాస్ ఆచార్య బృందం పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వాలిడేషన్ చట్టం రద్దు చేయాలి








## పెన్షనర్లలో విభజన యోచన తగదు

### ఎస్జిపిఏటి నేతలు మేరిఏసుపాదం, పుల్లయ్య

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వాలిడేషన్ చట్టం తక్షణం రద్దు చేయాలని,పెన్షనర్లలో విభజన యోచన సరికాదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి)రాష్ట్ర కార్యదర్శి మేరిఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్ చేసారు. ఎఐఎస్పియఫ్, టిజిపిజేఏసి పిలుపు మేరకు ఎస్జిపిఏటి ఆధ్వర్యంలో ఖమ్మం లో పెద్దసంఖ్యలో పెన్షనర్లు బ్లాక్ డే పాటించారు. ఇప్పటికే దేశవ్యాపితంగా ఉద్యోగులను నూతన పెన్షన స్కీమ్, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పేరుతో ఉద్యోగుల ఐక్యతను దెబ్బకొట్టిన కేంద్రప్రభుత్వం ఇప్పుడు పెన్షనర్ల మధ్య చిచ్చుపెట్టే కుట్రకు తెరలేపిందని ఎస్జిపిఏటి నేతలు విమర్శించారు. ఇప్పటికైనా కేంద్రం పెన్షనర్ల మధ్య చిచ్చుపెట్టే వాలిడేషన్ చట్టం రద్దుచేసి పెన్షనర్లలో అసంతృప్తి తొలగించాలని పెన్షనర్ల నేతలు మేరిఏసుపాదం, పరిశపుల్లయ్య కోరారు. పెన్షనర్ల బ్లాక్ డే నిరసన కార్యక్రమానికి ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి మేరిఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య నాయకత్వంవహించారు. భారతప్రధానమంత్రి పేరున పెన్షనర్ల వందలాది సంతకాలతో కూడిన మెమోరాండం ను కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి(ఏఓ)కు అందజేశారు. పెన్షనర్ల నిరసన కార్యక్రమంలో రాయలరవికుమార్,గుర్రాల శ్రీనివాసరావు, పెదమళ్ళసత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు,జిల్లా వెంకటేశ్వర్లు,తాడిఅంజలి, జిలక్మసుజాత, కొట్టెఅన్నమ్మ, బెల్లంరాధాకృష్ణమూర్తి,కనపర్తినాగప్రసాద్, జిమధుకరరెడ్డి, ఊడుగుసుధాకర్, ప్రసాదరావు,గండ్లూరికృష్ణారావు,కల్వకుంట్ల హన్మంతరావు మార్కెట్ కమిటీ పెన్షనర్లు బిసుధాకర్, యం. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 'యశోద'లో 10నెలల పసికందుకు ప్రాణరక్షక చికిత్స

### ఎముక మజ్జ వైఫల్యంతో బాధపడుతున్న చిన్నారి

### తండ్రి మూల కణాలతో హాప్లోయిడెంటికల్ ట్రాన్స్‌ప్లాంట్

### స్టెమ్ సెల్ మార్పిడితో చిన్నారికి కొత్త జీవితం

### సోమాజిగూడ యశోద ఆసుపత్రి ప్రముఖ వైద్యులు, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్ విక్రమ్ కుమార్




**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఎముక మజ్జ వైఫల్యంతో పోరాడుతున్న చిన్నారికి తండ్రి మూల కణాలతో హాప్లోయిడెంటికల్ ట్రాన్స్‌ప్లాంట్ చేసి స్టెమ్ సెల్ మార్పిడితో 'యశోద' వైద్య బృందం కొత్త జీవితాన్ని అందించిందని హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రి బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ విక్రమ్ కుమార్ అన్నారు. ఖమ్మం యశోద మెడికల్ సెంటర్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యశోద ఆసుపత్రి బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ విక్రమ్ కుమార్ మాట్లాడుతూ... ఎముక మజ్జ వైఫల్యంతో ప్రాణాపాయ స్థితిలో జీవితంతో పోరాడుతున్న 10 నెలల పసికందుకు యశోద ఆసుపత్రి వైద్యులు కొత్త ఆశలు నింపారన్నారు. చిన్నారికి అత్యాధునిక వైద్య సాంకేతికతతో అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి, జీవితం వైపు తిరిగి నడిపించారన్నారు. ఖమ్మం ప్రాంతానికి చెందిన ఈ పసిబిడ్డ, వారసత్వంగా వచ్చే 'అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా' అనే అరుదైన వ్యాధితో బాధపడుతూ, తీవ్రమైన రక్తస్రావంతో ఉన్నాడు. చిన్నారి పరిస్థితి విషమించడంతో తల్లిదండ్రులు హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించి, ప్లేట్లెట్స్ సంఖ్య అత్యంత తక్కువగా ఉన్నట్లు గుర్తించారన్నారు. పరిస్థితి తీవ్రతను అంచనా వేసిన వైద్య బృందం, చిన్నారి ప్రాణాలను రక్షించేందుకు అత్యాధునిక 'హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్' చేయాలని నిర్ణయించిందన్నారు. డాక్టర్ విక్రమ్ కుమార్ నేతృత్వంలో, చిన్నారి తండ్రి మూల కణాలను ఉపయోగించి జనవరి 8న ఈ క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఇది అత్యంత నైపుణ్యం, సహనం, సమన్వయంతో చేసిన అరుదైన వైద్య ప్రక్రియగా తెలిపారు. చికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతూ, ప్రస్తుతం వైద్యపరంగా స్థిరంగా ఉన్నట్లు నిర్ధారించిన తర్వాతనే డిశ్చార్జ్ చేశారన్నారు. ఈ విజయవంతమైన చికిత్స వైద్య రంగంలో మరో మైలురాయిగా నిలిచింది. చిన్నారి ఆరోగ్యం ఇప్పుడు నిలకడగా ఉంది. సమయానికి సరైన చికిత్స అందించడం వల్లే ఇది సాధ్యమైందని డాక్టర్ విక్రమ్ కుమార్ అన్నారు. ప్రాణాల అంచున ఉన్న పసికందుకు వైద్యులు అందించిన ఈ కొత్త జీవితం, ఆధునిక వైద్యశాస్త్రం శక్తిని మరోసారి నిరూపించిందన్నారు. ఇది కేవలం ఒక చికిత్స విజయం మాత్రమే కాదు. ఒక కుటుంబానికి తిరిగి వచ్చిన ఆశ, ఆనందం, జీవితం అన్నారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ యశోద హాస్పిటల్ మేనేజర్ శ్రీధర్ రావు, అసిస్టెంట్ మేనేజర్ లు బాలకృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పును పున:సమీక్షించాలి

### కేవిపిఎస్ జిల్లా ప్రధాన

### కార్యదర్శి నందిపాటి మనోహర్.

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** దళిత క్రైస్తవుల ఎస్సి హోదా ఉండదు అంటూ తాజాగా వెలువడించిన సుప్రీంకోర్టు తీర్పును పున:సమీక్షించాలని కేవిపిఎస్ జిల్లా కమిటీ పేర్కొన్నది ఈ మేరకు మంగళవారం కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ మీడియాతో మాట్లాడారు. ఈ తీర్పు పూర్తిగా రాజ్యాంగస్ఫూర్తికి అనుకూలంగా లేదన్నారు ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 మరియు ఆర్టికల్ 25లను నేరుగా ఉల్లంఘిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై కూడా న్యాయ స్థానాల ద్వారా మైనార్టీల పై కక్ష తీర్చుకుంటుందని చెప్పారు ఆర్టికల్ 15 ప్రకారం మతం, కులం ఆధారంగా వివక్ష చూపరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతోంది. అలాగే ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను హామీ ఇస్తుందన్నారు ఈ నేపథ్యంలో, ఒక వ్యక్తి మత మార్పిడి చేసుకున్న కారణంగా అతనికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరిస్తుందన్నారు మత స్వేచ్ఛను ఆధ్యాత్మికం అయితే కులం సామాజిక సమస్య అన్నారు కుల హక్కులతో అనుసంధానం చేయడం సరైన పద్ధతి కాదని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఈ తీర్పుపై పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల హక్కులను కాపాడటం కేంద్ర ప్రభుత్వ బాధ్యతఅన్నారు

**కేంద్రం మౌనం వహించకూడదని**

క్రైస్తవం, ఇస్లాం లేదా బౌద్ధం వంటి మతాలకు మారినప్పటికీ, షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు సామాజికంగా ఎదుర్కొనే కుల వివక్ష పూర్తిగా తగ్గిపోలేదని ఆయన గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కారంచేడు, చుండూరు ఘటనలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, మత మార్పిడి జరిగినా కుల ఆధారిత హింస ఇంకా కొనసాగుతూనే ఉందని తెలిపారు. సుప్రీంకోర్టు ఈ తీర్పు ను పున:సమీ క్షించాలని కేంద్రం రివ్యూ పిటీషన్ వేయాలని కేవిపి ఎస్ కోరింది ఇది దేశంలో ఉన్న కఠిన సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ తీర్పు వల్ల క్రైస్తవం లేదా ఇస్లాం మతాలను అనుసరించే లక్షలాది అణగారిన పౌరులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఎస్సి/ఎస్టి అట్రాసిటీస్ చట్టం కింద లభించే రక్షణలు వారికి అందకపోవడం, వారి భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని చెప్పారు ఇక ఈ సమస్యపై సమగ్ర అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిటీ నివేదిక ఇంకా వెలువడకపోవడంసరికాదన్నారు . ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని, ఇది ఒక పెద్ద స్థాయి కుట్రగా చేస్తుందన్నారు ఈ తీర్పు మత స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ విలువలపై ప్రభావం చూపే అంశంగా మారిందన్నారు అణగారిన వర్గాల హక్కులను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, అవసరమైతే న్యాయపరమైన మార్గాల్లో ఈ తీర్పును సవాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై శిక్షణ

### బీ.ఎల్.ఓల గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై బూత్ లెవెల్ అధికారులకు బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శిక్షణ నిర్వహించారు. అయితే, శిక్షణ కార్యక్రమానికి పలువురు బీ.ఎల్.ఓలు హాజరు కాకపోవడాన్ని గమనించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎంతో కీలకమైన శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరు కావడాన్ని తీవ్రంగా పరిగణించారు. గైర్హాజర్ అయిన బీ.ఎల్.ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బాధ్యులపై తప్పనిసరిగా కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తరహా నిర్లక్ష్యం కారణంగానే ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఎంతో వెనుకబడి ఉందని, బీ.ఎల్.ఓలు శిక్షణకు గైర్హాజరు అయితే మీరేం చేస్తున్నారంటూ సూపర్వైజర్లపై కూడా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకపోతే మూకుమ్మడి సస్పెన్షన్లకు కూడా వెనుకాడేది లేదని బీ.ఎల్.ఓలుగా వ్యవహరిస్తున్న మెప్మా ఆర్.పీలు, అంగన్వాడీ సిబ్బంది, వార్డు ఆఫీసర్లకు స్పష్టమైన హెచ్చరికలు చేశారు. కాగా, బీ.ఎల్.ఓలు నిర్వర్తించవలసిన విధులు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలు, ఎన్యుమరేషన్ ఫారం నింపాల్సిన విధానం, క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు జ్ఞానేశ్వర్, సంతోష్ కుమార్ లు అవగాహన కల్పించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్ల సహకారంతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ రవీంద్ర సాగర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సౌత్, నార్త్ తహసిల్దార్లు శ్రీధర్, విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఊతమందించే పాలిటెక్నిక్ కళాశాలను విద్యార్థిని, విద్యార్థులు, యువత పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి బుధవారం ఆయన నవీపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలు, బోధన, బోధనేతర సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. యువతకు తక్షణ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాలనే తపనతో ఉద్దేశ్యంతో జిల్లాలో విరివిగా పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే విద్యార్థులు తగిన విధంగా ప్రవేశాలు పొందడం లేదని, ఈ కళాశాల గురించి విస్తృత స్థాయిలో అవగాహన పెంపొందించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గడిచిన నాలుగు సంవత్సరాల నుండి పాలిటెక్నిక్ కోర్సులు చేసిన అనేక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని గుర్తు చేశారు. ప్రస్తుతం నవీపేట కళాశాలలో సివిల్, మెకానికల్ విభాగాలు కొనసాగుతున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి రోబోటిక్స్, కంప్యూటర్ సైన్స్ కోర్సులు సైతం అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువత వినియోగించుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి తలెత్తకుండా, ప్రజలకు వారి అవసరాలకు సరిపడా శుద్ధి జలాలు సరఫరా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులను సన్నద్ధం చేశామని అన్నారు. ప్రజలు కూడా సకాలంలో మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు పన్నులు చెల్లిస్తూ సదుపాయాలను మెరుగుపరచేందుకు సహకరించాలని కోరారు. ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నామని, కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయాలపై నిఘా ఉంచాలని సంబంధిత శాఖలకు సూచించామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు వీలుగా లబ్దిదారులకు అవసరమైన తోడ్పాటును అందిస్తున్నామని, ఇసుక, మొరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. నిజామాబాద్, నిర్మల్ జిల్లాలకు కలిపి ఆయిల్ పామ్ ఫాక్టరీని ప్రభుత్వం కేటాయించినందున, అనువైన స్థలం కోసం పరిశీలన జరుపుతున్నామని, ఈ ప్రాంత రైతాంగ ప్రయోజనాల కోసం సాధ్యమైనంత త్వరగా ఫాక్టరీని ఏర్పాటయ్యేలా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ సలహాదారు వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, సందీప్ తదితరులు ఉన్నారు.



# ఈ కార్యదర్శి మాకొద్దు



**విజేత బయ్యారం :** బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణని మార్చి మరో పంచాయతీ కార్యదర్శిని నియమించాలి.వెంకట్రాంపురం గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం4 ఆవాస గ్రామాలు కలవు వెంకట్రాంపురం,జగ్నతండ,చౌకాతండ,సంగ్యతండ ఈ నాలుగు గ్రామాలలో పంచాయతీ గ్రామాలలో కార్యదర్శి తిరగడం లేదు.పంచాయతీ కార్యాలయానికి వచ్చి పోవడం తప్ప ప్రజలకు సంబందించిన సమస్యలు చూడటం లేదు.సమస్యలు చెప్పుకుందామని వెళితే పొంతన లేకుండా మాట్లాడటం,దురుసుగా ప్రవర్తించడం,ఒకటికి నాలుగుసార్లు తిప్పుకోవడం చేస్తున్నాడు.ఇంటి విలువ ధృవపత్రాల కొసం చాలా సార్లు తిప్పుకుంటున్నారు.ఏదైన సమస్య చెప్పుకుందామంటే నాకు తెలువదు సర్పంచ్ ని అడగండి అని బదులు ఇవ్వడం జరుగుతుంది.కనీసం వార్డు సభ్యులు ఎవరో కూడా తనకు తెలియని పరిస్థితి ఏర్పడింది.ఇందిరమ్మ ఇంటి విషయాలలో కూడ అలసత్వం వహిస్తున్నాడు.పెన్షన్ల విషయంలో చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు.పనిచేయని కార్యదర్శి మాకు వద్దు కావున అతనిని మార్చి వేరే కార్యదర్శిని నియమించి మాకు అందుబాటులో ఉండే విధంగా వెసులుబాటు కల్పించాలి అంటూ బుధవారం బయ్యారం ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో బానోతు రాము,భూక్యా హరీరామ్,రామచంద్రపురం మురళి,దేవీశ్వరరావు,బొల్లం సోమక్క,మందనపు రాజు,అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధుల జమా...

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం...



**విజేత మామడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా తొలివిడత డబ్బులు జమ చేయడంతో మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరిరావుల చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి,నల్ల.లింగారెడ్డి,శ్రీనివాస్ గౌడ్, శేఖర్,నర్సారెడ్డి,శ్రీనివాస్ గౌడ్, కొంద్ర అశోక్ మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది.

# పెద్దమ్మ దేవాలయానికి

## విరాళం అందజేసిన పిట్టల ఎల్లేష్



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం లోని పలుగు గడ్డ గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం అభివృద్ధి కొరకు తన వంతు సహాయంగా గ్రామానికి చెందిన గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల ఎల్లేష్ ముదిరాజ్ బుధవారం రోజు గ్రామ పెద్దల,గ్రామ సర్పంచ్ సమక్షంలో రూ.21,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల ఎల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం కు విరాళం అందజేయడం సంతోషంగా ఉందన్నారు.ఆలయ అభివృద్ధికి తన వంతుగా పెద్దమ్మ తల్లి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.నేను సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి ఆలయంకు విరాళం అందజేయడంలోనే ఆనందం సంతృప్తి ఉందని తెలిపారు. శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం అభివృద్ధి కి దాతలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్ర కనకయ్య,ఉప సర్పంచ్ కళ్యాణి రాజ్ కుమార్,గ్రామ పెద్ద మనిషి నర్ర ఇస్తారీ ఉప పెద్ద మనిషి లింగాల రామచంద్రం,గ్రామస్తులు నర్ర ఇస్తారీ,మాజీ సర్పంచ్ రాజేశ్వరి రవి,గువ్వ రమేష్,ఆంజనేయులు, నర్ర రామచంద్రం రిపోర్టర్,నాగపురికనకయ్య,నర్ర కనకయ్య నర్ర రాజు,లింగాల కృష్ణ,కుక్కల ఐలయ్య,నర్ర పెద్ద కనకయ్య,నాగపురి రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర విగ్రహ ప్రతిష్టాపనం

## కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ



**విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బెన మండలం దేవులగూడ గ్రామ సమీపాన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయంలో జరిగిన విగ్రహ మరియు ధ్వజ శిఖర ప్రతిష్టాపన మహోత్సవంలో ఆసిఫాబాద్ జిల్లా వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావు పాల్గొని ఈ పవిత్రమైన ఆధ్యాత్మిక వేడుకలో భాగంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి, కనకదుర్గా దేవి, లక్ష్మీ గణపతి, నవగ్రహాలు మరియు జంట నాగదేవతల ప్రతిష్టాపన కార్యక్రమాలను ఎంతో భక్తిశ్రద్ధలతో పర్యవేక్షించి అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించి దేవాలయ ప్రాముఖ్యతను మరియు భక్తుల పట్ల తనకున్న భక్తిభావాన్ని చాటుకున్నారు. అలాగే దేవాలయ పూజారి ఇగురపు స్వామి,మరియు ఆసిఫాబాద్ అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. వారి వినతి మేరకుఎంపీ గోడం నగేష్ తో మాట్లాడి దేవాలయానికి రోడ్డు మరియు బ్రిడ్జి సౌకర్యం కల్పించే విధంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్రాజు రాంబాబు, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం.. గ్రామస్తుల హర్షం



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలంలోని వంజిరి సీఆర్ నగర్ గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రహదారి పనులకు బుధవారం భూమిపూజ నిర్వహించారు. సర్పంచ్ గౌత్రే లక్ష్మి, ఉపసర్పంచ్ డోంగ్రి భరత్ పాల్గొని పనులను ప్రారంభించారు. వర్షాకాలంలో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు ఈ రోడ్డు ఉపయోగపడుతుందని, పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సెక్రటరీ శ్వేత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు యలమందల జగదీష్.



**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ పరిధిలో లో నివాసముంటున్న నిరుపేద నాయి బ్రాహ్మణ కులస్తుడు వికలాంగుడైన తూముల శ్రీనివాస్. కులవృత్తిలో భాగంగా శ్రీనివాస్ నగర్ పెట్రోల్ బంకు పక్కన చిన్న డబ్బా షాపు పెట్టుకుని కులవృత్తి చేసుకుంటూ తను భార్య ఇద్దరు పిల్లలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత సంవత్సరం కాలము నుండి అనారోగ్యంతోబాధపడుతూ ఇంటికి పరిమితమైననందున కుమారుడు చదువు మానేసుకుని మెడికల్ షాప్ లో పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు.తన తండ్రి మరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటూ న్న విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ తను అందుబాటులో లేకున్నా తన తోటి మిత్రులు జర్నలిస్టువృత్తిలో పనిచేస్తున్న పొన్నెబోయిన పానకాలరావు, వుల్లోజిరమేష్ లద్వారా శ్రీనివాసనగర్ లోని వారి నివాసముంటున్న ఇంటి వద్దకు వెళ్లివారికుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## మూడు చెక్కల పల్లె గ్రామంలో అభివృద్ధి జోరు నూతన కరెంట్ పోల్లు, ఉచిత మీటర్ల పంపిణీ





**విజేత నల్లబెల్లి :** మూడు చెక్కల పల్లె గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతనంగా కరెంట్ పోల్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఇంటికి ఉచితంగా విద్యుత్ మీటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ ఘనంగా ప్రారంభించి, లబ్ధిదారులకు మీటర్లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సౌకర్యాలను మరింత మెరుగుపర్చడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రతి ఇంటికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు బొమ్మిడి శివారెడ్డి, పబ్బోజు నరసింహ చారి, బొమ్మిడి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొని సర్పంచ్‌ను అభినందించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామ అభివృద్ధికి ఇది మరో ముందడుగు అని పేర్కొన్నారు.

## దంతేపల్లిలో బీఆర్ఎస్ సన్నాహక సమావేశం..

బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు చేరిక..



**విజేత. రామయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం దంతేపల్లి గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కీసర స్వామి, చాకలి రాములు, కీర్తి స్వామి, గొల్ల స్వామి, కీసర ఆశయ్యతో పాటు పలువురు కార్యకర్తలు పద్మా దేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరికి పద్మా దేవేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి ఆత్మీయంగా ఆహ్వానించారు. వారికి భవిష్యత్తులో పార్టీ తరఫున పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఏ సమస్య వచ్చినా,ఎప్పుడు ఫోన్ చేసినా తాను అందుబాటులో ఉంటానని, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని ధైర్యం చెప్పారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలపరచడం ద్వారా విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, గ్రామ అధ్యక్షుడు సంతోష్, సిద్దయ్య, నాగేశ్వరరావు,నవీన్, సాయిలు, మాల సాయిలు,మస్కూరి సాయిలు,నక్కుర్తి స్వామి, గొల్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సురేష్, దేవేందర్,పర్వతాపూర్ మాజీ సర్పంచ్ స్వామి, కిషన్ తండా మాజీ సర్పంచ్ సుభాష్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణపై అవగాహన



**విజేత నారాయణపేట జిల్లా/కోటకొండ :** మార్చి 22 ప్రపంచ నీటి దినోత్సవం ను పురస్కరించుకుని మార్చి 24 న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా భూగర్భ జల శాఖ సహకారంతో విజన్ సంస్థ ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈ వెంకట్రాములు గౌడ్ ఉప సర్పంచ్ చెన్నప్ప యాదవ్,భూగర్భ నీటి వనరుల విభాగ అధికారి వోర్సా రవి , అసిస్టెంట్ హైడ్రోజియాలజిస్ట్ నరేష్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ం. సునీత పాల్గొని ప్రసంగించారు. నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలనీ, నీటి వినియోగం పై సరైన అవగాహన కల్గి ఉండాలని నీటినీ కాపాడే వివిధ పద్ధతులు గూర్చి,మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గూర్చి వివరించారు. కార్యక్రమం లో విజన్ సంస్థ జిల్లా సమన్వయకర్త సి రవికుమార్, పాఠశాల యాజమాన్యం తో పాటు విద్యార్థులు సదస్సును ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పాఠశాలలో నీరు మరియు లింగ సమానత్వం అనే అంశంపై నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానంతో పాటు కార్యక్రమం లో పాల్గొన్న వివిధ అధికారులకు, రైతులకు సన్మానం, మెమెంటోలతో సత్కారం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సుదీర్ఘ సమీక్ష





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధనకు కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై కలెక్టర్ ఎంపీడీఓలు, హౌసింగ్ ఏ.ఈలతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటివరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న ఆయా మండలాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు పురోగతి సాధించడం లేదని నిలదీశారు. నెల రోజుల తర్వాత మళ్లీ తాను సమీక్ష చేస్తానని, తప్పనిసరిగా పురోగతి కనిపించాలని సూచించారు. మంజూరీలు పొందిన లబ్ధిదారులు అందరూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలన్నారు. పనులు చేపట్టేందుకు సంసిద్ధంగా లేని వారి పేర్లను లబ్ధిదారుల జాబితా నుంచి రద్దు చేసి, అర్హులైన కొత్త వారికి కేటాయించాలని అన్నారు. ఇళ్ల నిర్మాణాలకు ఆటంకాలు తలెత్తకుండా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారికి ఐకేపీ, మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేశామని కలెక్టర్ గుర్తు చేశారు. అయినా కూడా నిర్మాణాలను చేపట్టకపోవడం ఏమిటని ప్రశ్నించారు. నిర్ణీత గడువు దాటినా నిర్మాణాలు ప్రారంభించని లబ్దిదారుల పేర్లను సైతం రద్దు చేసి, కొత్త వారికి కేటాయించాలని ఆదేశించారు. తదుపరి సమీక్ష నాటికి ఏ ఒక్క ఇల్లు కూడా నాట్ గ్రౌండింగ్ జాబితాలో ఉండకూడదని, లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు. బేస్ మెంట్ లెవెల్ దాటిన ఇళ్లు అన్నీ నెల రోజుల్లో రూఫ్ లెవెల్ వరకు చేరుకునేలా చూడాలన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎవరైనా అవినీతికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, హౌసింగ్ ఇంచార్జి పీ.డీ గంగాధర్, ఈ.ఈ నివర్తి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, హౌసింగ్ ఏ.ఈ లు పాల్గొన్నారు.

## వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం





**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ధర్మపూర్ గ్రామంలోని శ్రీలలిత కోటి పార్థివ లింగ దేవస్థానం 15వ వార్షికోత్సవంలో భాగంగా ఆలయ వ్యవస్థాపకుడు ఎస్ కె పాటిల్ ఆధ్వర్యంలో బుధవారం 1116 మంది సహస్ర దంపతులచే వేదమంత్రాలతో గణపతి పూజ,మంగళగౌరీ పూజ చేసి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ ప్రక్రియ గావించి మాంగళ్య కృతువు నిర్వహించారు. అంతకుముందు పార్థివలింగానికి అర్చకుల వేదమంత్రాలతో అభిషేకం, బిల్వార్చన, రుద్రాభిషేకం చేసి గణపతి హోమం నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, హైదరాబాద్ ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు తరలివచ్చి కళ్యాణ మహోత్సవం, పూజా కార్యక్రమాలను వీక్షించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నియోజకవర్గం ఏర్పాటు చేయాలని కలిసి పోరాడుదాం పూర్వ వైభవం సాధిద్దాం నియోజవర్గం సాధన సమితి



**విజేత.రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట నియోజకవర్గాన్ని సాధించి పూర్వవైభవం తీసుకొస్తామని నియోజకవర్గ సాధన సమితి సభ్యులు తెలిపారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో రామాయంపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలని తహసిల్దార్ రజని కుమార్ కి వినతి పత్రం సమర్పించారు. 1956లో నియోజకవర్గం గా ఉన్న రామాయంపేట 2008 నిర్వహించిన డీలిమిటేషన్లో నియోజకవర్గం కోల్పోయి ఎంతో వెనుకబడిపోయిందని, రాష్ట్రానికి టంగుటూరి అంజయ్య లాంటి ముఖ్యమంత్రిని అందించిన ఘనత రామాయంపేటకు దక్కుతుందని అలాంటి నియోజకవర్గాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. పార్టీలకతీతంగా అఖిలపక్షంగా ఏర్పడి పోరాటం చేసి నియోజకవర్గాన్ని సాధించుకుంటామని తెలిపారు. నియోజకవర్గ సాధన కోసం పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉద్యమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సాధన సమితి సభ్యులు రాగి రాములు, చౌదరి సుప్రభాత్ రావు, టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర నాయకులు డిజి శ్రీనివాస్ శర్మ,అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి, లక్ష్మాపూర్ సర్పంచ్ నవీన్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాతూరి రాజు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు గంగారం, సాధన సమితి సభ్యులు వెలుముల సిద్ధరాములు, నిజాంపేట మండలం కు చెందిన ఆకుల రమేష్, తదితరులు పాల్గొన్నారు

## రిలయన్స్ జియో పెట్రోల్ పంప్ పై చర్యలు తీసుకోవాలి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్





**విజేత ,సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** సదాశివపేట మండల పరిధిలోని నంది కంది గ్రామం పరిధిలో ఉన్న రిలయన్స్ జియో పెట్రోల్ పంపు యజమాన్యం ప్రజలకు పెట్రోల్ వెయ్యకుండా మొత్తం అడ్డంగా టైలర్ అడ్డంపెట్టి పంపులు బంద్ చేసుకొని సర్వర్ డౌన్ ఉంది ముంబై హెడ్ ఆఫీస్ నుంచి లాక్ అయిపోయినాయి అని చెప్పి వాహనదారులకు పెట్రోల్ వెయ్యకుండా ఇబ్బందులకు గురిచేయడానికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ ప్రశ్నించి సదాశిపేట తహసిల్దార్ గారికి ఫోన్లో సమాచారం అందించగా ఆయన స్పందించి డిప్యూటీ ఎమ్మార్వో ఆర్ఐ గార్లను పంపియడంతో యజమాన్యం దిగివచ్చి లాక్ ఓపెన్ వాహనదారులకు పెట్రోల్ బయో పోయడం జరిగింది ఈ విధంగా కావాలని కృత్రిమ కొరతను సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ ను పెంచే విధంగా రేట్లు ఎక్కువ అమ్ముకోవాలని ఆలోచనతో పెట్రోల్ బంక్ యజమాన్యాలు ఈ విధానాలకు పాల్పడుతున్నాయని వీటి లైసెన్స్ రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

## ఆస్తిపన్ను బకాయిలపై స్పెషల్ డ్రైవ్....



**విజేత భీమవరం :** భీమవరం మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రారెడ్డి పట్టణ పరిధిలోని ఆస్తిపన్ను బకాయిలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిఉన్నారు.ఈ సందర్భంగా వారు కలెక్షన్ సిబ్బందికి మొండి బకాయిల వసూళ్ల విషయములో తీసుకోవలసిన చర్యలు అనగా కుళాయిల నిలుపుదల, ట్రేడ్ లైసెన్స్ ల రద్దు ఇతర సర్వీసుల నిలుపు దల కొరకు చట్టప్రకారం చర్యలు తీసుకొనుటకు తగు ఆదేశాలు జారీ చేసియున్నారు.ఈ సందర్భంగా వారు పన్ను చెల్లింపు దారులకు ప్రభుత్వం వారు కల్పించిన వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకొని సకాలములో పన్నులు చెల్లించ వలసినదిగా విజ్ఞప్తి చేసియున్నారు.

## చేగొండపల్లిలో ఓణీల వేడుకలో పాల్గొన్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్

కూటమి నాయకులతో కలిసి చిన్నారికి ఆశీర్వాదాలు



**విజేత పోలవరం :** చేగొండపల్లి గ్రామంలో కొక్కెర వారి కుటుంబ ఆహ్వానం మేరకు నిర్వహించిన ఓణీల ఫంక్షన్ కార్యక్రమం ఘనంగా జరిగింది.కొక్కెర కిరణ్ కుమార్ కుమార్తె ఓణీల వేడుకలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి ఆమె పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.జనసేన పార్టీ మండల అధ్యక్షులు గునపర్తి వీర వెంకట సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల సాయి కృష్ణమూర్తి, ఏ ఎం సి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మామిడిపల్లి. స్వాతి, మండల కార్యదర్శిలు కోటం. లక్ష్మణరావు, నరసారావు. నాగేంద్ర, కొక్కెర. సత్యనారాయణ, మామిడిపల్లి. ప్రసాద్, మీడియం. కన్నప్ప రాజు,సహా పలువురు నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను సందడి చేశారు. ఆహ్వానితులకు సత్కారం చేసి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

## మావుళ్ళమ్మ వారి హుండీ లెక్కింపు....



**విజేత భీమవరం :** పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలోని ప్రముఖ ఇలవేల్పు ఆరాధ్యదైవంమావుళ్లమ్మ అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ బుద్ద మహాలక్ష్మి నగేష్ ఆధ్వర్యంలో హుండీలు తెరచి లెక్కించారు. 26 రోజుల కాలానికి హుండీల ద్వారా రూ 25,63,619/- ఇరవై ఐదు లక్షల అరువది మూడు వేలు ఆరు వందల పందోమ్మిది రూపాయలు లభించగా బంగారం 30 గ్రాములు 200మిల్లీ గ్రాములు,వెండీ 55 గ్రాములు అమ్మ వారికి హుండీల ద్వారా భక్తులు సమర్పించుకున్నారు. కాకినాడ పట్టణంఎమ్మెస్ ఎన్ చారిటీస్ అసిస్టెంట్ కమిషనర్ చాగంటి సురేష్ నాయుడు పర్యవేక్షణలో జరిపిన ఈ లెక్కింపులో ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ,, ఆలయ చైర్మన్ బొండాడ నాగ భూషణం, ధర్మ కర్తలు,రామాయణం శ్రీనివాస్,ఉదీశి మీనాక్షి,జి రమణ,మిర్తిపాటి గుణే శ్వరరావు,అతికెల ఆంజనేయ ప్రసాద్, మల్లువలస లక్ష్మి నిర్మల మత్యపురి గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి రఘునాథ్, కలిగొట్ల గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వ హణాధికారి మంతెన రామరాజు మరియు కరూర్ వైశ్య బ్యాంకు సిబ్బంది,పోలీస్ సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణదికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియ చేసారు.

## దేవరకొండ న్యాయవాదుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**విజేత,. దేవరకొండ :** దేవరకొండ న్యాయవాదుల అసోసియేషన్ 2026-2027నూతన కమిటీ న్యాయవాదులు అందరూ కలసి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు అధ్యక్షునిగా సన్నాయిల ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా వనం జగదీశ్వర్, కోశాధికారి ఈడం రవికుమార్, ఉపాధ్యక్షులుగా ఏ ల్, కె దుర్గ, వి,శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు చిలువేరు పుష్పలత, ఎం యాదయ్య, కల్చరల్ కార్యదర్శి శంకర్, మరియు ఇతర సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవనైనది ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, లోహిత్ రెడ్డి, శౌకత్ అలీ, ఇంద్రవరప్రసాద్, ముస్తాక్ అహ్మద్, మరియు ఎలక్షన్ అధికారి రియాజుద్దీన్ పాల్గొని నూతన కమిటీ అభివృద్ధి కొరకు పనిచేయాలని కోరుతూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

విజేత



# మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంకుల లావాదేవీలు





**విజేత ,సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** ఆర్థిక పరిస్థితిపై మంగళవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయములో పర్సన్ ఇన్‌చార్జ్ ఛైర్పర్సన్ /జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బ్యాంకు ప్రస్తుత ఆర్థిక స్థితిగతులు, ఆదాయం-ఖర్చుల సమతుల్యత, రుణాల మంజూరు, వసూళ్ల పురోగతి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేయడానికి సమన్వయంతో పనిచేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే, రైతులకు ,ఖాతా దారులకు సులభమైన, నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులతో మహాజన సభ 2026-27 బడ్జెట్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి డీసీసీబీ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ / జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరై అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఖర్చుల వివరాలను సమీక్షించి, ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.75,24,60,000 బడ్జెట్ అంచనాను సిద్ధం చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్‌ను పాలకవర్గం ఆమోదించింది. బ్యాంకు ప్రస్తుత ఆర్థిక స్థితిగతులు, ఆదాయం-ఖర్చుల సమతుల్యత, డిపాజిట్ల వృద్ధి, రుణాల మంజూరు, లోన్ రికవరీలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా పిఎసిఎస్ సంఘాల ద్వారా రుణాల వసూళ్లు, దీర్ఘకాలిక , లాంగ్ స్టాండింగ్ రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.అలాగే 28-02-2026 నాటికి పరిపాలన నివేదిక , ఆర్థిక పట్టికలను సమీక్షించి, మహాజన సభకు సమర్పించారు .సభ అజెండాలో గత సమావేశాల , తీర్మానాల ధృవీకరణ, వాటిపై తీసుకున్న చర్యల సమీక్ష, తాజా పరిపాలన నివేదిక ఆమోదం వంటి అంశాలను చేర్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వల్పకాలిక ,దీర్ఘకాలిక రుణాల అందించడంలో పురోగతి ఉన్నప్పటికీ, పెండింగ్ రుణాల రికవరీపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. రైతులకు విస్తృతంగా రుణాలు అందించడమే కాకుండా, వ్యవసాయ యంత్రీకరణను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచాలని సూచించారు. వ్యవసాయ రుణాలు, వ్యవసాయేతర రుణాలు, రూరల్ హౌసింగ్, రైతు నేస్తం పథకాల్లో ఇచ్చిన రుణాల వసూళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకు ఆర్థిక స్థిరత్వం కోసం ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాద బీమా పరిమితిని రూ.1 లక్ష నుండి రూ.2 లక్షలకు పెంచేందుకు పాలకవర్గం ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మొత్తం 105 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉండగా, అందులో 83 సంఘాలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుతో అనుబంధంగా పనిచేస్తున్నాయి. నాబార్డు సహకారంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో 38 ఏటీఎంలు , 3 మొబైల్ ఏటీఎం వాహనాలు ఏర్పాటు చేసి ఖాతాదారులకు సేవలు అందిస్తున్నారు.అదేవిధంగా గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం వంటి యూపీఐ సేవలు ఖాతాదారులకు అందుబాటులో ఉన్నాయని, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్నామని,ఆర్థికంగా బ్యాంకు గణనీయమైన పురోగతి సాధించినట్లు సమావేశంలో కార్యవర్గ సభ్యులకు ఉమ్మడి మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సీఈఓ సురేష్ వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో డిపాజిట్లు సుమారు 11.54 శాతం వృద్ధి సాధించగా, రుణాల పంపిణీ , లాభాల్లో కూడా పెరుగుదల నమోదైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ జనరల్ మేనేజర్ కృష్ణ చైతన్య.టీజీసిఏబి సురేఖ, డిసిఓ కిరణ్ కుమార్, పాలకవర్గం సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గృహావసర గ్యాస్ సిలిండర్ వాణిజ్య అవసరాలకు మరలించినట్లుగా రుజువు అయితే అట్టి వారిపై కఠినమైన చర్యలు....



**విజేత భీమవరం :** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.... జిల్లాలోని యావన్మంది ప్రజా నీకానికి తెలియజేయునది ఏమనగా జిల్లాలో ప్రస్తుత వంట గ్యాస్ సిలిండర్లు, పెట్రోలు మరియు డీజిల్ సరఫరాలో ఎలాంటి కొరత లేదు. ఈ విషయంలో వస్తున్న వ్యతిరేక ప్రచారాలు పూర్తిగా అవాస్తవం. ఈరోజు జాయింట్ కలెక్టర్ జిల్లాలోని అందరూ రెవెన్యూ డివిజనల్ అధికారులకు, తహశీల్దార్లకు, పౌర సరఫరాల సిబ్బందికి, ఆయిల్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్యాస్ సిలిండర్లు, పెట్రోలు మరియు డీజిల్ ప్రస్తుతం ఉన్న నిల్వలపై సమీక్ష నిర్వహించి ఈ దిగువ తెలిపిన జాగ్రత్తలు పాటించవలసినదిగా సూచించారు.గ్యాస్ సిలిండర్ల సరఫరాజిల్లాలో గ్యాస్ సిలిం డర్లు, పెట్రోలు మరియుడీజిల్ అవసరాలకు సరిపడానిల్వలు ఉన్నాయి.కావున ఎవ్వరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు.ప్రస్తుతం గృహావసరాలకి అవసరం అయ్యే గ్యాస్ సిలిండర్లను వినియోగదారులు బుక్ చేసుకున్న 4 రోజులలో డెలి వరీచేయుటజరుగుతుంది.గృహావసర గ్యాస్ సిలిండర్ల కొరత రాకూడదనే ఉద్దేశ్యంతో ప్రతి బుకింగ్ కి 25 రోజుల కనీస గడువు నిర్దేశించుట జరిగినది. కనుక గ్యాస్ వినియోగదారులు 25 రోజుల తరువాత మాత్రమే తదుపరి సిలిండర్ ని బుక్ చేసు కోవాలి.గృహావసర గ్యాస్ సిలిండర్ ను ఎట్టిపరిస్థితిలో వాణిజ్య అవసరాలకు మరలించరాదు. ఒకవేళ ఎవరైనా గృహావసర గ్యాస్ సిలిండర్ ను వాణిజ్య అవసరాలకు మరలించి నట్లుగా రుజువు అయితే అట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాడమే కాకుండా వారి గృహావసర గ్యాస్ కనెక్షన్ ని కూడా రద్దు చేయుట జరుగుతుంది.అత్యవసర సర్వీసులు అయిన మధ్యాన్న భోజన పథకం స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ హాస్టళ్ళు, ఆసుపత్రులకు అవసరం మేరకు మాత్రమే గృహావసర గ్యాస్ సిలిండర్లను బుక్చేసుకోవాలి.పెట్రోలు మరియుడీజిల్సరఫరాజిల్లాలో మొత్తం 168 పెట్రోలు బంకులలో అవసరానికి సరిపడా పెట్రోలు మరియు డీజిల్ నిల్వలు ఉన్నవి. ఈ విషయంలో వస్తున్న వదంతులను నమ్మవద్దు.ప్రజలందరూ వారి రోజువారీ అవసరాలకు మాత్రమే పెట్రోలు మరియు డీజిల్ ని తమ వాహనంలో నింపుకోవాలని, అనవసర భయాలకు లోనై పెట్రోలు మరియు డీజిల్ ని తమ అవసరాలకు మించి పెద్ద డబ్బాలు / డ్రమ్ములు / బాటిల్స్ లో నింపుకోవాల్సిన అవసరం లేదు.పెట్రోలు బంకు లలోఎట్టిపరిస్థితిలోనూపెట్రోలు పెద్ద డబ్బాలు డ్రమ్ములు /బాటిల్స్‌నింపుటకుఅనుమతించరాదు. అక్వా అవసరాల మేరకు మాత్రమే డీజిల్ ని సరఫరా చేసేందుకు అట్టి అక్వా రైతుల యొక్క అక్వా లైసెన్సు (ఏపీఎస్ ఏడిఏ) చూపించి డీజిల్ పొంద వచ్చును.అలాగే గ్రామాలలో పెట్రోలు లూజు గా బాటిల్స్ లో పెట్టి అమ్మకుండా క్షేత్ర స్థాయి సిబ్బంది నిరంతరం తనిఖీలు చేయవలసినదిగా ఆదేశించినారు. ప్రతి పెట్రోలు బంకులోనూ కనీసం 3 రోజులకు సరిపడా పెట్రోలు మరియు డీజిల్ నిల్వలు ఉండాలని, ఈ విషయంలో ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ లను ఆదేశించారు. అలాగే బంక్ డీలర్లు పెట్టిన ఇండెంట్ లను ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లు వెంటనే ఆమోదించి పెట్రోలు మరియు డీజిల్ వారికి పంప వలేనని ఆదేశించారు.కావున జిల్లాలోని యావన్మంది ప్రజానీకం గ్యాస్ సిలిండర్లు, పెట్రోలు మరియు డీజిల్ అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయి. కావున ఎవ్వరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేయడమైనది. ఈ విషయంలో ఏదైనా ఇబ్బందులు /ఫిర్యాదులు ఉంటే పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ ఆఫీసు లో ఏర్పాటు చేసిన టోల్ నెంబర్ 81216 76653 కి ప్రతిరోజూఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల కాల్ చేయవచ్చని తెలియజేయడమైనది.

# టిడిపితోనే తెలుగుజాతి ఆత్మగౌరవం తోట సీతా రామలక్ష్మి....

**విజేత,భీమవరం :** భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక పట్టణ 2,11,12,22,25 వార్డులలో నూతనంగా నిర్మించిన టిడిపి జెండా స్థూపాలను ప్రారంభించి టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి 43 వసంతాలు పూర్తిచేసుకుని 44వ సంవత్సరంలో అడిగేడుతున్న సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ వార్డులలో ఆవిర్భావ దినోత్సవ జెండా పండుగ వేడుక ఘనంగా నిర్వహించుకుంటున్నామని ప్రతి చోటా టిడిపి జెండా ఎగరాలని తెలిపారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ప్రాంతీయ తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలలలోనే అధికారంలోకి తీసుకువచ్చి అనేక సంస్కరణలతో ప్రజలల రాజకీయ చైతన్యం తెచ్చారని ప్రతి గ్రామంలోనూ వార్డులలోనూ టిడిపి జెండా స్థూపాల వద్ద టీడీపీ జెండా పండుగ నిర్వహించడం సంతోషకరమన్నారు. ఎఏంసి చైర్పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కోరారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వెండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం రూపొందించిన తెలుగుదేశంపార్టీ దేశ రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహిస్తుందని ప్రతీ కార్యకర్త నిబద్ధతతో పనిచేస్తేనే అంతిమ ఫలితాలు పొందగలమన్నారు. కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ 1982వ సంవత్సరంలో అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంపార్టీ వల్ల తెలుగు రాష్ట్రాల అభివృద్ధిపథంలో నడుస్తున్నాయని తెలిపారు. భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మద్దుల రాము చల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ మార్చి 29 తేదీన తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భీమవరం పట్టణంలోని 39 వార్డులలో జండా స్థూపాల వద్ద టీడీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నామని అందులో భాగంగా ఈరోజు 2,11,12,22,25 వార్డులలో నూతన జెండా స్థూపాలను ప్రారంభించి టిడిపి జెండా ఆవిష్కరించమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మేరగాని నారాయణమ్మ ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకురి రామలింగరాజు వివిధ కార్పొరేషన్స్ డైరెక్టర్లు చెరుకుపల్లి సంతోష్ కుమార్ ఎండి షబీనా తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొలగాని రమేష్ ఉపాధ్యక్షుడు చెరుకు తిరుపతిరావు మాజీ కౌన్సిలర్లు



కందికట్ల జోషి గొంతెన వెంకటరమణ శ్రీనివాస్ ఎండి నౌషాద్ చల్లబోయిన సుబ్బారావు విజ్జురోతు రాఘవలు మైలబత్తుల ఐజాక్ బాబు టిడిపి నాయకులు పాల శ్రీరామదాసు కొండ్రు శ్రీనివాస్ చింతాడ శ్రీనివాస ప్రసన్న కుమార్ బాతు నరేష్ సరేల్ల యేసు చిక్కాల సురేష్ మాత సురేష్ బాబు బండి రాజేష్ అబ్రహం గుల్లంకి శ్రీలక్ష్మి లంకి చిన్ని జిన్నల రాంబాబు పోతుల బాబురావు రామకృష్ణ అయ్యర్ పడమట నరసింహమూర్తి గునుపుటి తిరుపాల్ మల్లువలస రాము పాల రామకృష్ణ నక్క గోవింద్ యలమంచిలి శ్రీనివాస్ ఎండి ఫిరోజ్ గంధం రాధాకుమారి షేక్ రజియా బేగం మల్లువలస రాము నల్లం గంగాధర్ దేవాలయాల ధర్మకర్తలు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు వార్డు కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూధర్మం వెల్లివిరిసింది

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**విజేత,( తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** తాడేపల్లిగూడెం గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో ప్రజలం దరూ పాల్గొనడంతో హిందూధర్మం వెల్లివిరిసిందని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. బలుసులమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన జాతర ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెం చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో జాతర జరిగిందని, ప్రజలందరూ జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందార ని అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, దేశ విదేశాల నుంచి అమ్మవారి భక్తులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారన్నారు. అన్ని ప్రాంతాల్లో, ప్రతి వీధిలో జాతర సంరంభం కనిపించిందని, ప్రధాన రహదారులు జనంతో కిక్కిరిసిపోయాయని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో, విదేశాల్లో ఉన్న ఆడపడుచులను పుట్టింటికి పిలిచి, వారిని పసుపు, కుంకుమ, చీర సారె లతో సత్కరించి, అమ్మవారి దర్శనం చేయించి,అమ్మ ఆశీస్సులు వారు పొందే విధంగా, ప్రతి కుటుంబం ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందంతో ఈ జాతరలో పాల్గొనటం ఆధ్యాత్మిక చైతన్యానికి నిదర్శనమన్నారు. పది రోజుల జాతరలో ఆడపడుచులతో కలశ పూజ, అఖండ దీపారాధన, వివిధ యజ్ఞ యాగాలు నిర్వహించి జాతరను దిగ్విజయం చేశారని చెప్పారు.ఇంతటి మహా యజ్ఞాన్ని నిర్వహించే అవకాశం అమ్మవారు తనకు ఇవ్వటం పూర్వజన్మ పుణ్యఫలంగా భావిస్తున్నానన్నారు. జాతర నిర్వహణకు అహర్నిశలు కృషిచేసిన జనసేన, తెలుగుదేశం,బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలకు, పుర ప్రముఖులకు, దేశ



విదేశాల నుంచి సహకరించిన భక్తులకు, ఆలయ నిర్వహకులకు,పోలీసు సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జాతరకు సంబంధించి విరాళాల సేకరణ,ఖర్చులు ఎంతో పారదర్శకంగా నిర్వహించామన్నారు. విరాళం ఇచ్చిన ప్రతి వ్యక్తికి, ప్రతి సంస్థకు రసీదు ఇచ్చి ఆర్థిక క్రమశిక్షణ పాటించామన్నారు. పట్టణంలో ప్రముఖ బంగారు నగల వ్యాపారి సింహపురి జువెలర్స్ యజమాని తట్టవర్తి మహేష్ కు విరాళాల సొమ్ము నిర్వహణ అప్పగించామన్నా రు. ఈ విషయంలో ఎటువంటి వివాదాలకు, అనుమానాలకు తావు లేకుండా నిజాయితీగా వ్యవహరించామన్నారు. భారీగా ప్రజలు హాజరైన ఈ మహా ఉత్సవంలో ఎటువంటి అపశృతులు లేకుండా అంకితభావంతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్కరించారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను కూడా ఐకమత్యంతో నిర్వహిద్దామని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలో, నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో, ఎవరికి వారు వినాయక ఉత్సవాలు నిర్వహించకుండా, అందరూ కలిసి ఒకే చోట నిర్వహిస్తే బాగుంటుందని అన్నారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం బీజేపీ ఇన్చార్జ్ ఈత కోట తాతాజీ, జనసేన పార్టీ యువ నాయకులు బొలిశెట్టి రాజేష్, తోట రాజా, వర్తనపల్లి కాశి, మైలవరపు గోపాలకృష్ణ, మద్దాల మణికుమార్,, పుల్ల బాబి, కాళ్ల గోపికృష్ణ, చాపల రమేష్, బేతి నగిరి, పసుమర్తి రామ్ లక్ష్మణ్, నల్లగంచి రాంబాబు,కూటమి నాయకులు, ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు.

# క్రీడా కేంద్రంగా ఉన్నత పాఠశాల

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానాన్ని అన్ని రకాల క్రీడలకు కేంద్రంగా అభి వృద్ధి చేస్తున్నామని, త్వరలోనే పనులు పూర్తిచేసి అందుబాటు లోకి తీసుకొని వస్తామని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ చెప్పారు. ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వివిధ రకాల క్రీడల శిక్షణ కోసం అవసరమైన సామాగ్రిని ఏర్పాటు చేశామన్నారు. పేద విద్యార్థులకు క్రీడలలో శిక్షణ పొందటానికి అవకాశం ఉంటుందని, క్రీడా కారులుగా రాణిస్తే ఉద్యోగాలలో కూడా అవకాశం ఉంటుందన్నారు. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి, పట్టణంలో, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో, దేశ విదేశాల్లో ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. వారందరి సహకారంతో ఈ పాఠశాలను రాష్ట్రస్థాయి లో ఒక నమూనా పాఠశాల గా అభివృద్ధి చేయాల నేది తమ సంకల్పమన్నారు. దశాబ్దాల క్రితం తేతలి రాజేశ్వరరావు సహకారంతో పాఠశాలను నిర్మించారని, కొన్ని సంవత్సరాలుగా పాఠశాల క్రీడామైదానం వర్షపు నీటితో మునిగిపోయి, బురద నీటితో దుర్గంధం వెదజల్లుతూ ఉండేదని, ఆ పరిస్థితి నుంచి నేడు సకల సౌకర్యాలతో పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. పాఠశాలలో సీసీ కెమెరాలు,విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం రక్షిత మంచి నీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు.ఎన్.వి సత్యనారాయణ మిత్ర బృందం, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు,పూర్వ విద్యార్థు లు తన వద్ద పాఠశాల అభివృద్ధి గురించి ప్రతిపాదన లు చేశారన్నారు.తాను కూడా ఈ పాఠశాలలోనే చదివానని, పాఠశాల రుణం తీర్చుకోవాలనే లక్ష్యంతో అభివృద్ధి చేస్తున్నామ ని అన్నారు. పోలీసు శిక్షణకు అవసరమయ్యే క్రీడాంశాలను ఇక్కడ ఏర్పాటుచేసి, రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా పాఠశాలను ఆధునిక వసతుల తో అభివృద్ధి చేస్తున్నామన్నా రు. పాఠశాల అభివృద్ధి నివేదికను, పట్టణంలో నిర్మిస్తున్న ఈతకొలను, స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఇండోర్ స్టేడియం తదితర అభివృద్ధి పనుల నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకువెళ్లి, మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. పాఠశాల ఆవరణలోనే ఉన్న జూనియర్ కళాశాల కోసం మరోచోట భవనాన్ని నిర్మించి, పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రైవేటు కళాశాలల్లో లక్షల రూపాయల ఫీజు చెల్లించ లేని విద్యార్థులకు కోసం జూనియర్ కళాశాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కళాశాల కోసం ప్రయత్నిస్తామన్నారు. నిజా యితీగా పనిచేసే వారికి ప్రజల సహకారం ఎప్పుడూ ఉంటుంద న్నారు. కార్యక్రమంలో ఎన్ వి సత్యనారాయణ, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, చాపల రమేష్, అడ్డగర్ల సురేష్, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, జిల్లా పరిషత్ హై స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# మహిళల స్వావలంబన దిశగా మరో అడుగు

సబ్సిడీపై కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**విజేత జీలుగుమిల్లి :** గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే ముఖ్య కార్యక్రమంగా హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సబ్సిడీపై కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా బలపడితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సబ్సిడీపై అందిస్తున్న కుట్టుమిషన్లు మహిళలకు స్థిరమైన ఆదాయ వనరుగా మారతాయని, చిన్న స్థాయి వ్యాపారాలకు దారి తీస్తాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి ద్వారా స్వతంత్రంగా నిలబడేలా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. హోప్ మినిస్ట్రీస్ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కొనియాడారు. ముఖ్యంగా సంస్థ నిర్వాహకులు గడ్డం శ్యామ్యూల్ జాషువా చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మార్పుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, గ్రామ అధ్యక్షుడు బండారు అనిల్, టీడీపీ అధ్యక్షుడు పానుగంటి శ్రీను, కూటమి నాయకులు గూడపాటి అరుణ్, గూడెల్లి లక్ష్మీనారాయణ, బండారు సత్యనారాయణ, మడకం మల్లేష్, నాలి శ్రీనివాస్, కోలా మధు, పేరం శ్రీనివాస్, పెరబోయిన నాగరాజు, బండారు ధనయ్య, వంగూరి గణేష్, నారగాని నరేంద్రతో పాటు హోప్ మినిస్ట్రీస్ ప్రతినిధులు జోసెఫ్ మరియు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులైన మహిళలు తమకు ఉపాధి అవకాశాలు కల్పించినందుకు ఎమ్మెల్యేకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కుట్టుమిషన్లతో స్వయం ఉపాధి ప్రారంభించి కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకుంటామని వారు తెలిపారు.

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడ ముగ్గురికి జైలు శిక్ష

16 మందికి భారీ జరిమానా



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 19 మందిని అరెస్ట్ చేసినట్టు ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ పి.ప్రసాద్ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం బుధవారం వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయిద్దీన్ ముందు హాజరుపరచగా 16 మందికి ఒకరికి రూ.10 వేల చొప్పున 1,60,000/-జరిమనా, నాగులవారి పండరి, కోటగిరి నరసింహ, తీలా విజయ్ కుమార్ అనే ముగ్గురికి వారం రోజుల జైలు శిక్ష విధించినట్టు ఆయన పేర్కొన్నారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

## పోలీస్ కమీషనర్ వెల్లడి



**విజేత నిజామాబాద్ ప్రతినిధి :** సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని సీపీ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురవుతూ, ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకోవడం వల్ల అనవసర రద్దీ, అంతరాయం ఏర్పడుతున్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా కూడా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చేపడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో కల్యాన గోడ పత్రికలు ఆవిష్కరణ

## గోటి తలంబ్రాల్లో రామకోటి రామరాజు కృషి అమోఘం

## గజ్వేల్ ఏసీపీ నర్సింలు




**విజేత గజ్వేల్:** భద్రాచల దేవస్థానంలో అంగరంగ వైభవంగా ఈనెల 27జరిగే సీతారాముల కల్యానంకు సంబందించిన గోడ పత్రికలు కరపత్రాలను శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నాడు గజ్వేల్ ఏసీపీ నర్సింలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలంలో కన్నుల పండుగగా జరిగే సీతారాముల కల్యానంలో ప్రతి ఒక్కరు తిలకించాలన్నారు. సీతారాముల కల్యానానికి ప్రతి ఒక్కరిచే గోటి తలంబ్రాలు ఓలిపించి భద్రాచలం అందించడంలో రామకోటి రామరాజు చూపించిన కృషి పట్టుదల అమోఘం అన్నారు. నిర్వరామంగా రాముని సేవలో ఉండడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు. భద్రాచలం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో రామకోటికి చోటు కల్పించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గంలో నడవాలన్నారు. అప్పుడే లోకంలో శాంతి నెలకొంటుందన్నారు.

# టీజీ సెట్ 2025 ఫలితాల్లో రిజర్వేషన్ కోటా సవరణకు డిమాండ్

## బీసీ విద్యార్థి జేఏసీ




**విజేత, హైదరాబాద్ బ్యూరో:** టీజీ సెట్ 2025 ఫలితాల్లో రిజర్వేషన్ కోటాను సవరించాలని కోరుతూ బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ టీజీ సెట్ మెంబర్ సెక్రటరీ శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ, టీజీ సెట్ 2025 ఫలితాలు రాజ్యాంగ రిజర్వేషన్ల స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. వెంటనే ఈ ఫలితాలను సవరించి తిరిగి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలులో చట్టపరమైన నిబంధనలను పాటించలేదని ఆరోపించారు. ఒక కోర్సులో 100 సీట్లు ఉంటే, ప్రస్తుత సీట్లకు భంగం కలగకుండా అదనంగా 10 శాతం సూపర్ న్యూమరీ కోటా కింద రిజర్వేషన్ కల్పించాలన్న నిబంధనను విస్మరించారని తెలిపారు. జనరల్ కోటాను 46 నుంచి 36కు తగ్గించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ విద్యార్థులు కలిపి సుమారు 249 సీట్లు కోల్పోయినట్లు పేర్కొన్నారు. ఇది అన్ని వర్గాల విద్యార్థులకు అన్యాయం చేస్తున్నదని అన్నారు. ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ పీజీ, పీహెచ్డీ కోర్సుల్లో 100:10 నిష్పత్తిలో సీట్ల కేటాయింపును అమలు చేసినట్లు పేర్కొంటూ, అదే విధానాన్ని టీజీ సెట్ 2025 ఫలితాల్లో కూడా అమలు చేసి సవరణలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వట్టికుట్టి ప్రవీణ్, రఘు, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ వాలిడేషన్ యాక్ట్ 2025కు వ్యతిరేకంగా బ్లాక్ డే

## రిటైర్డ్ ఉపాధ్యాయుల ఆందోళన హక్కుల కోసం ఎమ్మార్వోకు వినతిపత్రం






**విజేత, సత్తుపల్లి :** కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన పెన్షన్ వాలిడేషన్ యాక్ట్ 2025పై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ చట్టం అమలు చేస్తే 2026కి ముందు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, భవిష్యత్తులో డిఎ, పిఆర్సి వంటి ప్రయోజనాలను పొందే అవకాశాన్ని కోల్పోతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సత్తుపల్లిలో టి ఎస్ జి ఆర్ ఈ ఏ ఆధ్వర్యంలో బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ చట్టం రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను హరించే విధంగా ఉందని, వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కేశవరెడ్డి, గౌరవాధ్యక్షులు సుబ్బారావు, కార్యదర్శి ప్రకాశరావు, కమిటీ సభ్యులు జి. కృష్ణయ్య, ఎన్. నరసయ్య, బి. వాసు, కే. సాంబశివ రెడ్డి, ఎస్. యోగానందం, ఎండి మహమూద్, మహిళా సభ్యులు పి. వాణి, కెఎంఆర్ కమలకుమారి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు హాజరై తమ ఐక్యతను చాటారు.

# బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ లో జరుగుతున్న అక్రమాలపై త్వరలో కార్యాచరణ: చేవెళ్ల రైతులు

## 2019లో పనిచేసిన మార్కెట్ సెక్రటరీ పద్మహర్ష, కొంత మంది కమీషన్ ఏజంట్ల కారణంగా అక్రమ కేసులు..

## గత7 సంవత్సరాలుగా ప్రతినెల కోర్టు వాయిదాలకు తిరుగుతున్నాం అంటూ

## రైతుల ఆవేదన..




**విజేత, హైదరాబాద్ బ్యూరో :** బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ లో జరుగుతున్న అక్రమాలపై త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని పలువురు చేవెళ్ల రైతులు తెలిపారు. మార్కెట్ కి వచ్చిన రైతుల దగ్గర రూ,300 బ్రోకర్ కమీషన్ తీసుకుంటున్న కమీషన్ ఏజెంట్ల అక్రమాలపై పోరాటం తప్పదని హెచ్చరించారు. కేసులతో రైతుల గొంతులు నొక్కలేరని వారు వాపోయారు. 2019లో బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీగా పనిచేసిన పద్మహర్ష, కొంత మంది కమీషన్ ఏజంట్లతో కుమ్మక్కై శాంతియుతంగా నిరసన తెలిపిన కొంతమంది రైతులపై కక్షపూరితంగా కేసులు నమోదు చేశారని చేవెళ్ల వికారాబాద్ పరిసర ప్రాంతాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కారణంగా గత 7 సంవత్సరాలుగా తాము ప్రతినెలా కోర్టులకు హాజరవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. బుధవారం సికింద్రాబాద్ కోర్టుకు హాజరైన సందర్భంగా రైతులు మీడియాతో మాట్లాడారు. చేవెళ్ల, వికారాబాద్ ప్రాంతాలకు చెందిన రైతులు గతంలో 2019 అక్టోబర్ 30 వ తేదీన డా. బీఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్‌లో అప్పటి సమస్యలపై శాంతియుత నిరసన చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సమయంలో రైతులకు ప్రధానంగా కొన్ని డిమాండ్లు ఉండేవి అన్నారు. కమీషన్‌ను రూ.100కు రూ.4 మాత్రమే వసూలు చేయాలని, సీజన్‌లో ఇతర రాష్ట్రాల కూరగాయలను అనుమతించవద్దని, బార్దానీ బరువు తగ్గించవద్దని, అమావాస్య రోజులు లేదా కమీషన్ ఏజెంట్ల మరణాల పేరుతో మార్కెట్‌ను మూసివేయవద్దని కోరినట్లు వివరించారు. అయితే ఈ నిరసన తర్వాత కమీషన్ ఏజెంట్లు మరియు అప్పటి మార్కెట్ సెక్రటరీ పద్మహర్ష కుమ్మక్కై రైతులపై కక్షపూరితంగా కేసులు నమోదు చేశారని వారు ఆరోపించారు. ఈ కేసుల కారణంగా గత 7 సంవత్సరాలుగా ప్రతినెలా కోర్టులకు హాజరవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తమకు జరిగిన నష్టాన్ని పూరించడం అసాధ్యమని, అయినప్పటికీ భవిష్యత్తు తరాల రైతుల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయ పనులకు ఆటంకం కలిగేలా కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో జరుగుతున్న అక్రమాలను దాచిపెట్టేందుకు 100 మంది రైతులకు ఒక బ్రోకర్‌ను నియమించి, రైతుల నుండి రోజుకు రూ.300 వరకు అదనపు కమీషన్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలపై త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని రైతులు హెచ్చరించారు. కోర్టు వాయిదాకు హాజరైన చేవెళ్ల ప్రాంత రైతులు చింపుల సత్యనారాయణ రెడ్డి, యాలాల కరుణాకర్ రెడ్డి, సి. మల్లేష్, కె. రాజిరెడ్డి, కె. శ్రీరామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అరైవ్ అలైవ్ 2026 రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు







## ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించగలం

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**విజేత, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** 3వ విడత "అరైవ్ అలైవ్ – – 2026" రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఐపిఎస్ ఆదేశానుసారం బుధవారం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో "అరైవ్ అలైవ్ -- 2026" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగంగా పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, వాహనాలను నిర్ణీత వేగ పరిమితిలోనే నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఏకాగ్రత కోల్పోయి తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజా ప్రదేశాలలో విద్యార్థులకు, యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడినవి. ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడగలమని వివరించారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, గాయపడిన వారికి తక్షణ సహాయం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంతో అవసరమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# నాన్ బెయిలేబుల్ వారెంట్ల ను తగ్గించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం

## నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్నీ పోలీస్ స్టేషన్ లలో గత చాలా రోజుల నుండి పెండింగ్‌లో ఉన్న నాన్ – బెయిలబుల్ వారెంట్ల సంఖ్యను తగ్గించడానికి నిజామాబాద్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. మార్చ్ 20 నుండి మార్చ్ 24 వరకు పోలీస్ కమీషనరేట్ పరిధిలో నాన్- బెయిలబుల్ కేసుల విషయం లో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ప్రకారం నిర్వహించడం జరిగిందన్నారు. కోర్టులు జారీ చేసిన వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న నిందితులను పట్టుకోవాలని సీపీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 82, 83 ప్రొసిడింగ్ ప్రకారంగా నేరస్థులకు సంబంధించిన స్థిర ఆస్తులు, చర ఆస్తులను జప్తు చేసుకొనే అవకాశం గలదని, కొద్దిమంది బ్రతుకు తెరువు నిమిత్తము గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారిపై ఉన్న నాన్- బెయిలబుల్ వారెంట్ కు సంబంధించినటువంటి కేసులలో 3 లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయడం జరిగిందన్నారు. ఎన్.బి.డబ్ల్యు లను తగ్గించడానికి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఈ నాలుగు రోజులలో మొత్తం 105 కేసులను పరిష్కారం చేయడం జరిగిందన్నారు. వేరే రాష్ట్రాలలో పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసి తొమ్మిది మంది కి ఎన్.బి.డబ్ల్యు ఎగ్జిక్యూషన్ చేశారన్నారు. అదే విధంగా వేరే జిల్లాలలో పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసి నలుగురు నిందితులకు ఎన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ చేయడం జరిగిందన్నారు. కోర్టు విచారణలకు నిందితులు హాజరయ్యేలా చూడటం ద్వారా పాత 55 కేసుల్లో ఎన్.బి.డబ్ల్యూ వారెంట్ లను క్లియర్ చేయడం ద్వారా పెండింగ్ సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. క్రైమ్ మీటింగ్‌ల ద్వారా పెండింగ్ వారెంట్ల స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్త, గడువులోగా వాటిని పరిష్కరించేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

# మహేశ్వరం కేంద్రంలో అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి

## సిఐ రాఘవేందర్ రెడ్డి కి వినతి పత్రం అందించిన దళిత నాయకులు





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డా. బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రాం విగ్రహాలకు తక్షణమే రక్షణ కల్పించాలని స్థానిక నాయకులు పోలీసులను కోరారు. ఈ మేరకు మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. నాయకులు తెలిపిన వివరాల ప్రకారం, 1991 సంవత్సరంలో శంకుస్థాపన చేసి డా. బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రాం విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పటి నుంచి ఆ ప్రాంతం "అంబేద్కర్ చౌరస్తా"గా ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. అయితే ఇటీవల కొంతమంది రాజకీయ దురుద్దేశ్యాలతో మహనీయుల విగ్రహాలను అవమానించేలా ప్రవర్తిస్తూ, కుల, మత ఘర్షణలకు దారితీసే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శివాజీ విగ్రహాల ఏర్పాటుకు ఇతర ప్రాంతాల్లో సరైన స్థలాలు ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేయాలని ప్రయత్నించడం వల్ల దళితులను రెచ్చగొట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి డా. బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రాం విగ్రహాలకు పోలీస్ రక్షణ కల్పించి, శాంతి భద్రతలు కాపాడాలని, అదే విధంగా ఆ ప్రదేశంలో ఇతర విగ్రహాల ఏర్పాటు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వత్తుల రఘుపతి, చిలకమర్రి నర్సింహా, హన్మగళ్ల చెంద్రయ్య, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ, ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్లా ప్రశాంత్, బక్కని రవి మాదిగ (సీనియర్ నాయకులు), పేయ్యాల భూషణ్, స్వర్ణ గంటి . సంజీవ్, స్వర్ణ గంటి . ఆనంతయ్య, డాక్టర్ జంగన్న, బి. అగమయ్య, డి. నర్సింహా, ఏలే చెన్నయ్య, పుట్లగారి చెందు, పెయ్యాల దేవేందర్, బహుదూర్ గూడెం మహేందర్, డి. కిరణ్, స్వర్ణగంటి ఆకాష్, గణేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలపై దాడి చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి







## పొడు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్

**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి మండలం గుడిపాడు గ్రామంలో గిరిజనుల సమస్యలు శ్రీమల్లీ చర్చనీయాంశంగా మారాయి. గిరిజన మహిళలపై ఫారెస్ట్ అధికారుల దాడిని ఖండిస్తూ, పెండింగ్‌లో ఉన్న పొడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనులు ధర్నా చేపట్టి తమ వినతిపత్రాన్ని అధికారులకు సమర్పించారు. గుడిపాడు గ్రామ పరిసర ప్రాంతాల్లో గిరిజనులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న పొడు భూములపై ఇటీవల ఫారెస్ట్ అధికారులు ట్రెంచ్‌లు తీయడానికి ప్రయత్నించడం ఉద్రిక్తతలకు దారి తీసింది. ఈ చర్యలను అడ్డుకునేందుకు ముందుకు వచ్చిన గిరిజన మహిళలపై ఫారెస్ట్ సిబ్బంది దాడి చేసి గాయపరిచారని బాధితులు ఆరోపిస్తున్నారు. మహిళలను దుర్భాషలాడుతూ, బలవంతంగా అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారని సంఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యుడు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ, గిరిజనులు పోడు భూముల్లో సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో కూడా ఫారెస్ట్ అధికారుల అండతో పంటలను ధ్వంసం చేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ, అదే విధానాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన ఘటనలో గిరిజన మహిళలపై దాడి జరగడం అత్యంత దురదృష్టకరమని, వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గతంలో సర్వే పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు పొడు భూములకు పట్టాలు ఇవ్వకుండా గిరిజనులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజనులకు భూమి హక్కులు కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో దుర్గ, శ్రీను, చెల్లమ్మ, ఆదినారాయణ, రజిని తదితర గిరిజన నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గిరిజనుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# బీఆర్కే న్యూస్ ఛానల్‌పై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఫిర్యాదు

## ఎస్సీ/ఎస్టీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని డీజీపీకి విజ్ఞప్తి

**విజేత జీలుగుమిల్లి :** పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్‌కు అధికారిక ఫిర్యాదు చేశారు. బీఆర్కే న్యూస్ ఛానల్ మరియు స్థానిక సంబంధిత విలేకరి తనపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు మరియు వాస్తవాలకు విరుద్ధమైన వార్తలను ప్రసారం చేస్తోందని, అలాగే వారి అధికారిక సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా దుష్ప్రచారం కొనసాగిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయానికి లేఖ పంపిన ఎమ్మెల్యే, కొంతకాలంగా తనపై వ్యక్తిగత విద్వేషంతో ప్రణాళికాబద్ధంగా అసత్య కథనాలను ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. టెలివిజన్ ఛానల్‌తో పాటు ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్) వంటి వేదికల ద్వారా కూడా ఈ తప్పుడు ప్రచారం విస్తృతంగా కొనసాగుతోందని తెలిపారు. ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ, తాను గిరిజన సమాజానికి చెందిన ప్రజాప్రతినిధినని, అదే విషయాన్ని ఆయుధంగా ఉపయోగించుకుని తన కులాన్ని లక్ష్యంగా చేసుకుని అవమానకరమైన వ్యాఖ్యలు, పోస్టులు ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. ఇది కేవలం వ్యక్తిగతంగా తన ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా, మొత్తం గిరిజన సమాజ గౌరవాన్ని దెబ్బతీసే చర్యగా భావిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా, మీడియా బాధ్యతను పక్కనపెట్టి, తప్పుడు సమాచారం సృష్టించి ప్రజల్లో అపోహలు కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పట్టించుకోకుండా, ఒక ప్రజాప్రతినిధిపై అసభ్యకరంగా మరియు దూషణాత్మకంగా ప్రచారం జరుపుతున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో బీఆర్కే న్యూస్ ఛానల్ నిర్వహణతో పాటు వారి సోషల్ మీడియా నిర్వాహకులపై సమగ్ర విచారణ జరిపించాలని, వారి చర్యలపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఎస్సీ/ఎస్టీ (అట్రాసిటీ నివారణ) చట్టం మరియు ఐటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని విజ్ఞప్తి చేశారు. ఇకపై ఇటువంటి తప్పుడు ప్రచారాలను అరికట్టడానికి సంబంధిత అధికారాలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజాప్రతినిధులపై ఆధారరహిత ఆరోపణలు చేయడం సమాజంలో అపోహలు సృష్టించే ప్రమాదం ఉందని, బాధ్యతాయుతమైన మీడియా వ్యవహారం అవసరమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.



# గిర్నూర్‌లో ప్రమాదకర స్థితిలో విద్యుత్ స్తంభం వెంటనే చర్యలు తీసుకోవాలి

రెండు సంవత్సరాలుగా
నిర్లక్ష్యం, స్పందించని విద్యుత్ అధికారులు.
గాలికి స్తంభంలో పగుళ్లు,
ఎప్పుడైనా కూలే ప్రమాదం.
హనుమాన్ మందిరం సమీపంలో
రద్దీ ప్రాంతం, ప్రజల్లో భయం.
ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది గ్రామస్తుల ప్రశ్న.
మీడియా దృష్టికి సమస్య,
వెంటనే పరిష్కారం కోరుతున్న ప్రజలు.





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని గిర్నూర్ గ్రామంలో హనుమాన్ మందిరం సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం తీవ్ర ప్రమాదకర స్థితిలో ఉండటం స్థానిక ప్రజల్లో ఆందోళనకు గురిచేస్తోంది. గత రెండు సంవత్సరాలుగా ఈ స్తంభం బలహీనంగా ఉండి ఎప్పుడైనా కూలిపోతుందనే పరిస్థితిలో ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నిన్న వీచిన బలమైన గాలులకు స్తంభం మధ్య భాగంలో పెద్ద పగుళ్లు ఏర్పడి మరింత ప్రమాదకరంగా మారింది. ప్రస్తుతం స్తంభం వంగిన పరిస్థితిలో ఉండటంతో ఎప్పుడైనా కూలిపోయే అవకాశం ఉందని గ్రామ ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతం హనుమాన్ మందిరం సమీపంలో ఉండటం వల్ల రోజూ భక్తులు, గ్రామస్థులు, అలాగే పశువులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి రద్దీ ప్రదేశంలో ఈ ప్రమాదకర స్తంభం ఉండటం పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశముందని ప్రజలు చెబుతున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వెంటనే పాడైన స్తంభాన్ని మార్చి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ ప్రజలు పాత్రికేయుల దృష్టికి తీసుకువచ్చారు. మీడియా ద్వారా అయినా అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

# చిగురుమామిడి లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**విజేత : చిగురుమామిడి:** రైతులు పండించిన మొక్కజొన్న పంట ధాన్యాన్ని మధ్య దళారులకు విక్రయించకుండా,ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బుధవారం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో చిగురుమామిడి డీసీఎంఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు సెంటర్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,తహాశీల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్,మండల వ్యవసాయ శాఖ అధికారి తాటిపల్లి పూర్ణచందర్ రెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన మొక్కజొన్న ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న 2400రూపాయల మద్దతు ధరను పొందాలన్నారు.ధాన్యాన్ని విక్రయించిన వారంరోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతుందని,మెట్టప్రాంతమైన చిగురుమామిడి మండలంలో దాదాపు 2వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారని గుర్తు చేశారు.రైతులు అధిక ఆదాయం వచ్చే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని గుర్తు చేశారు.రైతుల సమస్యను గుర్తించిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు సెంటర్ ను ఏర్పాటు చేయడం పట్ల మంత్రికి రైతులు,నాయకులు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను అమలు చేస్తుందని వారు స్పష్టం చేశారు.కొనుగోలు సెంటర్ వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజుయాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ కుతుబుద్దిన్,ఆలయ డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి,వంగ కనకయ్య, పచ్చిమట్ల జగన్ గౌడ్,పూదరి వేణుగోపాల్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్,బోయిని ప్రశాంత్,వంటకాల రంజిత్ రెడ్డి,మార్క్ ఫెడ్ అధికారులు,కొనుగోలు సెంటర్ ఇంచార్జ్ రాగుల శ్రీకాంత్ రెడ్డి,రాగుల నవీన్ రెడ్డి,ఏఈఓలు ఎగ్గోజు సాయికుమార్, ప్రణయ్,హమాలీ కార్మికులు చంద్రయ్య,భాస్కర్, సదానందం,రైతులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అటవీ శాఖల సమన్వయంతో

## భూవివాదాల త్వరిత పరిష్కారం: సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**విజేత, సత్తుపల్లి :** కల్లూరు రెవిన్యూ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న భూవివాదాలను వేగవంతంగా పరిష్కరించేందుకు రెవెన్యూ మరియు అటవీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఎఎస్ స్పష్టం చేశారు. బుధవారం నిర్వహించిన సమగ్ర సమీక్ష సమావేశంలో రెండు శాఖల అధికారులతో కలిసి వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న భూవివాదాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి కేసు యొక్క స్వభావం, చరిత్ర, ప్రస్తుత స్థితి మరియు పరిష్కారంలో ఎదురవుతున్న సమస్యలను అధికారులు వివరించగా, వాటిని సబ్ కలెక్టర్ లోతుగా విశ్లేషించారు. సమస్యల మూలాలను గుర్తించి, తక్షణ మరియు దీర్ఘకాలిక చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. భూవివాదాల పరిష్కారం కోసం శాఖల మధ్య సమన్వయం, సమాచార వినిమయం అత్యంత అవసరమని పేర్కొంటూ, సంయుక్తంగా కృషి చేస్తేనే ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించగలమన్నారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి నిర్దిష్ట కాలపట్టికలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా, సంబంధిత భూ రికార్డులు, మ్యాపులు మరియు పత్రాలను సమగ్రంగా సేకరించి సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రికార్డుల లోపం వల్ల వివాదాలు ఎక్కువ కాలం కొనసాగుతాయని, అందువల్ల డాక్యుమెంటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రతి కేసుపై పరిష్కారం వరకు నిరంతర ఫాలోఅప్ నిర్వహిస్తూ, పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. అధికారులు బాధ్యతతో పనిచేసి ప్రజలకు వేగంగా న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం ద్వారా భూవివాదాల పరిష్కార ప్రక్రియకు మరింత వేగం పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# హైడ్రా రంగనాథ్ అమీన్పూర్‌లో సుడిగాలి పర్యటన

## ప్రభుత్వ భూములల్లో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు

**అమీన్‌పూర్: మార్చి 25 విజేత :** అమీన్పూర్ పరిధిలో హైడ్రా అధికారి రంగనాథ్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి చెందిన సర్వే నంబర్లు 1000, 1056, 993 భూములను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలనే ఉద్దేశంతో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**నర్రగూడెం చౌరస్తాలో నిర్మాణాల తొలగింపు ఆదేశాలు**

నర్రగూడెం చౌరస్తాలోని 1000 సర్వే నంబర్‌కు చెందిన ప్రభుత్వ భూమిలో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని రెవెన్యూ అధికారులను రంగనాథ్ ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండబోదని హెచ్చరించారు.

**పేదల నివాసాలపై స్పష్టమైన హామీ**

993 సర్వే నంబర్ గల భూమిలో ఉన్న నిర్మాణాలను పరిశీలించిన రంగనాథ్, అక్కడ నివసిస్తున్న పేద ప్రజల ఇళ్లపై చర్యలు తీసుకోబోమని స్పష్టం చేశారు. అయితే, భవిష్యత్తులో కొత్తగా ఎవరైనా అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



**1056 సర్వే నంబర్‌లో అక్రమ భవనంపై చర్యలు**

1056 సర్వే నంబర్‌కు చెందిన ప్రభుత్వ భూమిలో అసంపూర్తిగా కూల్చిన అక్రమ నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**శంబుని కుంట చెరువు, వరద కాలువల పునరుద్ధరణపై దృష్టి**

తదుపరి శంబుని కుంట చెరువును పరిశీలించిన రంగనాథ్,



767 సర్వే నంబర్ గల భూమిలో ఉన్న వరద నీటి కాలువను పునరుద్ధరించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరద నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న నిర్మాణాలను తొలగించాలని స్పష్టం చేశారు.

**వారం రోజుల్లో చట్టపరమైన చర్యలు**

స్థానిక అధికారుల నివేదిక ఆధారంగా వారం రోజుల్లో చట్టపరమైన చర్యలు చేపడతామని రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



**విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో బుధవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన పెద్ద బోయిని ప్రమీలకు 26500 శ్రీగిరిపల్లి లక్ష్మికి 17000 పెద్ద బోయిని మమతకు 17500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు రూపంలో విడుదలైన చెక్కులను సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,మాజీ ఎంపీపీ పాండు గౌడ్,బిఆర్ఎస్ మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్,అందజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్,వార్డు సభ్యులు మ్యాకల శ్రీనివాస్,రాజు కర్ణాకర్ మరియు నాయకులు నరేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు

## పేదలకు వరం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి







**విజేత మహేశ్వరం :** గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క పేదవాడికి ఇల్లు కట్టించలేదనిమహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు,మహేశ్వరం మండలం ఎన్డీ తండా గ్రామ సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కేఎల్ఆర్ కలిసి గృహ ప్రవేశం చేయించారు, ఈ సందర్భంగా కె ఎల్ ఆర్ మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్స్, ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ సర్కార్ లోనే పేదలకు ఇస్తున్నామని చెప్పారు సొంత గ్రామంలో బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ.5 లక్షలు ఇచ్చామని తెలిపారు, తొలి విడత ఇండ్లు అన్ని పూర్తి అయినావని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సహా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు, పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలెండర్, బస్సు ప్రయాణం ఇస్తున్నామని తెలిపారు, కొత్త పెన్షన్లు సహా ఇతర హామీలను దశలవారీగా అమలు చేస్తామని కిచ్చెన్నగారు హామీ ఇచ్చారు,ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు, అందరు కలిసి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు, కేఎల్ఆర్ రాకతో గ్రామస్థులు, కాంగ్రెస్ శ్రేణులు, ఇళ్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేసి, ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్,ఉప సర్పంచ్ సురేఖ సురేష్, వార్డ్ మెంబర్స్, రాణి భాస్కర్, చందర్, హరిలాల్, ప్రియాంక వెంకటేష్, సామ్లి గోవిందు, సాయిరాం, అంజి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు వార్డ్ మెంబర్స్ వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు వార్డ్ మెంబర్స్, మాజీ ఎంపిటిసిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# నక్క అఖిలేష్ యాదవ్ ఫౌండేషన్

## ఆధ్వర్యంలో చిన్నారికి ఆర్థిక సాయం అందజేత




**విజేత దేవరకొండ :** డాక్టర్ నక్క అఖిలేశ్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవరకొండ, నల్గొండ జిల్లా కు చెందిన దువ్వ ప్రవీన్ దంపతుల చిన్నారికి అపెండిక్స్ ఆపరేషన్ జరిగిన సందర్భంలో, ఆపరేషన్ సమయంలో పేగు తెగిపోవడంతో లోపల ఇన్ఫెక్షన్ ఏర్పడింది. వారు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో, వారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మా ఫౌండేషన్ తరఫున 5 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కోశాధికారి నక్క అన్వేష్ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం.

# సీతారాముల కల్యాణ మహోత్సవంలో భాగంగా అన్నదానమునకు 50 వేలు విరాళం అందజేసిన సంఘ సేవకులు!

### బిఆర్ఎస్ పార్టీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జాలిగం రాకేష్!!



**విజేత, శివంపేట :** సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భాగంగా కుత్బుల్లాపూర్ లోని సుచిత్రలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సుచిత్ర ప్రాంతంలో ఉన్నటువంటి దేవాలయంలో గత 20 సంవత్సరాల నుండి సీతారాముల కళ్యాణ మహోత్సవం మరియు అన్నదానమును నిర్వహిస్తామని స్థానికులు శ్రీరామ్ నగర్ కాలనీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజక వర్గ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జలగం రాకేష్ దృష్టికి తీసుకువెళ్లారు.



దేవాలయమునకు మీకు తోచిన సహాయం సహకారం అందించగలరని విజ్ఞప్తి చేశారు. వారి కోరిక మేరకు అన్నదానమునకు 50 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జలిగం రాకేష్ మాట్లాడుతూ సమాజసేవే తన లక్ష్యమని, డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. పండుగ సందర్భాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. స్థానిక స్థాయిలో ఇలాంటి సేవా కార్యక్రమాలు సామాజిక ఐక్యతను బలపరుస్తాయని, యువత కూడా సేవా కార్యక్రమాల వైపు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న నగర్ మాజీ అధ్యక్షులు రామచందర్, మరియు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలకు ఎంపికైన అమరావతి విద్యాలయం విద్యార్థులు






**విజేత, వెంకటాపూర్ (రామప్ప) :** వెంకటాపూర్...తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన టిజిసెట్ ఫలితాలు బుధవారం విడుదల కాగా అమరావతి విద్యాలయం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలకు 40 మంది విద్యార్థులు హాజరు కాగా 40 మందికి సీట్లు వచ్చాయి. దీంతో ప్రతి సంవత్సరం సాధిస్తున్న విధంగానే 100% ఫలితాలను సాధించిన అమరావతి విద్యాలయం విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఎవరికి సాధ్యం కాని విధంగా అద్భుత ఫలితాలను సాధిస్తోంది.గత 30 సంవత్సరాల నుంచి లక్ష్మీదేవిపేట, చుట్టుప్రక్కల గ్రామాల పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిని మించి చక్కటి విద్యనందిస్తూ ప్రతి సంవత్సరం రికార్డు స్థాయిలో గురుకుల సీట్లు సాధిస్తుండడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అమరావతి విద్యాలయంలో విద్యనభ్యసించిన విద్యార్థులు వివిధ హోదాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడ్డారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వీరగాని రాజయ్య తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలో మైలార్ బై తండా గంగారంలో గ్రామాలలో నిరుపేదలైన అర్హులందరినీ గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, సహకారంతో గంగారం గ్రామపంచాయతీకి దేవేందర్ నాయక్, ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది, నూతనంగానిర్మించినటువంటి ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, హాజరై గృహప్రవేశ కార్యక్రమం చేయబడింది, మాట్లాడుతూ, గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు ఇంత అద్భుతంగా నిర్వహిస్తున్నారు, అంటే మన కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో అని సీఎం రేవంత్ రెడ్డి,కి అలాగే మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, గ్రామ సర్పంచ్ గ్రామస్తులు ఇందిరమ్మ అభ్యర్థులు కే ఎల్ ఆర్ కు,రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ మహేందర్, వార్డ్ మెంబర్స్ మునావత్ రవి, ఏం లావణ్య ఎం పద్మ, ఎం ధర్మ, ఎం గోపి, ఏం భాస్కర్, ఎం శ్రీనివాస్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా లేగ దూడల ప్రదర్శన





**విజేత రామసముద్రం :** రామసముద్రం మండలం, మట్లవారిపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం మండల పశు వైద్యాధికారిణి పావని ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా డిప్యూటీ డైరెక్టర్ రసూల్, ఇన్చార్జి ఏడి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా వారు మండలంలోని పాడి రైతులు లేగదూడల సంరక్షణపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే 3నెలల లేగ దూడలకు ఆవు పాలను మధ్యలో నిలపి వేయకుండా కొనసాగించాలని అన్నారు. అలాగే అవసరమైనటువంటి పశుపోషణను అందించి వాటి సంరక్షణను మెరుగుపరచాలని తెలియజేశారు. ఈ లేగ దూడల ప్రదర్శనలో మొదట బహుమతి ఊలపాడు పంచాయతీ,దిన్నిపల్లి గ్రామానికి చెందిన మనోహర్ కు, రెండవ బహుమతి మట్లవారిపల్లి జానకి రెడ్డికి, మూడవ బహుమతి కెసిపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డికి అందజేశారు. మిగిలిన 35 మంది పాడి రైతులకు క్యారీలు, లివర్ టానిక్, మినరల్ మిక్సర్ లు పంపిణీ చేశారు.

# ఘనంగా ట్రైటా డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ





**ఆదిలాబాద్:** తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ (TTREITA) డైరీ--క్యాలెండర్‌ను ఈరోజు మధ్యాహ్న విరామ సమయంలో ఆదిలాబాద్ ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ జాదవ్ గణేష్ కుమార్ గారి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘ బాధ్యులు శ్రీ రాజేంద్ర ప్రసాద్, జిల్లా బాధ్యులు గోవర్ధన్, మారుతి శర్మ, పుట్ట లక్ష్మణ్ తదితరులు మాట్లాడుతూ సంఘం సాధించిన విజయాలను వివరించారు. ట్రైబల్ విద్యార్థుల అభ్యున్నతికి సంఘం చేస్తున్న కృషిని కొనియాడారు. ఆదిలాబాద్ మాధ్యమిక విద్యాధికారి మాట్లాడుతూ, ట్రైబల్ విద్యార్థులను సమగ్రంగా తీర్చిదిద్దుతూ సమాజానికి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బేల ప్రిన్సిపల్ భగవాన్లు, క్యాంప్ జనరల్ సూరజ్ సింగ్, గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చట్ల ప్రవీణ్ కుమార్‌తో పాటు ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సదరం స్లాట్ బుకింగ్ సద్వినియోగం చేసుకోండి

## మండల బిజెపి ప్రెసిడెంట్ గుడ్ల రాంబాబు



**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లో వున్నా దివ్యాంగులుఈ నెల 25నుంచి స్లాట్ బుకింగ్ జరుగుతుంది కనుక పెన్షన్ రాని దివ్యాంగులు ఈ అవకాశం న్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పిలుపు నిచ్చారు.మార్చ్ 30,31,ఏప్రిల్, మే నెలల్లో టోకెన్ల జారీ జరుగుతుందని తెలిపారు.బీజేపీ మరియు కూటమి ప్రభుత్వం ద్వారాకొత్తగా 5 వైకల్యాలు జత చేయడం జరిగిందని తెలిపారు. యాసిడ్ దాడి బాధితులు, స్పీచ్ అండ్ లాంగ్వేజ్, అభ్యాస వైకల్యం, ఆటిజం, బహుళ వైకల్యం జాబితాలో జత చేయడం జరిగిందని తెలిపారు. ఇకపై డిజిటల్ విధానంలోనే సదరం సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# నష్టపోయిన పంటకి ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి





**విజేత,బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని కొల్హరి గ్రామ పరిధిలో అకాల వర్షాలు ఈదురు గాలులా ద్వారా మొక్క జొన్న, జొన్న పంట తమ తమ పంటలు గాలికి కింద పడిపోయిన రైతులతో కలిసి వారితో మాట్లాడుతూ, పంటనష్టపోయినా రైతులకి ఒక ఎకరాకి 25 వేల రూపాయల పరిహారం అందించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్నతో పాటు రవి తో కలిసి పంట పొలాలను పరిశీలించడం జరిగింది. కొల్హరి గ్రామ పరిధిలోనే దాదాపుగా మొక్క జొన్న, జొన్న పంట 45 ఎకరాలకు పైగా పంట నష్టపోయిందని బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. నష్టపోయిన రైతులను పలకరించి ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం వెంటనే స్పందించి, వ్యవసాయ శాఖ అధికారులచే అంచనా వేసి నష్టపోయిన జొన్న, మొక్క జొన్న పంటలకు ఒక ఎకరాకి రూ. 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతీ గుంట భూమిని రికార్డు చేసి నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసే విదంగా, ప్రతీ ఒక్క రైతుకు న్యాయం జరిగేలా అధికారులు పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జీ రవి, నర్సయ్య, శ్రీనివాస్, చిన్నయ్య,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం






**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని అనంతారం గ్రామంలోని శ్రీ సీతారాముల శివాంజనేయ దేవస్థానంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.సర్పంచ్ వొల్లల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం నుంచే గణపతి పూజలు,ప్రత్యేక హోమాలు నిర్వహించారు.వేద పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య గ్రానైట్‌తో రూపొందించిన ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు.ఈ సందర్భంగా గ్రామం, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దర్శించుకున్నారు.గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది.గ్రామానికి చెందిన అనుపురం రంగాచారి,ఎంకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు అనుపురం విశ్వరూప చారి--అరుణ,అనుపురం భాస్కరాచారి--సురేఖ,అనుపురం షణ్ముఖ చారి--అనిత,అనుపురం అశోక చారి--వందనాలు కలిసి ధ్వజస్తంభాన్ని విరాళంగా అందజేశారు.వేద పండితులు చెరుకు పవన్ శర్మ, శేషం మురళీ మోహన చార్యులు,శ్రీహర్ష,శ్రీచక్ర ఆధ్వర్యంలో ప్రతిష్టాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సర్పంచ్ వొల్లల రజిత వెంకటేశం,ధ్వజస్తంభాన్ని విరాళంగా అందజేసిన దాతలను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు,మహిళలు,హనుమాన్ మాలాధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అక్రమ అరెస్టులు సరికాదు

## ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్



**విజేత ఇల్లంతకుంట :** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడి పిలుపు ఇవ్వగా బుధవారం ఉదయం 04:00 గంటల సమయానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27 నెలల, 28 రోజులు గడుస్తున్న ఆచరణకు నోచుకోని హామీలు అని యగ్దేవ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని అన్నారు. బెస్ట్ అవలేబుల్ బకాయిలు లేవు. సంక్షేమ హాస్టల్ల డైట్, కాస్మోటిక్ చార్జీలు ఆరు నెలలకు ఒకసారి వస్తే విద్యార్థులు చదివేది ఎట్లా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ప్రకటన తప్ప పనిలేదు. సమస్యల వలయంలో శిధిలావస్థలో ఉంటూ అద్దె భవనాలలో నడుస్తున్న, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏవి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం అమలు ఏది అని అడిగారు. ప్రజాపాలనలో విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు. విద్యాశాఖకు కేటాయించడానికి తెలంగాణ రాష్ట్రంలో విద్య తెలిసిన మంత్రి లేడా, విద్యారంగా సమస్యల పరిష్కారం కోరుతూ చలో అసెంబ్లీ తలపెట్టిన సందర్భంగా విద్యార్థి ఉద్యమకారులపై ప్రజా పాలన అంటూ నియంతృత్వ వైఖరిని అవలంబిస్తు అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయించిన రేవంత్ రెడ్డికి విద్యార్థులంతా భవిష్యత్తులో రిటర్న్ గిఫ్ట్ ఇస్తారాన్నారు. అరెస్టు చేసిన విద్యార్థి నాయకులందరినీ బేషరతుగా విడుదల చేయాలి. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యడల విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ముందస్తు అరెస్టులో భాగంగా ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, బండారి చందు గౌడ్, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు దొమ్మరి శ్రీహరి,నీ ఉదయం ఇంటి వద్ద ముందస్తు అరెస్టులు చేశారని మంద అనిల్ కుమార్ అన్నారు.

# ఎస్సీ కాలనీలో నీటి కష్టాలు తీర్చిన గ్రామ సర్పంచ్

## తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

## ఎర్రవల్లి సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని ఎస్ సి కాలనిలో గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్య ఉండడంతో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బుధవారం సర్పంచ్ కవితా రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గంతో కలిసి నీటి సమస్యను తీర్చారు.ఈ సందర్భంగా కవిత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి మిషన్ భగీరథ పైప్ లైన్ సరి చేయడం జరిగిందని,గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గ్రామ కార్యదర్శి విద్యా వికాస్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతులపై సుత్తితో దాడి.. 5 తులాల బంగారం దోపిడీ

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్



**విజేత.శంకరంపేట :** మెదక్ జిల్లా శంకరంపేట్ (ఆర్) పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగరాయి గ్రామంలో మధ్యాహ్న సమయంలో దోపిడి ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తి వృద్ధ దంపతులు అంజయ్య, సావిత్రి నివాసంలోకి ప్రవేశించి సుత్తితో దాడి చేసి, వారి వద్ద ఉన్న సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను దోచుకుని బైక్‌పై పరారయ్యాడు. దాడిలో గాయపడిన దంపతులను స్థానికులు వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. దుండగులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తూ, నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని పేర్కొన్నారు. అదనపు ఎస్పీ గారి వెంట డియస్పి తూప్రాన్ నరేందర్ గౌడ్, సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్సై నారాయణ గౌడ్, ఉన్నారు.

# విద్యప్రమాణాలను మెరుగుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** విద్యా ప్రమాణాలను మెరుగుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం కాటారం మండలం, మేడిపల్లి గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ఆవరణ, తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహం మరియు భోజన శాలను సమగ్రంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, ఆహార నాణ్యత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల వసతి గృహం నిర్వహణ, సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల పరిస్థితి తదితర అంశాలపై సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంపు, బోధన నాణ్యత మెరుగుదల, వసతి గృహాల్లో శుభ్రత పాటించడం, పోషకాహారం సమయానికి అందించడం వంటి విషయాల్లో సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. పాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎంపిడిఓ బాబు, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువచేయాలనే లక్ష్యంతో మంజూరు నగర్ లో కొత్తగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంభం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మంజూరు నగర్‌లో కొత్తగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం మంజూరు నగర్‌లో ఎస్బీఐ బ్రాంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జిల్లా అభివృద్ధిలో భాగంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణ అత్యంత అవసరమని తెలిపారు. ఈ కొత్త బ్రాంచ్ ప్రారంభం ద్వారా స్థానిక ప్రజలకు సులభంగా బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని, ముఖ్యంగా రైతులు, చిన్న వ్యాపారులు మరియు మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతికతతో కూడిన సేవలు అందించడం ద్వారా సమయం ఆదా అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఈ బ్రాంచ్‌లో సేవింగ్స్ ఖాతాలు, రుణ సదుపాయాలు, డిజిటల్ లావాదేవీలు, ఏటీఎం సేవలు వంటి అన్ని రకాల బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చడంలో ఈ బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని అయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం తిరుపతి, డిజిఎం గన్ శ్యాం సోలంకి, ఆర్ ఎం సుబ్బారావు, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్వేయర్ బెల్ట్ ప్రాజెక్టుకు భూ సేకరణ భూములు

# కోల్పోతున్న రైతులతో నేగోసియేషన్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తాడిచర్ల నుండి కెటిపిపి వరకు ఏర్పాటు చేయనున్న కన్వేయర్ బెల్ట్ ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ విషయంలో భూములు కోల్పోతున్న రైతులతో నెగోషియేషన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, అటవీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, కెటిపిపి ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రాజెక్టు పురోగతిని, భూ సేకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు అమలులో భాగంగా ప్రభావితమవుతున్న రైతుల సమస్యలను పరిగణించి, వారికి న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియ పారదర్శకంగా, చట్టబద్ధంగా కొనసాగాలని, రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుని పరిష్కార మార్గాలు కనుగొనేందుకు నెగోషియేషన్ కమిటీ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అందుకుగాను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి సమావేశాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా, భూ సేకరణకు సంబంధించిన రికార్డులు, సర్వే వివరాలు పూర్తిగా సిద్ధం చేసుకుని, ఎలాంటి లోపాలు లేకుండా ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, కెటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, ఎస్ఈ ముత్యాల రావు, సంబంధిత మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామచంద్రుని కళ్యాణ మహోత్సవ ప్రారంభం!

## హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్!!



**విజేత శివంపేట :** శ్రీరామనవమి శ్రీ రామచంద్రుని జన్మదినోత్సవం షిర్డీ సాయి మందిరంలో ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి రోజు అత్యంత వైభవంగా జరుపబడుతుంది 1911లో శ్రీరామనవమి ఉత్సవం మొట్టమొదటిసారిగా షిరిడిలో జరుపుకున్నారు. ఈ ఉత్సవం చేయాలన్న సంకల్పం షిరిడి ప్రజలకు కలిగింది. ఈ ఉత్సవం ఇప్పటికీ నిరంతరాయంగా జరుగుతూనే ఉన్నది. ప్రసిద్ధుడైన కృష్ణ జగదీశ్వర్ భీష్మునికి మొదట ఈ సంకల్పం కలిగింది. శ్రీరాముని జన్మదినం చేసుకోవాలని అతనికి అనిపించింది. అది గ్రామస్తులు అందరికీ శ్రేయస్కరం చేస్తుందని అతని భావన. అంతవరకు షిరిడీలో ఉర్సు ఉత్సవం జరుగుతోంది. కావున నాటి నుండి శ్రీరామ దినోత్సవం చేయాలన్న అద్భుతమైన సంకల్పం జయించింది. ఒకరోజు భీష్మ వాడాలో దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చుని ఉన్నాడు. కాకా మహాజని పూజా సామాగ్రి తో పాటు ద్వారకామాయికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నాడు. సాయిబాబాను దర్శించాలని కోరికతో ఉర్స్ ఉత్సవం చూడాలని ఆశయంతో ఒకరోజు ముందుగానే షిరిడి చేరుకున్నాడు. అదే తగిన సమయం అనుకున్నాడు భీష్మ. కాకా నాకు మంచి ఆలోచన కలుగుతుంది కానీ దాని అమలు పరచడానికి నీ సహాయ సహకారాలు కూడా కావాలి. ప్రతి సంవత్సరం ఉర్సు ఉత్సవం చేస్తున్నారు ఆ రోజున శ్రీ రాముని జన్మదినం కూడా వస్తుంది కాబట్టి ఆరోజు ఉర్సు ఉత్సవం తో పాటే ఏర్పాట్ల ఖర్చులు లేకుండా మనం శ్రీరామనవమి కూడా చేసుకుంటే బాగుంటుందనిపిస్తుంది. అని చెప్పాడు భీష్మ చెప్పిన విషయం కాక కూడా నచ్చింది. బాగుంది కానీ బాబా అనుమతి కావాలి. మనకు అంతా బాబా మాట పైన ఆధారపడి ఉంటుంది. బాబా అంగీకరిస్తే ఇక ఉత్సవం చేయడానికి ఆలస్యం కానీ ఆటంకం కానీ ఏమీ ఉండదు అన్నాడు కాకా మహాజని మరియు భీష్మ బాబా వద్దకు వెళ్లారు. కాకా ద్వారకామాయిల్లో పూజ ప్రారంభించాడు. ఏమి జరుగుతుంది అని అడిగాడు. కానీ కాక సాహెబ్ దీక్షిత్ మౌనంగా ఉన్నాడు. అదే విషయాన్ని బాబా భీష్మన్ అడిగాడు. శ్రీరామ నవమి ఉత్సవం జరుపుకోవాలన్న ప్రజల అభిప్రాయాన్ని తెలియజేశారు. దానికి బాబా సంతోషించి సరే అలాగే కానీ అని అంగీకారాన్ని చూపి ఉత్సవం చేయడానికి నిర్ణయించారు. ఆనాటి నుండి నేటి వరకు శ్రీరామనవమి ఉత్సవాలు ప్రతి సంవత్సరం షిరిడిలో జరుగుతున్నాయి. అప్పుడు రెండు పతాకాలతో షిరిడీలో ఊరేగిస్తారు ఒక పతాకం నానాసాహెబ్ నిమోన్కర్ ది. రెండవది దాము అన్నది. ఈ ఆచారం సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తుంది భక్తిప్రపత్తులతో ఈ జెండా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దాము అన్నకు ఇద్దరు భార్యలు బాబా ఆశీస్సులతో వారికి సంతానం కలిగారు ఆ శుభ సందర్భంలో దాము అన్న ప్రతి సంవత్సరము శ్రీరామనవమి రోజు ఈ పతాకాన్ని ఆవిష్కరించడానికి నిర్ణయించి షిరిడి సాయి గోపురంపై ఈ జెండాను ఆవిష్కరిస్తున్నారు. సద్గురు అన్న శబ్దం పుట్టగానే ముందుగా సాయిబాబానే మన చిత్తమందు నిలుస్తారు. అతను మన ముందు ప్రత్యక్షమై మన మస్తకాలపై తన అస్తముంచి ఆశీర్వదిస్తారు. దునిలో ఊదితో కూడిన అతని వరద హస్తం తలపై పడగానే భక్తి హృదయంతో నిండిపోతుంది. నేత్రాలు ప్రేమతో వశిస్తాయి. అది గురు అస్త స్పర్శ అద్భుతమైనది. అనేక జన్మలలో పరిపక్వమైన మలిన సంస్కారాలు సాయి కరకమలాల స్పర్శతో ప్రక్షాళనమై పోతాయి. సాయి ప్రియ భక్తులు పవిత్రమైపోతారు. శ్రీ గురు పీఠంలోని షిరిడి సాయి దేవాలయంలో ని గోపురంపై శుక్రవారం రోజు పతాక ఆవిష్కరణతో జరుపుకునే శ్రీరామనవమి సందర్భంగా గూడూరు గ్రామం నుండి ఓంకార సహితమైన పథకాలను ఊరేగింపుగా సాయి భజనలతో తీసుకొని వెళ్లి బాబా దేవాలయం పై ప్రతిష్టించడం జరుగుతుంది.. ఈ పరము పవిత్రమైన పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి భక్త మహాశయులందరూ విచ్చేసి శ్రీ గురు పీఠంలో జరుగుతున్న మొట్టమొదటి శ్రీరామనవమి ఉత్సవంలో పాల్గొని తరించాలని. శ్రీరామనవమి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని శ్రీ గురు పీఠం చాటబుల్ ట్రస్టు సభ్యులు కోరుచున్నారు.

# మహేశ్వరం కేంద్రంలో అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డా. బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రాం విగ్రహాలకు తక్షణమే రక్షణ కల్పించాలని స్థానిక నాయకులు పోలీసులను కోరారు. ఈ మేరకు మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. నాయకులు తెలిపిన వివరాల ప్రకారం, 1991 సంవత్సరంలో శంకుస్థాపన చేసి డా. బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రాం విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పటి నుంచి ఆ ప్రాంతం "అంబేద్కర్ చౌరస్తా"గా ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. అయితే ఇటీవల కొంతమంది రాజకీయ దురుద్దేశ్యాలతో మహనీయుల విగ్రహాలను అవమానించేలా ప్రవర్తిస్తూ, కుల, మత ఘర్షణలకు దారితీసే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శివాజీ విగ్రహాల ఏర్పాటుకు ఇతర ప్రాంతాల్లో సరైన స్థలాలు ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేయాలని ప్రయత్నించడం వల్ల దళితులను రెచ్చగొట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి డా. బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రాం విగ్రహాలకు పోలీస్ రక్షణ కల్పించి, శాంతి భద్రతలు కాపాడాలని, అదే విధంగా ఆ ప్రదేశంలో ఇతర విగ్రహాల ఏర్పాటు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వత్తుల రఘుపతి, చిలకమర్రి నర్సింహా, హన్మగళ్ల చెంద్రయ్య, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ, ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్లా ప్రశాంత్, బక్కని రవి మాదిగ (సీనియర్ నాయకులు), పేయ్యల భూషణ్, స్వర్ణ గంటి . సంజీవ్, స్వర్ణ గంటి . ఆనంతయ్య, డాక్టర్ జంగన్న, బి. అగమయ్య, డి. నర్సింహా, ఏలే చెన్నయ్య, పుట్లగారి చెందు, పెయ్యాల దేవేందర్, బహదూర్ గూడెం మహేందర్, డి. కిరణ్, స్వర్ణగంటి ఆకాష్, గణేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పురుషుల్లో టెస్టోస్టిరాన్ స్థాయిలు తగ్గితే ఏమవుతుంది..?

# ఈ లెవల్స్‌ను ఎలా పెంచుకోవాలి..?



స్త్రీ ఆరోగ్యానికి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ అనే హార్మోన్లు ఉపయోగపడితే పురుషుల ఆరోగ్యానికి టెస్టోస్టిరాన్ హార్మోన్ ఉపయోగపడుతుంది. టెస్టోస్టిరాన్ పురుషుల్లో వృషణాల్లో ఉత్పత్తి అవుతుంది. ఇది పురుషుల్లో అనేక రకాల విధులను నిర్వహిస్తుంది. టెస్టోస్టిరాన్ వల్ల పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. వీర్యం ఉత్పత్తి అవుతుంది. శుక్ర కణాలు నాణ్యంగా ఉంటాయి. అంగ స్తంభన సమస్య తగ్గుతుంది. టెస్టోస్టిరాన్ వల్ల పురుషుల్లో కండరాల నిర్మాణం జరుగుతుంది. దేహం దృఢంగా మారుతుంది. పురుషుల్లో ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉండేందుకు కూడా ఈ హార్మోన్ ఉపయోగపడుతుంది. టెస్టోస్టిరాన్ వల్ల పురుషుల్లో కొవ్వు పేరుకుపోవడం తగ్గుతుంది. దీని వల్ల దేహం దృఢంగా మారుతుంది. అలాగే శిరోజాల పెరుగుదలకు ఈ హార్మోన్ పనిచేస్తుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, పురుష శక్తి సామర్థ్యాలకు, మూడ్ సరిగ్గా ఉండేందుకు, గొంతు లేదా కంఠ స్వరానికి కూడా టెస్టోస్టిరాన్ హార్మోన్ ఉపయోగపడుతుంది.

**టెస్టోస్టిరాన్ ఎంత ఉండాలి..?**

అయితే వృద్ధాప్యం వచ్చే వరకు పురుషుల్లో టెస్టోస్టిరాన్ స్థాయిలు అధికంగానే ఉంటాయి. కనుక ఆ వయస్సులో కూడా పురుషులు సంతానం పొందే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. 40 నుంచి 50 ఏళ్ల వయస్సు దాటిన తరువాత క్రమంగా టెస్టోస్టిరాన్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో పురుషులు శక్తిహీనంగా మారుతారు. అయితే కొందరు యుక్త వయస్సులో ఉన్నవారికి టెస్టోస్టిరాన్ స్థాయిలు తక్కువగా ఉంటాయి. దీని వల్ల వారు శృంగారంలో చురుగ్గా పాల్గొనలేకపోతుంటారు అలాగే శక్తి సామర్థ్యాలు సైతం తక్కువగా ఉంటాయి. సంతాన లోపం కూడా ఉంటుంది. టెస్టోస్టిరాన్ స్థాయిలు తక్కువగా ఉంటే పలు లక్షణాలు కనిపిస్తాయి. పురుషుడిలో ఒక డెసిలీటర్‌కు గాను 300 నానోగ్రాముల వరకు టెస్టోస్టిరాన్ ఉంటుంది. అంతకన్నా తక్కువగా ఉంటే టెస్టోస్టిరాన్ లోపం ఉన్నట్లు భావించాలి. దీంతో శరీరంలో పలు లక్షణాలను గమనించవచ్చు.

**టెస్టోస్టిరాన్ లోపిస్తే ఏమవుతుంది..?**

పురుషులు శృంగారం పట్ల ఆసక్తిగా లేరంటే టెస్టోస్టిరాన్ స్థాయిలు తక్కువగా ఉన్నట్లు భావించాలి. అలాగే ఈ హార్మోన్ సరిగ్గా లేకపోతే అంగస్తంభనలు ఉండవు. వీర్యం చాలా తక్కువగా ఉత్పత్తి అవుతుంది. లేదా అసలు ఉత్పత్తి ఆగిపోతుంది. ఇక వీర్యం ఉత్పత్తి అయినా శుక్ర కణాల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. కొవ్వు అధికంగా ఉన్న వారిలో టెస్టోస్టిరాన్ స్థాయిలు తక్కువగా ఉంటాయి. స్త్రీలలో లాగా కొందరు పురుషులకు స్తనాలు పెరుగుతాయి. అలాంటి వారిలోనూ టెస్టోస్టిరాన్ సరిగ్గా ఉత్పత్తి కాదు. ఈ హార్మోన్ తక్కువగా ఉంటే కొందరు పురుషులకు జననావయవాల దగ్గర టచ్ చేస్తే ఎలాంటి స్పందన ఉండదు. టెస్టోస్టిరాన్ స్థాయిలు తక్కువగా ఉన్న పురుషులు ఎలాంటి శారీరక శ్రమ చేయకపోయినా తరచూ అలసటకు గురవుతుంటారు. తరచూ డిప్రెషన్‌తో బాధపడే పురుషుల్లోనూ ఈ హార్మోన్ స్థాయిలు తక్కువగా ఉంటాయి. ఈ హార్మోన్ తగ్గిన పురుషులు శక్తి లేనట్లు, నిస్సత్తువగా ఫీలవుతారు. కండరాలు బలహీనంగా మారుతాయి. ఎముకల సాంద్రత తగ్గుతుంది. ఎముకలు దృఢత్వాన్ని కోల్పోయి సులభంగా విరిగిపోతాయి. ఈ హార్మోన్ తక్కువగా ఉండే పురుషులు తరచూ చిరాకు పడుతుంటారు.

**ఇలా పెంచుకోవాలి..**

టెస్టోస్టిరాన్ లోపం ఉంటే సాధారణంగా వైద్యులు మందులను ఇస్తారు. దీంతో ఈ సమస్య సులభంగా తగ్గిపోతుంది. అలాగే రోజూ వ్యాయామం చేయడం, వేళకు నిద్రించడం, ఒత్తిడి, ఆందోళనను తగ్గించడం, మద్యపానం, ధూమపానం మానేయడం వంటివి అలవాటు చేసుకుంటే టెస్టోస్టిరాన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఇక ఈ హార్మోన్ స్థాయిలను పెంచేందుకు గాను పలు ఆహారాలు కూడా ఎంతో మేలు చేస్తాయి. జింక్ అధికంగా ఉండే బాదంపప్పు, జీడిపప్పు, గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలను ఆహారంలో భాగం చేసుకుంటే టెస్టోస్టిరాన్ స్థాయిలను పెంచుకోవచ్చు. అలాగే విటమిన్ డి ఉండే చేపలు, పాలు, కోడిగుడ్లను తింటుండాలి. మెగ్నిషియం ఉండే పాలకూరను తింటున్నా మేలు జరుగుతుంది.

# ఆర్థోపెడిక్ రంగంలో కొత్త అధ్యాయం

## కిమ్స్ సన్‌షైన్ ఆసుపత్రిలో పానోస్కోపీ టెక్నాలజీ ప్రారంభం



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఆర్థోపెడిక్ వైద్యరంగంలో మరో కీలక ముందడుగుగా, కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ లో అత్యాధునిక 'పానోస్కోపీ' టెక్నాలజీని దేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టారు. ఈ నూతన సాంకేతికతతో ఆర్థో సంబంధిత వ్యాధుల నిర్ధారణ, శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్నాయి. బేగంపేట్‌లోని ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ టెక్నాలజీని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సన్‌షైన్ బోన్ అండ్ జాయింట్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏవి గురువారెడ్డి మాట్లాడుతూ, సంప్రదాయ ఆర్థ్రోస్కోపీతో పోలిస్తే పానోస్కోపీ మరింత విస్తృత దృశ్యాన్ని అందిస్తుందని తెలిపారు. క్లిష్టమైన జాయింట్ గాయాలను కూడా స్పష్టంగా గుర్తించే సామర్థ్యం దీనికి ఉందన్నారు. షోల్డర్ మరియు స్పోర్ట్స్ సర్జరీ విభాగం డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఈ టెక్నాలజీ ద్వారా ఇప్పటివరకు గుర్తించని గాయాలను సులభంగా గుర్తించి ఖచ్చితత్వంతో శస్త్రచికిత్సలు నిర్వహించవచ్చని తెలిపారు. భుజం డిస్లోకేషన్, రొటేటర్ కఫ్ చీలికలు, టెన్నిస్ ఎల్బో, మోకాలి లిగమెంట్ గాయాలు వంటి సమస్యల చికిత్సలో ఇది ఎంతో ఉపయోగకరమని వివరించారు.

# మాలధారణతో ఆధ్యాత్మిక చింతన పెరిగి క్రమశిక్షణ అలవడుతుంది..!





**విజేత మామడ:** మనం నిత్యం దైవారాధన చేస్తూఉన్నా గానీ ఆ భగవంతునికి మరింత చేరువ కావడానికి సంవత్సర కాలంలో కొన్ని రోజులు దేవుని సేవకై సమయం కేటాయించి,నిష్ఠగా ఉపవసించి భగవంతుని సన్నిధానంలో భగవన్నామస్మరణ చేస్తూ సమయం గడపడానికి మాలధారణ చేయడం అనేది ఒక గొప్ప అవకాశం అని అభిప్రాయ పడుతున్నారు... గురుస్వామి గంగ మురళీ.గత ఇరవై సంవత్సరాల నుండి హనుమాన్ మాలధారణతో అర్థమండల దీక్ష చేస్తూ యువకులు ఆధ్యాత్మిక మార్గంలో నడవడానికి తనవంతు ప్రయత్నం చేస్తున్నారు. గుమ్మిర్యాల గ్రామ శివారులులో ఉన్న హనుమాన్ మందిరంలో సుమారు నలభై మంది హనుమాన్ దీక్షా దారులైనా శిష్యులతో పాటు సన్నిధానం ఏర్పాటు చేసుకుని ఉన్నారు. హనుమ జన్మోత్సవం సందర్భంగా మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించి మరుసటి దినం దీక్ష విరమణ ఉంటుందని వివరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ పథకాలు, వాటి ఉపయోగ గురించి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాధిక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జాతీయ సేవా విభాగం వాలంటీర్లకు మై భారత్ యాప్ లో నమోదు చేశారు. ఏప్రిల్ ఒకటో తారీఖున కళాశాల ప్రాంగణంలో ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే.సురేష్, జాతీయ సేవా విభాగం అధికారులు డాక్టర్ ఎస్.రమేష్, డాక్టర్ రాకేష్, భవాని, డాక్టర్ రచన, డి ఎస్ ఎస్ ఆర్ కృష్ణ, డాక్టర్ డివి రావు, హృదయ రాజు, డాక్టర్ వీరారెడ్డి, డాక్టర్ మాధవి, డాక్టర్ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన పోలీసు కమిషనర్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డును పోలీసు కమిషనర్ సాయిచైతన్య సందర్శించారు. బుధవారం మార్కెట్ యార్డులో పసుపు విక్రయదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌లో ఎలాంటి గొడవలు, వివాదాలు లేకుండా వ్యాపారం జరగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ శాంతిభద్రతలను కాపాడడానికి కృషి చేయాలని తెలిపారు. తప్పుడు తూకాలు, మధ్యవర్తుల మోసాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డ్ చుట్టూ ట్రాఫిక్ సమస్యలు తగ్గించే విధంగా సహకరించాలని కోరారు. సెక్యూరిటీ సిబ్బంది అన్ని గేట్ల వద్ద 24/7 నిఘా పటిష్టపరచాలని,అనుమతి లేని వారిని ఎవరిని అనుమతించకూడదన్నారు. భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట ఎస్పై హరిబాబు ఉన్నారు.

## ప్రజలకు తెలంగాణ సర్కార్ భారీ గుడ్‌న్యూస్.. మరో సంచలన నిర్ణయం.. ఏంటో తెలిస్తే ఎగిరి గంతులేస్తారు!






రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఎలక్ట్రిక్ వాహనాల వైపు మళ్లించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాలపై ఉద్యోగులకు 15% నుంచి 20% వరకు డిస్కౌంట్ ఇవ్వాలని కంపెనీలకు సూచనలు సూచనలు చేశామని, ప్రభుత్వం నుంచి ఆయా కంపెనీలతో ఒప్పందం.. కాలుష్యాన్ని తగ్గించడం, పెట్రోల్ -డీజిల్‌పై ఆధారాన్ని తగ్గించడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు ప్రత్యేకంగా ఈవీ పాలసీ అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ తెలిపింది. వాహనాల కొనుగోలుపై భారీ రాయితీలు, సబ్సిడీలు అందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ వెల్లడించారు.

**ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక ఆఫర్:**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఎలక్ట్రిక్ వాహనాల వైపు మళ్లించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాలపై ఉద్యోగులకు 15% నుంచి 20% వరకు డిస్కౌంట్ ఇవ్వాలని కంపెనీలకు సూచనలు సూచనలు చేశామని, ప్రభుత్వం నుంచి ఆయా కంపెనీలతో ఒప్పందం కుదర్చుకోనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే కొన్ని వాహన తయారీ సంస్థలు అంగీకారం తెలిపాయని, దీంతో ఉద్యోగులకు తక్కువ ధరకే ఈవీలు లభించే అవకాశం ఉందని అన్నారు.

**సామాన్యులకు కూడా భారీ లాభాలు:**

అంతేకాకుండా ఈవీ పాలసీ కేవలం ఉద్యోగులకే కాదు, సాధారణ ప్రజలకూ వర్తిస్తుంది. కొత్త ఎలక్ట్రిక్ కారుపై రూ.1 లక్ష వరకు ప్రోత్సాహకం అందించనున్నట్లు మంత్రి తెలిపారు. రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులపై 100% మినహాయింపు ఇవ్వనున్నట్లు, అలాగే దీని వల్ల మొత్తం ఖర్చు గణనీయంగా తగ్గుతుందన్నారు.

**ప్రజా ప్రతినిధులకు లోన్ సౌకర్యం:**

ప్రజా ప్రతినిధులు కూడా ఎలక్ట్రిక్ వాహనాలు ఉపయోగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక వాహన రుణాలు (శ్రీఘ్రఅం) అందించనున్నట్లు తెలిపారు. ఈవీల వినియోగాన్ని అన్ని స్థాయిల్లో పెంచే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు.

**స్క్రాపేజీ పాలసీతో అదనపు ప్రయోజనాలు:**

2024 సెప్టెంబర్ నుంచి అమలులో ఉన్న స్క్రాపేజీ పాలసీ ద్వారా పాత వాహనాలను తొలగించేందుకు ప్రోత్సాహం ఇస్తున్నారు.

పాత వాహనాలపై ఉన్న పన్ను బకాయిల మాఫీ
కొత్త వాహనం కొనుగోలుపై ట్యాక్స్ రాయితీలు
బైక్‌లకు రూ.5,000 వరకు
కార్లకు రూ.50,000 వరకు
ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు 19% వరకు ట్యాక్స్ తగ్గింపు

రాష్ట్రంలో స్క్రాపింగ్ సెంటర్లు రంగారెడ్డి జిల్లాలో కొత్తూరు, సిద్దిపేట జిల్లా వర్గల్, సంగారెడ్డి జిల్లా పాశమైలారం ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.

## వినియోగదారులకు బిగ్ అలర్ట్.. ఏప్రిల్ 1 నుంచి ఆన్‌లైన్ చెల్లింపుల్లో మార్పులు!



ఏప్రిల్ 1 నుంచి ఆన్‌లైన్ చెల్లింపుల విధానంలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న డిజిటల్ మోసాలను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు తీసుకువస్తున్నారు. ఈ మార్పులు చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సిద్ధమవుతోంది.. నేటి తరం డిజిటల్ లావాదేవీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. చాలా మంది ప్రజలు నేరుగా నగదు వాడకుండా యూపీఐ వంటి పద్ధతుల ద్వారా లావాదేవీలు జరుపుతున్నారు. ఇలాంటి లావాదేవీలు తరచుగా ప్రజలను ప్రమాదంలో పడేస్తున్నాయి. అందుకే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని ఆన్‌లైన్ చెల్లింపుల వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి సిద్ధమవుతోంది.

ప్రతి డిజిటల్ చెల్లింపు లావాదేవీని కనీసం రెండు వేర్వేరు అంశాల ద్వారా ధృవీకరించాలని ఆర్‌బిఐ ఆదేశించింది. అందుకే ఏప్రిల్ 1 నుండి అమలులోకి రాబోయే మార్పులను పరిశీలిద్దాం.

**పాస్‌వర్డ్‌లు లేదా ఇతర భద్రతా చర్యలు:**

SMS-ఆధారిత ఓటీపీలు
హార్డ్‌వేర్ టోకెన్‌లు లేదా కార్డులు
సాఫ్ట్‌వేర్ ఆధారిత ధృవీకరణ
వేలిముద్రలు లేదా ముఖ గుర్తింపు వంటి బయోమెట్రిక్ ధృవీకరణలు
అన్ని డిజిటల్ లావాదేవీలకు రెండు-కారకాల ప్రమాణీకరణ తప్పనిసరి

ప్రతి లావాదేవీకి నిర్ధారణ అవసరం. అంటే, ఆన్‌లైన్ చెల్లింపు, బ్యాలెన్స్ చెక్ మొదలైన ఏ సేవకైనా, మీరు ప్రతిసారీ పిన్ నంబర్, పాస్‌వర్డ్ మొదలైన ధృవీకరణ సమాచారాన్ని అందించాల్సి ఉంటుంది. అటువంటి ప్రమాణాలను పాటించకపోవడం వల్ల మోసం జరిగితే ఆర్థిక సంస్థ బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రమాదాన్ని బట్టి ప్రదేశం, పరికరం, లావాదేవీ మొత్తం వంటి అదనపు తనిఖీలు కూడా అవసరం. అంతర్జాతీయ లావాదేవీలకు కూడా అదనపు ధృవీకరణ అవసరం. గతంలో దేశంలో ఓటీపీ ఆధారిత ధృవీకరణ ఉండేది. కానీ దీనివల్ల ఫిషింగ్ స్కామ్‌లు, సిమ్ స్వాప్ స్కామ్‌లు, మాల్‌వేర్ దాడులు వంటివి జరిగాయి. అందుకే భద్రతను పెంచాలని ఆర్‌బిఐ ఆదేశాలు జారీ చేసింది.

**OTPపై నమ్మకం ఎందుకు పోయింది?**

గడిచిన కొన్నేళ్లుగా భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల రంగం వేగంగా అభివృద్ధి చెందింది. అయితే దీనికి సమాంతరంగా ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్, అనధికార లావాదేవీల కేసులు కూడా గణనీయంగా పెరిగాయి.

## సమ్మర్‌లో కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుందా..? ఈ చిన్న టిప్స్ పాటిస్తే సగానికి సగం డబ్బులు ఆదా..



వేసవికాలం వచ్చేయడంలో ఉష్ణోగ్రతలు అంతకంతకు పెరుగుతున్నాయి. దీంతో ఇళ్లల్లో ఏసీలు, కూలర్ల వినియోగం ఒక్కసారిగా పెరిగిపోయింది. దీంతో కరెంట్ బిల్లు కర్రీడా వాచిపోతుంది. అయితే కొన్ని చిట్కాలు పాటించడం వల్ల మీరు కరెంట్ బిల్లులను బాగా తగ్గించుకోవచ్చు. ఆ టిప్స్ ఏంటో చూద్దాం.

ఎండాకాలం రావడంతో విద్యుత్ వినియోగం ప్రతీ ఇంట్లో సాధారణంగా పెరుగుతూ ఉంటుంది. వేడి నుంచి తట్టుకునేందుకు ఇంట్లో కూలర్లు, ఏసీలు, ఫ్యాన్లు ఎక్కువగా వాడుతూ ఉంటారు. 24 గంటలు ఆన్ చేసే ఉంచుతారు. దీంతో కరెంట్ బిల్లు వేసవికాలంలో ఎక్కువగా వస్తూ ఉంటుంది. అయితే సమ్మర్‌లో కొన్ని చిట్కాల వల్ల కరెంట్ బిల్లు తగ్గించుకోవచ్చు. అవేంటి అనేది ఇందులో చూద్దాం

**1 / 5**

మీరు ఎలక్ట్రానిక్ వస్తువులు ఉపయోగించే సమయంలో పవర్ సేవింగ్ సెట్టింగ్స్ ఆన్ చేయండి. టీవీ, ఏసీ, కంప్యూటర్లలో పవర్ సేవింగ్ ఆప్షన్ ఉంటుంది. ఇది ఆన్ చేయడం వల్ల మీరు వాటిని వాడనప్పుడు కరెంట్ ఆదా అవుతుంది. దీని వల్ల కరెంట్ వినియోగం తగ్గడం వల్ల బిల్లు తక్కువగా వస్తుందన్నమాట. ఇక 5 స్టార్ రేటింగ్ కలిగిన కరెంట్‌ను తక్కువగా వాడే పరికరాలను కొనుగోలు చేయండి.

**2 / 5**

ఇక ఇంట్లో ఎల్‌ఈడీ బల్బులను మాత్రమే వాడండి. ఎందుకంటే ఇవి కరెంట్‌ను చాలా తక్కువగా వినియోగిస్తాయి. వీటి ధర కాస్త అధికంగా ఉన్నా.. మీకు కరెంట్ బిల్లును తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో ఇన్కాండసెంట్, సీఎఫ్ఎల్ బల్బులను పక్కనపెట్టి ఎల్‌ఈడీ లైట్లను మాత్రమే ఇంట్లో వాడండి. ఇలా చేయడం వల్ల మీకు విద్యుత్ బిల్లు తగ్గుతుంది.

**3 / 5**

ఎల్‌ఈడీ బల్బుల వల్ల దాదాపు 80 శాతం వరకు విద్యుత్ వినియోగం తగ్గుతుంది. అలాగే ఇంట్లో ఏసీ వాడుతుంటే.. టెంపరేచర్ 24 నుంచి 26 డిగ్రీల మధ్య ఉంచండి. ఇక ఎయిర్ ఫిల్టర్లను నెలకోసారి తప్పనిసరిగా బయటకు తీసి కడగాలి. కడిగిన తర్వాత ఆరబెట్టి మళ్లీ బిగించాలి. ఇక సీలింగ్ ఫ్యాన్ ఉంటే వేగంగా మాత్రమే వాడాలి.

**4 / 5**

ఇక ఏదైనా ఎలక్ట్రానిక్ పరికరం వాడినప్పుడు అవసరం లేనప్పుడు అన్ ప్లగ్ చేయండి. ప్లగ్‌లో ఉంచడం వల్ల విద్యుత్ ఖర్చువుతుంది. దీంతో పని పూర్తయ్యాక తప్పనిసరిగా అన్ ప్లగ్ చేయడం మర్చిపోవద్దు. ఇక ఉదయం కిటికీలు తెరవడం వల్ల ఎండ ఇంట్లో పడితే ఫ్యాన్ల వినియోగం తగ్గుతుంది.

## వందే భారత్ రైలు జన్మస్థలం ఎక్కడో తెలుసా..? మేక్ ఇన్ ఇండియా అద్భుతం!




భారతదేశ రైల్వే ముఖచిత్రాన్ని మార్చేసిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో రూపుదిద్దుకుంది. దేశవ్యాప్తంగా ప్రయాణికులను మంత్రముగ్ధులను చేస్తోంది. ప్రస్తుతం చైర్ కార్ రూపంలో ఉన్న ఈ రైళ్లను త్వరలోనే స్లీపర్ కోచ్‌లుగా కూడా ప్రవేశపెట్టనున్నారు. దీనివల్ల సుదూర ప్రాంతాలకు రాత్రిపూట ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. విమాన ప్రయాణానికి ఏమాత్రం తీసిపోని సౌకర్యాలతో నడుస్తున్న ఈ రైళ్లు ఎక్కడ తయారవుతున్నాయి? వీటి వెనుక ఉన్న కృషి ఏమిటో ఇప్పుడు చూద్దాం. భారతదేశ గర్వకారణమైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రధానంగా చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (×జఖీ) లో రూపుదిద్దుకుంటున్నాయి. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారవుతున్న ఈ సెమీ హైస్పీడ్ రైళ్లు, అత్యాధునిక సాంకేతికతకు నిలువుటద్దం. కేవలం చెన్నైలోనే కాకుండా, పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రాయ్‌బరేలీలోని మోడ్రన్ కోచ్ ఫ్యాక్టరీ, లాతూర్, సోనిపట్‌లలో కూడా వీటి తయారీకి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. కేవలం 52 సెకన్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగల సామర్థ్యం ఈ రైళ్ల సొంతం. ప్రయాణికుల భద్రత కోసం 'కవచ్' టెక్నాలజీ, సౌకర్యం కోసం 180 డిగ్రీలు తిరిగే సీట్లు వీటి ప్రత్యేకత. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఈ వందే భారత్ రైళ్లు భారతీయ రైల్వే విప్లవం అని చెప్పక తప్పదు. తమిళనాడులోని చెన్నైలో ఉన్న ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ వందే భారత్ రైళ్లకు జన్మస్థానం. 2018లో మొట్టమొదటి ట్రైన్ 18 (వందే భారత్) ఇక్కడే తయారైంది. అత్యుత్తమ ఇంజనీర్లు, ఆధునిక యంత్రాల సాయంతో ప్రతి కోచ్‌ను ఇక్కడ అత్యంత జాగ్రత్తగా తీర్చిదిద్దుతారు.

ప్రస్తుతం వందే భారత్ రైళ్లకు దేశవ్యాప్తంగా భారీ డిమాండ్ ఉంది. దీన్ని చేరుకోవడానికి రైల్వే శాఖ తయారీని ఇతర కేంద్రాలకు కూడా విస్తరించింది.

లాతూర్ & సోనిపట్: మహారాష్ట్రలోని లాతూర్ మరియు హర్యానాలోని సోనిపట్ రైల్వే యూనిట్లలో కూడా తయారీ పనులు వేగవంతం చేశారు. అద్భుతమైన ప్రత్యేకతలు: వందే భారత్ కేవలం ఒక రైలు మాత్రమే కాదు, అదొక సాంకేతిక అద్భుతం. ఇది గరిష్టంగా గంటకు 160-180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. రైళ్ల మధ్య ఢీకొనే ప్రమాదాన్ని నివారించే కవచ్ (ఖుఝుఎష్ట్ర) వ్యవస్థ ఇందులో ఉంది. మరింత ప్రత్యేకంగా సెల్ఫ్-ప్రొపెల్డ్ ఇంజిన్ (ఇంజిన్ విడిగా ఉండదు), ఆటోమేటిక్ తలుపులు, వై-ఫై, మరియు జీపీఎస్ ఆధారిత సమాచార వ్యవస్థ ప్రయాణికులకు లభిస్తాయి. మేక్ ఇన్ ఇండియా విజన్ కింద తయారవుతున్న ఈ రైళ్లు ప్రపంచ స్థాయి ప్రమాణాలను కలిగి ఉన్నాయి. భవిష్యత్తులో వందే భారత్ స్లీపర్ వెర్షన్లు, మెట్రో వెర్షన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ వేగవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా భారతీయ రైల్వే అడుగులు వేస్తోంది.

## కేంద్రం సంచలన నిర్ణయం.. టోల్ గేట్ల వద్ద క్యాష్ పేమెంట్స్ పూర్తిగా బంద్.. ఇక నుంచి ఎలా చెల్లించాలంటే..?



వాహనదారులకు బిగ్ షాక్. టోల్ ఛార్జీ విషయంలో కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి నగదు పేమెంట్లను బంద్ చేసింది. ఇక నుంచి ఖచ్చితంగా ఆన్‌లైన్ ద్వారానే టోల్ ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. టోల్ గేట్ల వద్ద ఈ కొత్త రూల్ తీసుకొస్తుంది. కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టోల్ గేట్ల వద్ద వాహనదారులకు షాకిచ్చేలా ఓ ప్రకటన చేసింది. అదేంటంటే.. ఇక నుంచి టోల్ ప్లాజాల వద్ద టోల్ ఫీజును నగదు రూపేణా చెల్లించడానికి కుదరదు. అంటే లిక్విడ్ క్యాష్ రూపంలో టోల్ ఛార్జీలు చెల్లించడం ఇక వీలు కాదు. కేవలం ఫాస్టాగ్ ద్వారా మాత్రమే టోల్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. డిజిటల్ ఇండియా కార్యక్రమంలో టోల్ ఫీజులను పూర్తిగా డిజిటలైజ్ చేసేందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ నిర్ణయం అమలు చేయనుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి దీనిని వర్తింపచేయనున్నట్లు మోదీ సర్కార్ వెల్లడించింది. ఈ విషయాన్ని ఎన్‌హెచ్‌ఏఐ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొంది.

**క్యాష్ పేమెంట్స్ బంద్**

ఇప్పటివరకు నగదు రూపంలో టోల్ చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉండేవి. ఫాస్టాగ్ చెల్లింపులకు ప్రత్యేక లైన్లు, నగదు రూపంలో కట్టేవారికి అదనంగా కొన్ని లైన్లు ఉండేవి. కానీ ఇక నుంచి ఈ అదనపు లైన్లు ఉండవ్. కేవలం ఫాస్టాగ్ లైన్లు మాత్రమే ఉంటాయి. ఇక నుంచి నగదు రూపంలో టోల్ రుసుం చెల్లించడం వీలు కాదని, పూర్తిగా డిజిటల్ విధానంలోనే కట్టాల్సి ఉంటుందని ఎన్‌హెచ్‌ఏఐ ఎక్స్‌లో రాసుకొచ్చింది. డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహించేందుకు ఈ కొత్త విధానం తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. దీంతో వాహనదారులు దీనిని గమనించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. లేకపోతే టోల్ గేట్ల వద్ద ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించింది.

**యూపీఐ ద్వారా చెల్లింపులు**

"టోలింగ్ ఎక్స్‌పీరియన్స్ దిశగా అడుగులు పడ్డాయి. నేషనల్ హైవేస్ ఫీజు ప్లాజాల వద్ద ఏప్రిల్ 1వ తేదీ నుంచి క్యాష్ పేమెంట్స్ సర్వీసులను డిస్‌కంటిన్యూ చేస్తున్నాం. ఫాస్టాగ్, యూపీఐ ద్వారా మాత్రమే చెల్లింపులు జరుగుతాయి. దేశవ్యాప్తంగా 1,150కిపైగా టోల్ గేట్ల వద్ద రద్దీని తగ్గించడం, లేన్ల ద్వారా వాహన రాకపోకలను మెరుగుపర్చడం, వేగవంతమైన టోల్ చెల్లింపులను స్వీకరించడం దీని ఉద్దేశం. 98 శాతంకిపైగా ఫాస్టాగ్ వినియోగం, డిజిటల్ చెల్లింపు ఎంపికలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి. టోల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, సమర్థవంతంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుంది" అని ఎన్‌హెచ్‌ఏఐ ఎక్స్‌లో పేర్కొంది. కాగా ఇప్పటివరకు క్యాష్ రూపంలో టోల్ ఫీజు చెల్లించేవారి నుంచి అదనపు ఛార్జిలు వసూలు చేస్తున్నారు. ఇప్పటినుంచి అసలు ఆ విధానమే బంద్ కానుంది. దీంతో ఇక నుంచి టోల్ చెల్లించాలంటే ఫాస్టాగ్ ఉండాల్సిందే. లేకపోతే యూపీఐ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.



# పెద్ది షూటింగ్‌లో రామ్‌చరణ్‌కు స్వల్ప గాయం




మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఏప్రిల్ 30న ఈ చిత్రం విడుదల కానుండగా.. వీలైనంత త్వరగా షూటింగ్ ఫినిష్ చేసేలా దూసుకుపోతోంది చిత్ర యూనిట్. ప్రజెంట్ హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతోంది.

అయితే, ఈ చిత్రానికి సంబంధించిన ఒక కీలకమైన యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్న సమయంలో రామ్ చరణ్‌కు గాయం అయినట్టుగా తెలుస్తోంది. ఆయన కంటి సమీపంలో స్వల్ప గాయం అయిందని సమాచారం. ఈ వార్త తెలియగానే అభిమానులు కాస్త ఆందోళన చెందినప్పటికీ, ఇది చాలా చిన్న గాయమని, అభిమానులు భయపడాల్సిన అవసరం లేదని చిత్ర యూనిట్ వర్గాలు తెలిపాయి. అయితే, కంటికి సంబంధించిన గాయం కావడంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచించారు. అలాగే.. రెండు రోజుల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని డాక్టర్లు సలహా ఇచ్చారు. దీంతో.. రెండు రోజుల రెస్ట్ తర్వాత తిరిగి రామ్ చరణ్ పెద్ది సెట్స్‌లో జాయిన్ అవనున్నారు.

# హైదరాబాద్‌లో వారణాసి నిర్మాణం



రాజమౌళి మూవీ కోసం భారీ సెట్టింగ్

రాజమౌళి అంటేనే ప్రతి విషయంలోనూ ఎంత అదనపు శ్రద్ధ తీసుకుంటారో తెలిసిందే. ఇక సెట్స్‌పై ఆయన విజన్ మరింత ప్రత్యేకం. తాజాగా వైరలవుతోన్న వారణాసి సెట్ ఇమేజ్‌లు మరోసారి జక్కన్న పనితీరును చాటిచెబుతున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి'. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీంతో దీనికి సంబంధించిన చిన్న అప్‌డేట్ కూడా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమా కోసం వేస్తోన్న సెట్ ఇమేజ్‌లు వైరల్‌గా మారాయి. ఈ సినిమా కాశీ నేపథ్యంలో సాగే విషయమని తెలిసిందే. దీంతో కాశీ నగరాన్ని తలపించేలా సెట్‌ను నిర్మిస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని పురాతన నగరం వారణాసిని అచ్చుగుద్దినట్లు చూపించేలా దాదాపు 700 మీ 400 అడుగుల విస్తీర్ణంలో ఈ భారీ సెట్‌ను నిర్మించారు. వారణాసిలోని ప్రతి వీధి, ప్రతి కట్టడాన్ని తలపించేలా దీన్ని రూపొందిస్తున్నారు. వేల సంఖ్యలో రిఫరెన్స్ చిత్రాలను, కచ్చితమైన కొలతలను వాడినట్లు చిత్ర బృందం పేర్కొంది. ఇక ఈ సెట్‌లో రత్నేశ్వర్ మహాదేవ్ ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందట. దీని గోపురం వంపు తిరిగి ఉంటుందని ఈ సెట్‌లో ఆ ఆలయాన్ని కూడా అదే కోణంలో, అదే ఎత్తులో రూపొందిస్తున్నట్లు సమాచారం. నిర్మాణ సమయంలో ఏ చిన్న అలంకరణను, శిల్పకళలను మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కథ త్రేతాయుగం నుంచి 2027 వరకూ సాగనున్నట్లు తెలుస్తోంది. దీనికి అనుగుణంగా వారణాసి నగరం కాలక్రమేణా ఎలా మారిందో చూపించడానికి సెట్‌లో ప్రత్యేక మార్పులు చేస్తున్నారు. అప్పటి కట్టడాల నంచి నేటి ఆధునిక కాలం వరకు ప్రతీది ప్రత్యేక శ్రద్ధతో నిర్మిస్తున్నట్లు తాజాగా టీమ్ పంచుకున్న ఫొటోలు చూస్తే అర్థమవుతుంది. వారణాసిలోని గంగా నది తీరం, అక్కడి పురాతన కట్టడాలను తలపించేలా హైదరాబాద్‌లో ఒక భారీ సెట్‌ను రాజమౌళి నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. రాజమౌళి తన సినిమాల్లో లొకేషన్లకు ఇచ్చే ప్రాధాన్యత గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో ఒక కీలకమైన సన్నివేశం వారణాసి నేపథ్యంలో సాగుతుందని, అందుకే ఈ భారీ సెట్ పనులు జరుగుతున్నాయని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మహేష్ బాబు ఈ సినిమాలో ఒక సాహసికుడిగా కనిపించబోతున్నారు. గ్లోబ్ ట్రాటింగ్ నేపథ్యంలో సాగే ఈ కథలో భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా వారణాసి వంటి పుణ్యక్షేత్రాలను కూడా జోడించడం రాజమౌళి మార్క్ అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రాలలోని గ్రాండియర్ చూస్తుంటే, రాజమౌళి మరోసారి ఇండియన్ సినిమా స్థాయిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పేలా ప్లాన్ చేస్తున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం మహేష్ బాబు తన మేకోవర్ కోసం కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు. పొడవాటి జుట్టు, గడ్డంతో ఆయన కనిపిస్తున్న లుక్స్ ఇప్పటికే వైరల్ అయ్యాయి.

ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ఎ÷-లాన్ చేస్తున్నారు. మహేశ్ బాబుకి జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తోన్న ఈ చిత్రంలో విలన్‌గా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్న విషయం తెలిసిందే.



# సర్కే చునార్ తేరీ సర్కేలో అశ్లీలం తెలియదు




ప్రేమ్ దర్శకత్వంలో రాబోతున్న 'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన విషయం తెలిసిందే.అన్ని వేదికల్లోనూ ఈ పాటను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అధికారులను ఆదేశించింది. తాజాగా ఈ పాట వివాదంపై దర్శకుడు ప్రేమ్ స్పందించారు. తనకు కూడా ఆ హిందీ పాట లిరిక్స్ అర్థం తెలియదని అన్నారు.

'ఈ పాట ఐదు భాషల్లో విడుదలైంది. కన్నడలో లిరిక్స్ నేను రాశా. హిందీపై నాకు పట్టులేదు. అందుకే వాటి అర్థం తెలియదు. ప్రస్తుతం దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఒకవైపు యుద్ధం, మరోవైపు గ్యాస్ కొరత.. ఇలాంటి వాటి గురించి చర్చించుకుందాం. అంతేగానీ, ఈ పాట లిరిక్స్‌ను వివాదం చేయాల్సిన అవసరం లేదు' అని అన్నారు. ఇక ఉద్దేశపూర్వకంగానే దీన్ని వివాదం చేస్తున్నారంటూ వస్తోన్న వార్తలను

ప్రేమ్ ఖండించారు. తాను వివాదాలకు దూరంగా ఉంటానన్నారు. ఇది ఎమోషనల్ మూవీ అని.. ఇందులో ఆ పాట కేవలం పార్టీలో భాగంగా సరదాగా ఉంటుందని చెప్పారు.

ఇటీవల ఈ అంశంపై ప్రేమ్ భార్య రక్షిత కూడా స్పందించిన విషయం తెలిసిందే. గతంలో 'పీలింగ్స్', 'డ్రీమమ్ వేకపమ్', 'చోళీ కే పీచే' వంటి వందలాది పాటలు వచ్చినప్పుడు అందరికీ అవి సాధారణంగానే అనిపించాయని.. ఇప్పుడెందుకు ఈ పాట విషయంలో ఇలా చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు.

# దురంధర్ -2 కలెక్షన్ల సునామీ




బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే ఈ సినిమా కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ, రికార్డులను తిరగరాస్తోంది. ట్రేడ్ వర్గాల లెక్కల ప్రకారం, కేవలం ఆరు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 919 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం విశేషం. ఇందులో ఇండియాలోనే రూ. 695 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు నమోదు చేయడం సినిమా దూకుడుకు నిదర్శనం. వీక్‌డేస్‌లో కూడా కలెక్షన్లు ఏ మాత్రం తగ్గడం లేదు. ఐదో రోజు రూ. 65 కోట్లు, ఆరవ రోజు రూ. 56 కోట్లకు పైగా నెట్ కలెక్షన్లు రాబట్టింది. ఇక ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'ధురంధర్ 2' దూసుకుపోతోంది. ఇప్పటికే రూ. 200 కోట్ల మార్క్‌ను దాటేసి, గ్లోబల్ స్థాయిలో భారీ వసూళ్లను అందుకుంటోంది.ఈ వేగాన్ని చూస్తుంటే, కేవలం వారం రోజుల్లోనే రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయం అని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే అత్యధిక వేగంగా వారం రోజుల్లోనే వెయ్యి కోట్లు రాబట్టిన చిత్రంగా సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయనుంది ధురంధర్ 2. సుమారు నాలుగు గంటల భారీ రన్‌టైమ్ ఉన్నప్పటికీ, ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరించడం విశేషం. మొదటి భాగం సుమారు రూ. 1400 కోట్ల వసూళ్లు సాధించిన నేపథ్యంలో, 'ధురంధర్ 2' రూ. 2000 కోట్ల మార్క్‌ను అందుకునే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. బాలీవుడ్‌లో హిట్ సినిమాలకు లాంగ్ రన్ ఉండటం ఈ అంచనాలకు బలం ఇస్తోంది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ తన పవర్‌ఫుల్ యాక్షన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోగా, అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్. మాధవన్ వంటి స్టార్ నటులు కీలక పాత్రల్లో మెప్పించారు. మొత్తానికి 'ధురంధర్ 2' భారతీయ సినీ చరిత్రలో కొత్త రికార్డులను సృష్టించే దిశగా దూసుకెళ్తోంది.

# ఇన్‌స్టాలోకి అన్నా కొణిదెల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా ఇప్పుడు సోషల్ మీడియాలోకి అడుగుపెట్టి 'అన్నా కొణిదెల'గా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఖాతా ప్రారంభించగానే అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఆమె తొలి పోస్టు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. మొదటి పోస్ట్ సాధారణ పరిచయంకి సంబంధించింది కాగా , రెండో పోస్టులో భర్త పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేయడం ప్రత్యేకతను సంతరించుకుంది. తన బయోలో ' రష్యన్ హార్ట్ , ఇండియన్ సోల్ అని పేర్కొనడం ద్వారా తన వ్యక్తిత్వాన్ని అందంగా వ్యక్తపరిచారు అన్నా లెజినోవా. రష్యాలో జన్మించిన ఆమె, భారతీయ కుటుంబంలోకి కోడలిగా చేరిన తర్వాత రెండు సంస్కృతుల సమ్మేళనంగా జీవిస్తున్నానని తెలియజేసింది. అలాగే ప్రేమ, కృతజ్ఞతలతో జీవిస్తూ నిరంతరం నేర్చుకుంటూనే ఉంటానని కూడా తన ప్రొఫైల్‌లో తెలియజేశారు. ఇన్‌స్టాగ్రామ్ ఎంట్రీ సందర్భంగా షేర్ చేసిన పోస్టులో, చాలా కాలంగా సోషల్ మీడియాలోకి రావాలని అనుకున్నానని,ఇప్పుడుసరైనసమయం అనిపించిందని తెలిపారు.

# కాంతార సంప్రదాయంపై మిమిక్రీ వివాదం ..



బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. కాంతార సినిమాలో చూపించిన పవిత్రమైన వరాహ రూపం, అలాగే దక్షిణ కర్ణాటక ప్రాంతంలో అత్యంత ఆచారబద్ధంగా నిర్వహించే 'భూత కోల' సంప్రదాయాన్ని మిమిక్రీ రూపంలో అనుకరించి అపహాస్యం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై అభ్యంతరం వ్యక్తం చేసిన కర్ణాటకకు చెందిన ఒక సాంస్కృతిక సంస్థ, హైకోర్టును ఆశ్రయించగా, కర్ణాటక హైకోర్టు ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది.న్యాయస్థానం ఈ వ్యవహారంపై స్పందిస్తూ, రణ్‌వీర్ సింగ్‌కి నోటీసులు జారీ చేసింది. తన చర్యపై స్పష్టమైన వివరణ ఇవ్వడంతో పాటు, అఫిడవిట్ రూపంలో క్షమాపణ సమర్పించాలని కోర్టు ఆదేశించింది. గతంలో చేసిన క్షమాపణలు మనస్ఫూర్తిగా చెప్పలేదని కోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. కళాత్మక స్వేచ్ఛ పేరుతో ఇతరుల మతపరమైన భావాలను దెబ్బతీయడం సమంజసం కాదని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. ప్రజాదరణ కలిగిన నటులు సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలని కోర్టు హెచ్చరించింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com